


16వ పేజీలో..

## వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులను అరికట్టవచ్చు

కలెక్టర్ ఇలా త్రిపాఠి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 20, ఆగష్టు 2025 16 పేజీలు


# సౌర విద్యుత్ కల్పనకు.. సమాయత్తం



**బిల్లుల చెల్లింపునకు ఊరట**

**వివరాలు సేకరిస్తున్న అధికారులు**

**ప్రభుత్వ కార్యాలయాలకు సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు**

**విద్యుత్ వినియోగం ఆధారంగా వివరాల సేకరణ**

2 లో..

**విద్యుత్ బిల్లుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు సమాయత్తమైంది. అన్ని ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించి వివరాల సేకరణలో పడింది. విద్యుత్ బిల్లుల చెల్లింపు భారమైన నేపథ్యంలో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తే బిల్లులు తగ్గనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల సంస్థ(టీజీ రెడ్కో) అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

రోజురోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతుంది. విద్యుత్ కనెక్షన్లు తీసుకునే వారి సంఖ్య అధికమవుతుంది. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సంబంధించి కనెక్షన్ల సంఖ్య పెరుగుతూ పోతుంది. విద్యుత్తు లేకుండా ఏ ఒక్కరు కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. పది నిమిషాలు కరెంటు లేకపోతే ఉక్కిరిబిక్కిరి అవుతారు. విద్యుత్ కోసం ఎదురు చూస్తుంటారు. మానవుడి జీవితంలో విద్యుత్తు కూడా రోజువారి వస్తువుగా మారింది. ఈ క్రమంలోనే విద్యుత్ వినియోగము పెరుగుతుంది. ప్రభుత్వ కార్యాలయాలలో సైతం విద్యుత్




2వ పేజీలో..

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే.. కఠిన చర్యలు

**గరిడేపల్లిలో నాలుగు గంటలకు పైగా కలెక్టర్ పర్యటన**

**యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు**

**రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక సమావేశం**

**వివిధ శాఖల అధికారుల పని తీరుపై ఆరా**

**నిబంధనలు మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి**

**వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**

**కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**

గరిడేపల్లి, ఆగస్ట్ 19, ప్రభాతవార్త :

ప్రజలకు సేవలు అందించే విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ హెచ్చరించారు. గరిడేపల్లి మండలంలో మంగళవారం ఆయన నాలుగు గంటలకు పైగా సమయం కేటాయించి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి కేంద్రాలు, సహకార సంఘాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, నర్సరీలను ఆయన పరిశీలించారు. మండలంలో పనిచేస్తున్న అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. మండలంలోని కొన్ని శాఖలలో పనిచేస్తున్న అధికారుల తీరుపై ఆయన ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన సేవలు

# జాన్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

**కొత్త తండా గ్రామంలో కార్యదర్శి పై విచారణ చేసిన అధికారులు**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లుగా నిర్ధారణ**

**నివేదికను కలెక్టర్ కు పంపిన అధికారులు**

**వెంటనే సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్**

హుజూర్ నగర్ (పాలకవీడు), ఆగస్ట్ 19, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారుల నుంచి లంచం ఇవ్వాలంటూ డిమాండ్ చేసిన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్పహాడ్ పంచాయతీ కార్యదర్శి ఇంజమూరు వెంకయ్యను జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ మంగళవారం సస్పెండ్

2 లో..

## మిత్రున్ని కాపాడబోయి... మృత్యు ఒడిలోకి

**చిన్నేరు వాగులో ఇద్దరు మృతి**

**గ్రామంలో విషాదఛాయలు**





భువనగిరి రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త:

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో కాళ్లకు వల చుట్టుకొని ఒకరిని కాపాడబోయి ఒకరు ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన తాజ్పూర్ గ్రామంలో

2 లో..

## సౌర విద్యుత్ కల్పనకు సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

వాడకం అధికమైంది. కార్యాలయ పనులు ఉన్నప్పుడు కొన్ని సందర్భాల్లో రాత్రి 10 గంటల వరకు కూడా సిబ్బంది పనులు చేస్తుంటారు. దీంతో విద్యుత్తు బిల్లులు అధిక మొత్తంలో వస్తున్నాయి. ప్రభుత్వానికి బిల్లులు చెల్లించటం భారంగానే పరిణమించింది. వేలు, లక్షల్లో బిల్లులు చెల్లించాలంటే ఆర్థిక భారం అవుతుంది. జిల్లా కలెక్టరేట్ వంటి కార్యాలయాల్లో మరింత ఎక్కువ విద్యుత్తు బిల్లులు వస్తున్నాయి. బిల్లుల భారం తగ్గించేందుకు గాను ప్రభుత్వము ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు సమాయత్తమైంది. అన్ని ప్రభుత్వ భవనాలకు సౌర విద్యుత్ అందించాలని ప్రభుత్వం నిర్ణయించి వివరాల సేకరణలో పడింది. విద్యుత్తు బిల్లుల చెల్లింపు భారమైన నేపథ్యంలో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తే బిల్లులు తగ్గనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ పునరుద్ధరణీయ ఇంధన వనరుల సంస్థ(టీజీ రెడ్కో) అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అధికారులు వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. కలెక్టరేట్ కార్యాలయంలో సౌర విద్యుత్ వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పక్కా భవనాలు ఉన్నాయి. మరికొన్ని కార్యాలయాలు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. అయితే పక్కాభవనాలు ఉన్న కార్యాలయాలలో మాత్రమే ముందుగా సౌర విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రెడ్ కో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. జిల్లాలో 23 మండలాలు ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. 475 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రతి మండల కేంద్రంలో వివిధ శాఖలకు సంబంధించి కార్యాలయాలు ఉన్నాయి. కొన్ని పక్కాభవనాల్లో నిర్వహిస్తుండగా మరికొన్ని అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. మండల పరిషత్, తాసిల్దార్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, ఆస్పత్రి, పశు వైద్యశాల, సహకార సంఘాలు, విద్యా సంస్థలు, తదితర కార్యాలయాలు ఉన్న సంగతి తెలిసిందే. ప్రతి కార్యాలయంలో సిబ్బంది విధులను నిర్వహిస్తున్న నేపద్యంలో విద్యుత్ బిల్లులు పెద్ద మొత్తంలోనే వస్తున్నాయి. ఈ క్రమంలో పక్కాభవనాలు ఎక్కడెక్కడ ఉన్నాయి, భవనాలు ఎంత విస్తీర్ణం లో ఉన్నాయి, అక్కడ ఎంత విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లను ఏర్పాటు చేస్తే బాగుంటుంది తదితర వివరాలను సేకరించే పనిలో అధికారులు ఉన్నారు. మండల కేంద్రంలోని పక్కా భవనాల్లో నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యాలయాలకు తప్పనిసరిగా సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. విద్యుత్ వినియోగం వివరాలను తెలుసుకుంటున్నారు. ఒక్కొక్క కార్యాలయానికి నెలకు ఎంత బిల్లు వస్తుంది వివరాలు రాబడుతున్నారు. ఆ తర్వాత రెండు కేటగిరీలుగా విభజించి సోలార్ విద్యుత్ ప్లాంట్లను అమర్చనున్నారు. తక్కువ విద్యుత్తు వినియోగము ఉన్న కార్యాలయాల్లో ఎల్టీ సర్వీస్ కింద సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. విద్యుత్ వినియోగము ఎక్కువగా ఉన్న భవనాలకు హెచ్ టి సర్వీస్ కింద సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారు. 2000 రూపాయల నుంచి 3000 రూపాయలు విద్యుత్ బిల్లు వచ్చే కార్యాలయాలకు ఎల్టి సర్వీస్ కింద మూడు నుంచి ఐదు కిలోవాట్ల సామర్థంతో కూడిన సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా విశాల భవనాలలో అధిక విద్యుత్ వినియోగించే వాటికి హెచ్ టి సర్వీస్ కింద 100 కిలో వాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. వివరాల సేకరణ పూర్తికాగానే జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతారు. ఆ తర్వాత ప్రభుత్వము ఆమోదించి బడ్జెట్ కేటాయిస్తుంది. టెండర్లు ఆహ్వానించి సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు పనులు ప్రారంభిస్తారు. ఇప్పటికే కొన్ని విద్యాసంస్థల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు అమలు చేస్తున్నారు. జిల్లాలో సాధ్యమైనంత తొందరలో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేసే దిశగా రెడ్ కో అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతము రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. లోటు బడ్జెట్ తో ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారం తగ్గించుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. పలు సందర్భాల్లో విద్యుత్ బిల్లులు చెల్లించక కనెక్షన్లు కట్ చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. దీంతో కార్యాలయాల ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ప్రభుత్వము సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు నిర్ణయం తీసుకుంది.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

అందించాలన్నారు. రైతులకు అందించే యూరియా విషయంలో కృత్రిమ కొరత సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో సహకార సంఘం కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. సహకార సంఘం సీఈఓ సైదులతో ఈపాస్ ఎలా వినియోగిస్తున్నారు చేసి చూపించాలని అడిగారు. రైతు యూరియా తీసుకున్నప్పుడు వేలిముద్ర వేసి ఈపాస్ లో నమోదు చేసిన విషయాన్ని ఆయన పరిశీలించారు. అక్కడ నుంచి స్థానిక ఎరువుల దుకాణంలోకి వెళ్లి ఈపాస్ ద్వారా యూరియా స్టాక్ వివరాలు రైతులకు అందించిన పూర్తి డేటాను ఈ పాస్ మిషన్ ద్వారా కలెక్టర్ ప్రింట్ అవుట్ తీశారు. అనంతరం గోదాముకు వెళ్లి యూరియా బస్తాల నిల్వను ఆయన పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. పొనుగోడు లోని జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత పాఠశాలను, గరిడేపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులచే కొన్ని పాఠాలను చదివించారు. డిజిటల్ బోధన పై అవగాహన పెంచుకోవాలని దానిపై విద్యార్థులను పలు రకాల ప్రశ్నలు అడిగి సమాధానాలను రాబట్టారు. విద్యార్థులు మంచిగా చదువుకొని తన భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. పాఠశాలలో చదువులు వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకమైన తరగతులు నిర్వహించాలని, డిజిటల్ బోధనపై విద్యార్థులకు అవగాహన పెంచాలని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పొనుగోడు పాఠశాలలో ఒకే ఆవరణలో జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉండటం తో రెండు పాఠశాలలకు కలిపి వంటలు వండించాలన్నారు. వంటలు వండేందుకు కట్టెలు కాకుండా గ్యాస్ ను ఎందుకు వినియోగించటం లేదని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గరిడేపల్లిలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని పరిశీలించారు. అక్కడ నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నరేష్ ని ఎంతమంది అవుట్ పేషెంట్స్ వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్య ఆరోగ్య సిబ్బంది మెరుగైన సేవలు అందించడంలో నిరక్ష్యాన్ని సహించేది లేదన్నారు. ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి వెళ్తుండగా అక్కడే వ్యవసాయ కార్యాలయం పక్కనే అసంపూర్తిగా నిర్మాణం తో ఉన్న స్త్రీ శక్తి భవనం విషయం విలేకరులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంటనే డి ఆర్ డి ఏ కు ఫోన్ ద్వారా సమాచారం అందించి తెలుసుకున్నారు. అసంపూర్తిగా ఉన్న ఆ భవనాన్ని పూర్తిగా నిర్మించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సంబంధిత అధికారులకు నిర్మాణానికి అయ్యే ఖర్చులపై నివేదిక అందించాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన నర్సరీని పరిశీలించి మొక్కలు నాటారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం విధించిన నిబంధన మేరకే నిండు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. అంతేకాక ఆధార్ కార్డులో పేరు మార్చుకు నేందుకు అవకాశం ఉందని, కానీ ఆధార్ నెంబర్ మార్చే మాడిఫికేషన్ లేకపోవడంతో లబ్ధిదా రులు, సంబంధిత అధికారులు అనేక ఇబ్బం దులు పడుతున్న విషయం కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పిల్లర్లు లేకుండా నిర్మిం చాలని అధికారులు చెబుతుండడంతో లబ్ధిదా రులు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో పిల్లలతో నిర్మించినవి దాదాపు పూర్తి కావచ్చా యని, కొత్తగా ప్రారంభ మయ్యే ఇందిరమ్మ ఇల్లు కూడా పిల్లర్లతోనే నిర్మించేందుకు లబ్ధిదారులు సిద్ధపడుతున్నారని ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని ప్రభాతవార్త కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలపై ఆయన స్పందిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అధికారుల కొలతల ప్రకారమే నిర్మించాలని, నిర్మాణానికి ముందే కొలతలు లబ్ధిదారులకు అందిస్తున్న విషయం ఆయన చెప్పారు. ఆధార్ కార్డు పేరుతో పాటు నంబర్ కూడా నోటిఫికేషన్ ఉండేవిధంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం బేస్మెంట్ తో నిర్మించుకోవాలని సూచించిందని, అయితే అందరూ పిల్లర్లని ఉపయోగించి నిర్మిస్తున్నారని, పిల్లర్లతో నిర్మించే విషయం లబ్ధిదారుల ఇష్టానికి వదిలి వేస్తున్నట్లు ఆయన స్పష్టత ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల విషయంలో లబ్ధిదారులు ఏదైనా ఇబ్బందిని ఎదుర్కొంటే ఆ సమస్యను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామని తెలిపారు. అనంతరం గరిడేపల్లిలోని రెవిన్యూ కార్యాలయంలోకి వచ్చి సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది పనితీరుపై వస్తున్న పలు ఆరోపణలపై ఆయన చర్చించినట్లు సమాచారం. ప్రజలకు సేవలు అందించే విషయంలో రెవెన్యూ సిబ్బంది తన పని తీరును మార్చుకోవాలని సూచించినట్లు తెలిసింది. కలెక్టర్ పర్యటనలో అపశృతి : గరిడేపల్లి మండలంలో నాలుగు గంటలకు పైగా సమయాన్ని కేటాయించిన కలెక్టర్ పర్యటనలో చిన్న అపశృతి చోటుచేసుకుంది. కలెక్టర్ వాహనం వెనుక మండల తాసిల్దార్ వాహనం వెళ్తుంది. గరిడేపల్లికి చేరుకొని ఎరువుల దుకాణం ముందు ఆగినప్పుడు మండల వ్యవసాయ అధికారి ప్రియతమ కుమార్ తాసిల్దార్ వాహనం నుంచి దిగుతున్న సమయంలో వాహనం కదలడంతో వ్యవసాయ అధికారి అరికాలు చివరి భాగం నుంచి వాహనం టైర్ ఎక్కటంతో గాయమైంది. తీవ్ర రక్తస్రావం జరుగుతుండడంతో వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్ ను కలెక్టర్ వచ్చి పరిశీలించి చికిత్స కోసం కలెక్టర్ వాహనంలోకి రమ్మన్నారు. అక్కడే ప్రాథమిక చికిత్స కేంద్రం ఉండటంతో చికిత్స చేయించుకుంటానని ఆయన చెప్పడంతో వెంటనే ఆర్ఐ రాంబాబును వ్యవసాయ అధికారిని దగ్గర ఉండి చికిత్స చేయించమని ఆదేశించారు. కార్యక్రమంలో మండల తహసిల్దార్ బండ కవిత, ఎంపీడీవో సరోజ, మండల వ్యవసాయ అధికారి ప్రీతం కుమార్, ఎస్సై చలి కంటి నరేష్, పంచాయతీ రాజ్ ఇరిగేషన్ ఏఈలు కళ్యాణ్, సిద్ధార్థ, ఆర్ ఐ లు ప్రవీణ్, రాంబాబు, ఏపిఎం అజయ్, ఏపీవో సురేష్, ఎంపీ ఓ ఇబ్రహీం, ఉపాధి హామీ సిబ్బంది తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మిత్రున్ని కాపాడబోయి... మృత్యువుఒడిలోకి

(మొదటి పేజీ తరువాయి..)

మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి పట్టణానికి చెందిన ఎన్కట్ల వెంకటేష్(48), తాజ్పూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ (52)లు భువనగిరి మండలం తాజ్పూర్ సమీపంలోని చిన్నేరు వాగులో మంగళవారం మధ్యాహ్నం చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చేపల వల కాళ్లకు చుట్టుకొని సహచర మిత్రడు మునిగిపోతుండగా మిత్రుడిని కాపాడే ప్రయత్నంలో ఇద్దరు మృతి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలు ముకున్నాయి.స్థానికుల ఇచ్చిన సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై మిర్యాల అనిల్ కుమార్ తెలిపారు.

## జాన్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి..)

చేశారు. ఇందిరమ్మ ఇండ్లు అనుమతుల కోసం బిల్లులు మంజూరు చేసేందుకు డబ్బులు ఇవ్వాలంటూ లబ్ధిదారులను డిమాండ్ చేయడంతో సంబంధిత కార్యదర్శి పై సోషల్ మీడియాలో వైరల్ కావటం, ఫిర్యాదులు అందడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే విచారణకు ఆదేశించారు. విచారణ అధికారులు హౌసింగ్ పిడి సిద్ధార్థ, డి ఈ జబ్బర్ అహ్మద్, పాలక వీడు ఎంపీడీవో లక్ష్మి  ్మలు విచారణ నిర్వహించి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేశారు. విచారణలో భాగంగా జాన్ పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండా కు చెందిన రమావత్ రమేష్, రమావత్ స్వామి, ఒడిత్య సాలి, రమావత్ రమేష్, రమావత్ స్వామి అనే ఐదుగురు వ్యక్తులను అధికారులు విచారించారు. విచారణలో ఒక్కొక్కరి నుంచి సంబంధిత కార్యదర్శి 20 వేలు రూపాయలను డిమాండ్ చేసినట్లు లబ్ధిదారులు అధికారులకు తెలిపారు. లబ్ధిదారుల నుంచి మొదటి విడతగా రమావత్ రమేష్ నుంచి 8 వేలు, రమావత్ స్వామి నుంచి 10 వేలు, ఒడిత్య సాలి అనే మహిళ నుంచి 2 వేలు డబ్బులు ఇచ్చామని అధికారులకు తెలిపారు. దీంతో డబ్బులు తీసుకున్నట్లు రుజువు కావడంతో పంచాయతీ కార్యదర్శి వెంకయ్యను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు కట్టుదిట్టంగా నమోదు చేయాలి

**ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లోనీ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు కట్టుదిట్టంగా నమోదు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్.ఆర్.ఎస్. విధానంలో హాజరు నమోదుపై విద్యాశాఖ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..విద్యా శాఖ పరిధిలో వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పాఠశాలల వారీగా పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పర్చాలని అన్నారు. భవిత కేంద్రాల మరమ్మత్తు అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలు తెలుసుకొని, ఫాలో అప్ చేస్తూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని, ఉపాధ్యాయులకు సెలవు మంజూరు అంశంలో ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని అన్నారు.టీచర్లు, విద్యార్థుల హాజరు అంశం అత్యంత ప్రాధాన్యతగా పరిగణించడం జరుగుతుందని అన్నారు. ప్రతి వారం తక్కువ ఎఫ్.ఆర్.ఎస్. ఉన్న 5 మండలాల కాంప్లెక్స్ పరిధిలో ఎఫ్.ఆర్.ఎస్. అమలు, పాఠశాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించుకోవాలని అన్నారు.యూ.డి.ఐ.ఎస్.ఈ. పోర్టల్ లో పాఠశాలకు సంబంధించి వివరాలను అప్ డేట్ చేయాలని, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, హెడ్ మాస్టర్ లతో సమన్వయం చేసుకుంటూ వివరాలు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆగస్టు చివరి నాటికి అపార్ నెంబర్ జనరేట్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి నాగ పద్మజ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన బిఆర్ఎస్ ప్రభుత్వం

దొంగలే ..దొంగ దొంగ అనడం సిగ్గుచేటు
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
వీరబోయిన యల్లయ్య యాదవ్

**పెద్ద అడిశర్లపల్లి,19 ఆగస్టు,ప్రభాతవార్త:** గుడిపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు భూభారతి చట్టం గురించి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను చూస్తుంటే దొంగే దొంగ దొంగ అని అర్చినట్లుగా ఉన్నదని ఉమ్మడి పీఏ పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన యల్లయ్య యాదవ్ మంగళ వారం నాడు పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గుడిపల్లి మండలంలో 487 భూ సమస్యల దరఖాస్తులు రావడానికి కారణం బిఆర్ఎస్ పార్టీ అని ఆయన తెలియజేశారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పాలించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి రైతుల పాలిట రాక్షసిగా మారి అనేక మంది రైతుల చావులకు కారణమయ్యిందని అన్నారు ,అటువంటి ధరణిని తీసుకువచ్చి రైతుల చావులకు కారణమైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతుల కోసం ధర్నాలు చేయడం దెయ్యాలు వేదాలను వల్లించినట్లుగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు, నిజమైన రైతు పక్షపాతి



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అందిస్తూ రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ భూ భారతి పథకం ద్వారా రైతుల సమస్యలు తీర్చడమే కాక రైతులకు ఎకరానికి ప్రతి సంవత్సరం 6000 రూపాయలు రైతు భరోసా, సన్న వడ్లకు కింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తూ రైతుల సంక్షేమానికి పాటుపడుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు, దేవరకొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రజలకు రైతులకు అధికారులకు అందరికీ అందు బాటులో ఉంటూ సేవలు అందిస్తు న్నారని ఆయన అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం చితక్క కాలంలోనే రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ వారి సమస్యలు పరిష్కారం చేస్తున్నామని ఆయన తెలిపారు, నూతన గుడిపల్లి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో కొంత సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ప్రజల సమస్యలు ఏమాత్రం ఆలస్యం కాకుండా త్వరగా తిన పరిష్కారం చేస్తున్న తెలిపారు, పది సంవత్సరాలు రైతులను మోసం చేసిన టిఆర్ఎస్ నాయకులు రైతుల కోసం ధర్నాలు చేస్తుంటే రైతులే నవ్వుతున్నారని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్మటి సతీష్ రెడ్డి, గుడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, గుడిపల్లి మాజీ సర్పంచ్ శ్రీలం శేఖర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వడ్లపల్లి చంద్రారెడ్డి, చాట్లపర్తి రుక్మారెడ్డి, వరకాల దామోదర్ రెడ్డి, ఇటికల జగన్మోహన్ రెడ్డి, సముద్రాల పరమేష్, విడియాల బిక్షమయ్య, బోయ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు భూతం సైదులు, మత్స్యశాఖ జిల్లా కమిటీ డైరెక్టర్ సూరబోయిన శ్రీనివాస్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# దేశ భవిష్యత్తు యువత చేతుల్లో తీసుకోవాలి: టి ఆర్ జె ఎస్

*హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 19:*

యువత దేశానికి వెన్నెముక అని, భవిష్యత్తు వారిది కావాలని టి ఆర్ జి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో టిఆర్జిఎస్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రభుత్వ చదువులు ప్రవేట్ చదువుపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సామాజిక సేవ, విద్య, ఉపాధి, రాజకీయాల్లో ముందంజ వేస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందనీ వారు సృజనాత్మక ఆలోచనలు, కష్టపడి పనిచేసే తత్వం కలిగినవారు. కాబట్టి దేశ నిర్మాణంలో వారు పాలుపంచుకోవడం అత్యవసరం అని అన్నారు. మత్తు పదార్థాల



నుండి దూరంగా ఉండి, చదువులో మరియు కెరీర్‌లో శ్రద్ధ చూపాలని సూచించారు. గ్రామీణ, పట్టణ స్థాయి లోనూ సమాజానికి ఉపయోగ పడే కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. విద్యార్థులు క్రమం తప్ప కుండా రోజు కాలేజీలకు హాజరై, ఇప్పటినుంచే ప్లాన్ ప్రకారం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణతులై హాలియా ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క పేరును నిల బెట్టాలని అన్నారు. కార్య క్రమంలో టిఆర్జిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జటావత్ చంద్రుడు నాయక్, టి ఆర్ జి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామావత్ నరేష్ నాయక్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బోధనోపకరణాల ద్వారా విద్యాబోధన సులభం:

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 19:** బోధనోపకరణాల ద్వారా విద్యా బోధన సులభంగా అర్థం కావడానికి ఉపాధ్యాయులకు సహాయకారిగా ఉంటుందని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.



హాలియా పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియాలో అనుముల మండల విద్యాశాఖ తరఫున బోధనోపకరణాల టిఎల్ఎం మేలా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లా డుతూ ఈ మేళా కార్యక్రమం ఉపాధ్యాయుల్లో ఉన్న నైపుణ్యాన్ని సృజనాత్మ కతను వెలికితీస్తుందని బోధన నైపుణ్యం మెరుగుపడుతుందని ఇది ఉపాధ్యా యులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో తోడ్పాటు అందిస్తుందని తెలియ జేసినారు. అనుముల మండల విద్యాధికారి గుండ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మండలములోని 29 ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల తరఫున 82 మంది ఉపాధ్యాయులు పాల్గొని 245 బోధన ఉపకరణాలు తయారు చేసినారని వాటిలో నుండి పది మంచి ఉపకరణాలను గుర్తించి జిల్లా విద్యాశాఖ నిర్వహించే టి ఎల్ ఎం మేళాకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణలో తోడ్పాటు అందించిన చల్మా రెడ్డి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ప్రకాష్, యాచారం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ నాగిరెడ్డి, మరియు ఉపాధ్యాయ సంఘం నాయకులు పెరుమాళ్ళ వెంకటేశం, మంచి కట్టి మధు, కట్ట మధు, చిన్న వెంకటరెడ్డి, రాజశేఖర్ సయ్యద్ మియా, రవీందర్, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పెనుగొండ సుబ్బారావులకి మండల విద్యాశాఖ అధికారి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎగువ కురుస్తున్న వర్షాలకి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు భారీ వరద..

**26 గేట్ల ద్వారా నీటి విడుదల..**



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఆగస్టు 19** గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అలాగే ఎగువన ఉన్న ఆల్మట్టి జూరాల ప్రాజెక్టు నుండి మూడు లక్షలకు పైగా క్యూసెక్కుల వరద శ్రీశైలం ప్రాజెక్టుకు పొటెత్తుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు 12 గేట్లలో 10 క్రస్ట్ గేట్లను 14 అడుగుల మేర పైకి ఎత్తి నాగార్జునసాగర్ కు నీటిని విడుదల చేస్తున్నారు. అధికారులు మధ్యాహ్నం విడుదల చేసిన బులిటెన్ ఆధారంగా శ్రీశైలం ప్రాజెక్టుకు 3,61,654 లక్షల క్యూసెక్కుల వరద ఇన్ఫ్లో అవుతుండగా నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు అవుట్ ఫ్లో 410500 నీటిని వదులుతున్నారు. దీనితో నాగర్జున సాగర్ కు ఇన్ఫ్లో గా నాలుగు లక్షల పైగా!!!వరద రావడంతో ప్రాజెక్ట్ 26 క్రస్ట్ గేట్ల ద్వారా 409123క్యూసెక్కుల నీటిని దిగువకు!!! విడుదల చేస్తున్నారు. ప్రస్తుత రిజర్వాయర్ నీటిమట్టం 590 అడుగులకు గాను 584.90 అడుగులుగా ఉన్నది నీటి నిల్వ 312.0450 టీఎంసీలకు గాను 296.2810 టీఎంసీలుగా ఉన్నది కుడి ఎడమ కాలువలు ద్వారా నీటి విడుదల కొనసాగిస్తూ ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి పూర్తిస్థాయిలో!!!విద్యుత్ ఉత్పత్తి చేపడుతున్నారు

## నేరాలు-దారుణాలు

# గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

*వలిగొండ ఆగస్టు 19 ప్రభాతవార్త :*

మండలంలోని వెల్వర్తి చెరువు అలుగు వద్ద చేపల వేటకు వెళ్లి సోమవారం గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం అయింది. మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు చేపల వేటకై వెళ్లి అలుగులో చేపలు పడుతుండగా నవీన్ అనే యువకుడు ప్రమాదవశాత్తు నీటిలో కొట్టుకపోగా పోలీసులు అగ్నిమాపక సిబ్బంది ఎన్ డి ఆర్ యఫ్ బృందాలు సంయుక్తంగా గాలింపు చర్యలు చేపట్టగా జారిపడిన స్థలము నుండి కిలోమీటర్ దూరంలో వెలివర్తి లోతుకుంట గ్రామాల మధ్య గల వాగులో లభ్యమయింది. మృతదేహాన్ని స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పోరాడుతాం

*పెద్దవూర ఆగస్టు 19 ప్రభాత వార్త*



ప్రజా సమస్యల పరిష్కారమయ్యేంత వరకు పోరాడుతామని సి.ఎం.పి రాష్ట్ర నాయకులు ఎస్కె బషీర్ అన్నారు. మంగళవారం సర్వేదుల గ్రామంలో ఎస్సీ ఎస్టీ కాలనీ లో సర్వే నిర్వహించారు. అతుకులతో కూడిన కరెంట్ లైన్, మురికి గుంతలలో దోమల బెడద, మురికి కాలువలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు ఈ సర్వే లో పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. దిలీశి రాష్ట్ర పిలుపు మేరకు వివిధ గ్రామాల్లో సర్వే నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజా సమస్యలు పరిస్కరించే విధంగా ప్రజలని సమీకరించి రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తాం అని అన్నారు. తెగిపోతున్న కరెంట్ లైన్ మార్చాలని గుంతలు ఉన్న బాటలను సి సి రోడ్లు వేయాలని మురికి కాలువలు నిర్మించాలని, అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, వితంతు వికలాంగులకు వృద్ధులకు కొత్త పెన్షన్లు ఇవ్వాలని, రైతు రుణ మాఫీ కానీ వారికి రుణ మాఫీ చేయాలని పర్వేదుల గ్రామంలో తీర్మానించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రమావత్ బగ్గు , రమావత్ లచ్చు, దసురు, కే భాష, ఏ వెంకన్న, ఎస్ కే మైనుద్దీన్, కే సైదులు, సాంబయ్య, విష్ణు, కోటేష్, శీను, వెంకన్న, మహేష్, మంగ్య తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూర్ లో ఆశా వర్కర్ల ధర్నా

**కట్టంగూర్,ఆగస్టు 19, ప్రభాతవార్త,** ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన కట్టంగూర్ లో మంగళవారం మండల ఆశా వర్కర్ల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి, సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు మాట్లా డుతూ ప్రభుత్వము ఇచ్చిన హామీల ప్రకారంగా కనీస వేతనము నెలకు రూ. 18వేలు ఇవ్వాలని, జూలై నెలలో పెండింగ్ ఉన్న పారితోషికాలు వెంటనే ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం మండల వైద్యాధికారిణి డాక్టర్ శ్వేతకు పత్రం అందజేశారు. ఈకార్యక్రమం లో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, జిల్లా కమిటీ సభ్యురాలు చెరుకు జానకి, యూనియన్ మండల శాఖ అధ్యక్షురాలు చెవుగోని ధనలక్ష్మి, యూనియన్ ప్రధాన కార్యదర్శి భూపతి రేణుక, సబ్ సెంటర్ లీడర్లు అంతటి పద్మావతి, ఉట్కూరు పార్వతమ్మ, గదపాటి భారతి, బొజ్జ సైదమ్మ, పెంజర్ల అనిత, పోలిశెట్టి పుష్పాంజలి, సావిత్రి, రేణుక, ఆశ వర్కర్లు పొడిచేటి సునీత, గాజుల శ్రీదేవి, బైరోజు సుజాత, సంధ్య, రేణుక, శోభ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

All plot owners are informed that : Podarilu Phase 6 Venture, Near Current Office, Village-Sarajipet, Mandal Alair, District Yadadri Bhivangiri, State, Telangana. Venture owner Vajje Rajni W/o Vijj Mahesh made 271 plots in 8 acres 2.5 guntas and sold them, its **Survey Number is : 47/E, 47/E/2, 51/E,EE, 52/E,EE, 53/E,E, 63, 63/E/6, 65/E,EE, 66/E,EE, 95/U, 95/U/2, 65, 66.** Village-Sarajipet, Mandal Alair, District Yadadri Bhivangiri, T.G. This land has been occupied since 2014. No one came to remove the occupation. Today we are fighting for this land. The survey is going to be held as per the court order. Everyone should participate in the survey. Become a partner in the society.

**Sd/- B. Varalakshmi.**
**Ph: 6300855205**

## అద్వాన్న రహదారులతో అవస్థలు

**నడిగూడెం,ఆగస్టు 19,ప్రభాతవార్త:**



భారీ వర్షాలకు రహదారులతో పాటు అలుగులు కూడా దెబ్బతిన్నాయి. నడిగూడెం చౌదరి చెరువు అలుగు లో వరద ఉధృతి తగ్గింది. కానీ అల్లు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మరమ్మతులు జరిపించకపోతే రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బంది మరింత కలగనుంది. నిత్యం ఈ అలుగుకుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. అలుగులో పలుచోట్ల వరదకు కొట్టుకుపోయి గుంతలు పడ్డాయి. తాత్కాలికంగా మరమ్మతులు చేసినప్పటికీ తిరిగి భారీవర్షం కురిస్తే యథాస్థితికి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో శాశ్వత మరమ్మతులు జరిపించాలని కోరుతున్నారు. అదేవిధంగా స్థానిక గ్రామపంచాయతీ వద్ద ప్రధాన రహదారిపై పలుచోట్ల గుంతలు పడ్డాయి. భారీవాహనాలు ప్రయాణిస్తుండడంతో గుంటలు మరింత పెద్దగా తయారయ్యాయి. నీరు నిల్వ ఉండటంతో తెలియని వారి వాహనాలు గుంటల్లో గుద్దుకొని కిందపడిన సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ రహదారి గుండా మండలంలోని రామాపురం, రత్నవరం, బృందావనపురం, సిరిపురం, వల్లపురం, చాకిరాల తదితర గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రోడ్డు అద్వానంగా ఉండడంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. చాకిరాల ప్రధాన రహదారిపై కల్వర్టు దెబ్బతింది. రత్నవరం గ్రామానికి వెళ్లే రహదారిపై ఉన్న కాజ్వే దెబ్బతిని రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. భారీ వాహనాలు ప్రయాణించే పరిస్థితి లేకుండా పోయింది. రత్నవరం నుండి తెల్లబెల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణము పూర్తి కాకపోవడంతో వర్షాలకు మరింత అద్వాన్నంగా తయారైంది. కంకర తేలి పాదాచారులు సైతం నడిచి వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. రామచంద్రపురం నుండి నడిగూడెం వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రాకపోకలకు కొంత ఇబ్బందిగా మారింది. రోడ్డు నిర్మాణము పూర్తి అయితే ప్రజల ఇబ్బందులు తొలగుతాయి. వర్షాలకు అలుగులు, గ్రామీణ రహదారులు దెబ్బతినడంతో ప్రయాణికులకు ఇబ్బందిగానే మారింది.

## యూరియా విక్రయాలను సక్రమంగా నిర్వహించాలి

**కోదాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త:**



ఎరువుల దుకాణదారులు యూరియా విక్రయాలను సక్రమంగా నిర్వహించాలని ఆర్డిఓ సూర్యనారాయణ సూచించారు. మంగళవారం స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి ఇరువ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా ఎరువులు సక్రమంగా అమ్మకాలు జరపాలని, ఎమ్ఆర్పి ధరకే అమ్మువలె నని, బ్లాక్ మార్కెటింగ్ జరగరాదన్నారు. వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి మాట్లాడుతూ ఎరువులు విక్రయాలు ఈ పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరపాలని, స్టాక్ రిజిస్టర్, బిల్లు బుక్స్ సరిగ్గా చూసుకోవాలని ఆదేశించారు. రైతులు నానో యూరియా వాడవలసిందిగా తెలిపారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి పాలెం రజని, మరియు ఎరువుల డీలర్స్, రైతులు పాల్గొన్నారు.

## అతిథి లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో భౌతిక శాస్త్రం లెక్చరర్ పోస్ట్ ఖాళీగా ఉన్నందున తాత్కాలిక ప్రాతిపదికపై పనిచేసేందుకు మహిళా అభ్యర్థులు ఈనెల 21 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, అదే రోజు డెమో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎమ్మెస్సీ భౌతిక శాస్త్రం, బీఈడీ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈనెల 21న ఉదయం 10.00గంటలకు మహిళా అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా నిర్వహించే డెమో కు హాజరు కావాలన్నారు. ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు మొబైల్ నెంబర్ 970 4550274 కు సంప్రదించాలన్నారు.

## సరిపడా యూరియా అందించాలి

**నడిగూడెం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

యూరియా కొరత నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత తీవ్రంగా ఉందన్నారు. కొన్నిచోట్ల ఒక్కొక్క రైతుకు ఒక బస్తా యూరియా మాత్రమే అందజేస్తున్నారని కొన్నిచోట్ల రెండు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. ఎక్కువ ఎకరాలు ఉన్న రైతులకు ప్రభుత్వం అందజేసే యూరియా ఏ మూలకు సరిపోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సరిపడా యూరియా సరఫరా చేసేలా ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని అన్నారు. సకాలంలో యూరియా అందించకపోతే ప్రయోజనం ఉండదన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రానికి యూరియా కొరత ఏర్పడిందని ప్రభుత్వం పేర్కొనడం సరైనది కాదని అవసరమైతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని సిపిఎం ఆందోళనలు చేస్తుందన్నారు.

## బోధనా సామాగ్రితో పాఠ్యాంశాలు బోధించాలి

**నడిగూడెం, ఆగస్టు 19, ప్రభాతవార్త:**



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం మండల స్థాయి టీఎల్ఎం మేళ నిర్వహించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పద్మావతి సెలక్షన్ కమిటీ కోఆర్డినేటర్లుగా వ్యవహరించారు. అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఈ మేళాలను ఉపయోగించుకోవాలని వారు కోరారు. విద్యార్థులకు బోధన సామాగ్రితో పాఠ్యాంశాలను బోధించాలన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారు. టిఎల్ఎం తోనే సులభ పద్ధతిలో బోధన సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి లు నందిగామ రామారావు, గురు స్వామి, గోవర్ధన్, శ్రీనివాస్, సురేష్, ఓంకారయ్య, నర్సిరెడ్డి, వెంకన్న, శ్రీధర్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్, నాగేశ్వరరావు, సునీత, రాజ్యలక్ష్మి, కరుణ, చంద్రకళ, జ్యోతి, రవీందర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**నడిగూడెం,ఆగస్టు19,ప్రభాతవార్త:**



నడిగూడెం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ మంగళవారం సందర్శించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి అవసరమైన ఆరోగ్య పరీక్షలు చేయించుకొని తగిన మందులు వాడాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల వంటగది, హాస్టల్ స్టోర్ రూమ్ సందర్శించి, పరిసరాలను పరిశుభ్రత ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలని అని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి , మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ మన్సూర్, మండల పంచాయతీ ఆఫీసర్ విజయకుమారి, గ్రామ కార్యదర్శి ఉమ, నడిగూడెం పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, హెల్త్ కృష్ణమూర్తి, ఎ యన్ ఎం సుజాత, ఆశాలు సైదమ్మ, సునిత, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.వాణి, హైమావతి, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## పీఆర్టియు టిఎస్ మహాధర్నాను విజయవంతం చేయాలి

**పిఆర్‌టియు టీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు బొల్లికొండ కోటయ్య**

**అనంతగిరి,ఆగష్టు 19 ప్రభాతవార్త:**




పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు చేయాలంటూ సెప్టెంబర్ 1న హైదరాబాదులో చేపట్టనున్న మహా ధర్నాకు ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మాజీ అధ్యక్షుడు బొల్లికొండ కోటయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ఎంఆర్సి బిల్డింగులు మండల పి ఆర్ టి యు టీఎస్ మహమ్మద్ జహీర్ ఖాన్ అధ్యక్షతన మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుల్లి కొండ కోటయ్య మాట్లాడుతూ సిపిఎస్ ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా మారిందనీ, కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో హామీ మేరకు సీపీఎస్‌ను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు పాత పింఛన్ వర్తింజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నీ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రామినేని సతీష్,,గోపతి కనకరావు, గోవిందరెడ్డి, షేక్ మస్తాన్, శ్రీదేవి, వీరస్వామి, వీరబాబు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు

**కోదాడ,ఆగస్టు19,ప్రభాతవార్త:**

గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ పోర్టల్ లో మండల వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి ప్రక్రియ తొందరగా పూర్తి చేసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకోని నిమజ్జనం అయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని, మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. నిమజ్జనం సమయంలో ఎక్కడ కూడా డీజేలు పెట్టొద్దని తెలిపారు. పండగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ చేసి సమాచారం అందించాలన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆన్లైన్ అనుమతులు తీసుకోవాలి

**ఎస్సై ప్రవీణ్ కుమార్**



**మునగాల ,ఆగస్టు 19, ప్రభాతవార్త:**

గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీస్ శాఖ రూపొందించిన పోర్టల్ లో మునగాల మండల వ్యాప్తంగా ఉన్న ఉత్సవ కమిటీలు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ కోరారు. మంగళవారం ఆయన విలేకరు ల సమావేశంలో మాట్లాడుతూ గణేష్ మండప నిర్వాహకులు ఆన్లైన్లో అనుమతి ప్రక్రియ తొందర గా పూర్తిచేసుకోవాలని అన్నారు. ప్రమాదాలు జరగకుండా విద్యుత్తు ఇతర జాగ్రత్తలు తీసుకోని నిమజ్జనం అయ్యే వరకు మండపాల వద్ద నిర్వాహకులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మండపాల వద్ద పెట్టే సౌండ్ సిస్టం ద్వారా ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. నిమజ్జనం సమయంలో ఎక్కడ కూడా డీజేలు పెట్టొద్దని చెప్పారు. పండగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 19 ప్రభాతవార్త*

186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం హుజూర్‌నగర్ పట్టణంలో ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్ఐ మోహన్‌బాబు పాల్గొని కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురే చిత్రపటానికి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడు తూ ఫొటోగ్రఫీ వృత్తి సమాజంలో ఎంతో గుర్తింపు పొందిందని అనేక ప్రభుత్వ కార్యక్రమాలకు, వివాహాది శుభ కార్యాలకు ఫొటోలు, వీడియోలు తీయి ంచడం జరుగుతుందని అన్నారు. ఫొటోగ్రఫీ వల్ల ఎన్నో పాతకాలపు జ్ఞాపకాలను ఫొటోలు, వీడియోల రూపంలో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. సందర్భంగా ఎస్ఐని అసోసియేషన్ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు మ్య కట్ల శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి గుంతల రమేష్,కోశాధికారి తురక సందీప్,యూనియన్ రాష్ట్ర నాయకులు చేపూరి లక్ష్మణ్,రామిశెట్టి కృష్ణ,సాయి,ఎస్‌కె .సైదా,ఇందిరాల రవి,హరికృష్ణ,శేషు,జానీ,మల్లేష్,నాగేంద్రబాబు,స ందీప్,రవి,వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణ ఏకాదశి అభిషేకములు, అర్చనలు

*మేళ్లచెరువు ఆగష్ట్ 19 ప్రభాతవార్త*

శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం శ్రావణ మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా ఏకాదశి సందర్భంగా శ్రా వణ అభిషేకములు, అర్చనలు, మంగళ గౌరీ వ్రతములు, సామూహిక కుంకుమార్చనలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు వైభవంగా



జరిగాయి. స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మాసోత్స వాలు, హనుమా చాలీసా పారాయణములు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ, విశే ష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు,నల్లా న్ చక్రవర్తుల వెంకటప్రసా దాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడే విధంగా రైతులను ప్రోత్సహించాలి



*చింతలపాలెం ( ప్రభాత వార్త) ఆగస్టు 19 :*

రైతులు నానో యూరియా వాడే విధంగా ప్రోత్సహించాలని హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని ఎరువు దుకాణాలను తహసీల్దార్ సురేందర్ రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా యూరియా ఎరువు యొక్క నిల్వ , అమ్మకాలు గురించి ఆరా తీశారు. యూరియా అమ్మేటప్పుడు రైతుల యొక్క భూమి ఆధారముగా యూరియా అమ్మకాలు చేయాలనీ, అమ్మిన యూరియా వెంటనే ఈ పాస్ ( శివీళి) మెషిన్ లో అప్డేట్ చేయాలనీ , బిల్ బుక్స్ , స్టాక్ రెజిస్టర్స్ మైంటైన్ చేయాలనీ సూచించారు. ఎక్కువ మొత్తం లో యూరియా అమ్మరాదన్నారు. వ్యవసాయ సహకార సంగం (శితిదిళీ) చింతలపాలెం మరియు ళీలీ ట్రేడర్స్ దుకాణాలు రికార్డ్స్ పరిశీలించారు. కార్యక్రమములో వ్యవసాయ అధికారి శశాంక్, సొసైటీ చైర్మన్ రంగా చారి, డీలర్స్ రైతులు ఉన్నారు

## చేద బావిని కాపాడాలని వినతి

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఆదివారం మార్నింగ్ వాక్



ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనలో భాగంగా ఎమ్మెల్యే, ప్రభు త్వ విప్ బీర్ల అయిలయ్య హాజరైన సందర్భంగా గ్రామంలో ఉన్న తాతల నాటి చేద బావిని తప్పుడు సర్వే నెంబర్ తో ఆక్రమించిన వారిపై చర్య తీసుకొని ఆ స్థలాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకు రావా లని మిట్టపల్లి వీరస్వామి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

## శ్రద్ధగా మొక్కలను నాటాలి, పెంచాలి



*మేళ్లచెరువు ఆగష్ట్ 19 ప్రభాతవార్త*

మండలంలోని రేవూరు, కందిబండ, వేపలమాదారం గ్రామాలలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఎంపిడివో ఖాజా అజ్గర్‌అలీ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో శ్రద్ధగా మొక్కలు నాటాలని చెట్లను పెంచాలని కోరారు.కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు భారీ సంఖ్యలో మొక్కలను నాటి చెట్లను పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామపంచాయితీల కార్యదర్శులు, సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు,ఉపాధ్యాయులు,విద్యార్ధులు పాల్గొన్నారు.

## గంధమల్ల చెరువు మత్తడి తో కాల్వపల్లి వాగులో పారుతున్న నీరు

**రాజపేట,ఆగస్టు 19,ప్రభాతవార్త:**



గంధ మల్ల చెరువు నిండడంతో మత్తడి నీటి ప్రవాహంతో రాజపేట మండలంలోని కాల్వపల్లి వాగులో నీటి ప్రవాహం మొదలైంది. దాదాపు ఎత్తుతో నీటి ప్రవా హం సాగుతుండడంతో ప్రయాణికు లు తమ మార్గాన్ని వేరే వైపునుండి ప్రయాణాని కొనసాగిస్తున్నారు. ద్విచక్ర వాహన చోదకులు ఎలక్ట్రిక్ బైకులు కలవారు వేరే దారులలో ఇతర ప్రాంతాలకు వెళుతున్నా రు. ప్రయాణికులు జాగ్రత్తగా ప్రయాణిం చాలని ఎస్సై అనిల్ కుమార్ కోరారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. ఆగస్టు 19 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

*హుజూర్‌నగర్ క్రైమ్,ఆగష్టు19,ప్రభాతవార్త:*



గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని హుజూర్‌నగర్ సిఐ జి చరమందరాజు కోరారు. మంగళవారం పట్టణంలోని టౌన్‌హాల్ లో గణేష్ మండపాల నిర్వాహకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐ మాట్లాడారు. గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా తాము ఏర్పాటుచేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జన తేదీ సంబదిత పూర్తి సమాచారంతో తెలంగాణ పోలీస్‌శాఖ నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటో కాల్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకొని రిజి స్ట్రేషన్ చేసుకోని ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్ ద్వారా అత్యవసర సమయంలో త్వరగా చేరుకొని సమస్యలు పరిష్కరించడానికి అవకాశం ఉంటుందన్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదేశాల్లోనే గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేయాలని సూచించారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపాల కమిటీవారు విద్యుత్,తదితర అనుమతులు ముందుగానే తీసుకోవాలన్నారు. వృద్ధులు, చదువుకొనే వారికి ఇబ్బందులు కలుగకుండా తక్కువ శబ్దం వచ్చేలా స్పీకర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రాత్రి పది గంటల వరకే మాత్రమే స్పీకర్లు ఉపయోగించాలన్నారు. మండప షెడ్ నాణ్యతతో ఏర్పాటు చేసుకోవాలని, 24 గంటలూ మండపంలో ఓ వాలంటీర్‌ను నియమించు కోవాలని, ఏదైనా అగ్నిప్రమాదం జరిగితే నివారించడానికి ముందస్తుగా రెండు బకెట్ల నీరు ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జన సమయంలో డీజే లు, టపాసులు ఉపయోగించకుండా శబ్ద కాలుష్యం , పర్యావరణ సంరక్షణ కు సహకరించాలని కోరారు . మత్తు పదార్ధాలు ,మద్యం తాగకూడదని, అసభ్యకర నృత్యాలు చేయొద్దని, అన్యమతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయొద్దని సూచించారు. మండపాల వద్ద అనుమానిత బ్యాగులు, వస్తువులు, వ్యక్తులు కన్పిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఎస్ఐ బండి మోహన్ బాబు,మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మేరిగ అశోక్ ,ఆర్ ఐ లు ,షరీఫ్ , జి.శ్రీనివాస్ , గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 19 ప్రభాతవార్త*



విద్యార్థులు చదువు తోపాటు క్రీడలలో ప్రతిభతో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి పేరు తె చ్చుకోవాలని శ్రీచైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ పో సాని వెంకటం మణారావు అన్నారు. మంగళవారం శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్ధులు పంగా శ్యాంకుమార్, కోలపూడి శ్రీమాన్‌లు హై ద్రాబాద్ హకీంపేటలో ఉన్న క్రీడాపాఠశాలకు ఎంపికైన సందర్భంగా అభినందించి మాట్లాడుతూ విద్యార్ధులు తమకు ప్రతిభ ఉన్న రంగంలో రాణించేందు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్, నాగకన్య, నవీన్, లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పంగ నర్సింహారావు, కోలపూడి శ్రీనా ధ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మర్రిగూడ,19ఆగష్టు,ప్రభాతవార్త:



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం మర్రిగూడ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్కు ఆశల18 డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య హాజరై మాట్లాడుతూ ఆశాలకు జులై నెల పారితోషకాలు వెంటనే చెల్లించాలని, సకాలంలో ఫిక్స్డ్ వేతనం 18వేలు, ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రాష్ట్రంలో ఆశావర్కర్లకు నేటికీ జులై నెల పారితోషకాలురాకపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో అధికారులు సకాలంలో చెల్లించేవారని, కానీ ఇప్పుడు ఆశావర్కర్లకు అలా చెల్లిచడంలేదని అన్నారు. ఆశాలకు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా పిహెచ్సిముందు ధర్నా నిర్వహించారు. ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగభద్రత, ఇఎస్ఐ, పిఎఫ్, ప్రమోషన్లు, ఫిక్స్డ్ వేతనం, తదితర సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సల్వోజు రామలింగాచారి, సిఐటియు ఆశావర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల సద్మ, పందుల పద్మ, భీమనపల్లి అరుణ, మెండు విజయమ్మ, వారాల శోభ, అందుగుల యాదవమ్మ, దావం యాదమ్మ, కె. సునిత, మంజుల, దుర్గ, సబిత, ఏర్కొండ రాఘవేంద్ర, జాజాల అనిత, తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల సంత బస్టాండ్ దగ్గర....

చండూరు,19ఆగష్టు,ప్రభాతవార్త:



చండూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించే వారాంతపు కూరగాయల సంత శుక్రవారం 22నుండి నల్లగొండరోడ్డులో బస్టాండ్ పరిసర ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెంటర్లో రోడ్డువిస్తరణ మరమ్మత్తులు జరుగుతున్నందున అక్కడికి మార్చినట్లు ఆయన తెలిపారు.

## నానో యూరియా పై అవగాహన సదస్సు

తుర్కపల్లి ,ఆగస్టు 19, ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం దత్తాయపల్లి రైతు వేదిక నందు, గొల్లగూడెం, పల్లె పహాడ్ గ్రామాల్లో నానో యూరియా పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ లు మాట్లాడుతూ నానో యూరియా 500 ఏం.యల్ ఒక ఎకరాకు పై బాటుగా వేసుకోవాలని తెలిపారు .నానో యూరియా వాడకం ద్వారా రసాయన ఎరువులు వాడడం తగ్గించి రైతులకు ఆదాయం పెంచుతుందని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని, అధిక దిగుబడి పొందుటకు తోడ్పడుతుందని అన్నారు. నానో యూరియాలతో నిల్వ ,రవాణా చేయటం కూడా సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు జెస్సి ,తిరుమలరావు, దివ్య, రాకేష్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, రైతులు శ్రీనివాస్ రెడ్డి, భగవంత్ ,ఇస్తారి, ఎరుకల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నమిల కేదారి గౌడ్ సాయం

రాజపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:



రాజపేట గ్రామంలో మరణించిన పెంట రామకృష్ణ కుటుంబానికి మంగళ వారం స్వాతి చికన్ సెంటర్ కేదారి గౌడ్ 50 కేజీల బియ్యం, రెండు వేల రూపాయలు ఆర్థిక సాయం చేసారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహేం దర్ గౌడ్, ఐరేని నవీన్, బిర్రు లవన్, లక్ష్మణ్, స్వర్గం బాలకిషన్, బాలస్వా మి, హరికృష్ణ, అవినాష్, రమేష్, భాస్కర్, ప్రశాంత్, భాను మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



రాజపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:

రాజపేట మండల కేంద్రానికి చెందిన వరిమడ్ల అంజయ్య కు మంజూరి అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, నమిల కేదారి గౌడ్ తదితరులు ఉన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరి పట్ల ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అంజయ్య కృతజ్ఞతలు చెప్పారు.

## డాక్టర్ భాస్కర్ జన్మదినం సేవా కార్యక్రమాలు



గట్టుప్పల్ ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గంలో నిలిజు భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. తరువాత గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో వివిధ గ్రామాల యువ సంఘాల నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. డాక్టర్ భాస్కర్ సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని కొనసాగాలని స్థానికులు అభిప్రాయపడ్డారు. డాక్టర్ భాస్కర్కు మండల ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

## కంటి ఆపరేషన్లు చేయించుకున్నవారికి మరోసారి పరీక్షలు



మర్రిగూడ,19ఆగష్టు,ప్రభాతవార్త:

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జులై 13న మర్రిగూడ మండలంలో ఉచిత కంటివైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో 900మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 220మంది కంటిఆపరేషన్లకు ఎంపికయ్యారు. కాగా వారిలో 171మందికి కంటి ఆపరేషన్లు పూర్తి చేశారు. ఆపరేషన్ పూర్తయినవారి కన్ను పనితీరు ఎలా ఉందనేదానిపై మంగళవారం మర్రిగూడలో డాక్టర్లు పరీక్షించారు. ఆపరేషన్ చేసిన కంటిచూపును పరిశీలించి, వారికి తగిన సలహాలు సూచనలు అందించారు. వైద్య శిభిరంలో కంటి ఆపరేషన్ అవసరంలేకుండా దూరపు చూపు, దగ్గరిచూపు సమస్యతో బాధపడుతున్నవారిని ఎంపికచేసి వారికి కళ్లజోళ్లను అందించారు. మర్రిగూడ మండలంలోని వివిద గ్రామాలకు చెందిన 245మందికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఉచితంగా అందించిన కళ్లజోళ్లను స్థానిక నాయకులు పంపిణీ చేశారు. రాజగోపాల్రెడ్డి దయ వల్ల ఉచితంగా అందించిన కళ్లజోడు పెట్టుకొని పేపర్ క్లియర్గా చదవగలుగుతున్నామని, రాజగోపాల్రెడ్డినాలుగుకాలాల పాటుచల్లగా బతకాలని ఆశీర్వదించారు దూరపుచపు, దగ్గరచూపుతో బాధపడుతున్న వ్యక్తులు.

## ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

రాజాపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త:

ప్రస్తుత ఆధునిక పోకడలలో ఫోటోగ్రాఫర్ల పరిస్థితి దయనీ యంగా మారిం దని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ఆదుకోవా లని మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్ కోరారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ప్రెస్ ఫోటోగ్రాఫర్ రాజపేట మండలం ఫోటో వీడి యో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు బిర్రు శ్రీనివాసులును చేనేత శాలువతో సత్కరించిన మాట్లాడారు. 5 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించాలాన్నారు. ఫోటో వృత్తిని నమ్ముకున్న వారందరూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ అప్పుల బాధతో తిప్పలు పడుతున్నట్లు ఉప్పల రమేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, రామేశ్వర్ దాస్ మహంత్ తదితరులు ఉన్నారు.

## రైతులకు నానో యూరియా,నానో డిఏపిపై అవగాహన



గట్టుప్పల్,19ఆగష్టు,ప్రభాతవార్త:

గట్టుప్పల మండల కేంద్రంలోని ఏఆర్ఎస్కె సెంటర్లో మంగళవారం తహసీల్దార్ రాములు, వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా స్టాక్, రికార్డులను పరిశీలించారు. రైతులకు నానో యూరియా, నానో డిఏపి వినియోగం గురించి మండల వ్యవసాయ అధికారి మైల రేవతి అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ నానోఎరువులు ఖర్చు తక్కువ, దిగుబడి ఎక్కువ వచ్చేలా చేస్తాయన్నారు. పంటల ఉత్పాదక పెంచడంతోపాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తాయని తెలిపారు. అంతేకాక రైతుల శ్రమనుకూడా తగ్గిస్తాయని పేర్కొన్నారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ నానో ఎరువుల వినియోగంవల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఏఈవోలు, వివిద గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## నాంపల్లి పిహెచ్సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నాంపల్లి,19ఆగష్టు,ప్రభాతవార్త:

నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టర్



నాంపల్లి పిహెచ్సిని ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓపి, ఏఎన్సి కేసులు, మందులు తదితర రిజిస్టర్లను పరిశీలించారు. ఆసుపత్రిలో ఈ నెల నిర్వహించిన ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులు వారి సహాయకులకు కల్పిస్తున్న ఆరోగ్య ,విద్య, పౌష్టికాహారం తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిహెచ్సికి సమావేశ మందిరం కావాలని కోరగా, 10లక్షల రూపాయలను మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో పరిశుభ్రత, వంటగది, డైనింగ్, క్లాస్రూమ్స్ను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాసామర్థ్యాలను తెలుసుకున్నారు. పాఠశాలకు కిచెన్ కావాలని కోరగా, మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. కాగా పాఠశాలకు ఇదివరకే డైనింగ్ మంజూరుచేసినవిషయం తెలిసిందే. కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, పిహెచ్సి వైద్యురాలు భవాని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ,తదితరులు ఉన్నారు.

# రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన సదస్సు

**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు19**

ప్రయోజనాలపై అవగాహన.కేతేపల్లి మండలం,నానో యూరియా పై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, వాడకం వల్ల కలిగే లాభాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కేతేపల్లి మండల వ్యవసాయాధికారి పురుషోత్తం అన్నారు. ఈరోజు కేతేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు,నానో యూరియా వల్ల లాభాలునానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే ఎరువు, ఇది మొక్కలకు సరైయినా మొత్తంలో అవసరమైన పోషకాలను అందిస్తుంది. సాంప్రదాయ యూరియా గ్రాన్యులర్ యూరియాతో పోలిస్తే, నానో యూరియాకు అనేక లాభాలున్నాయి,పంట దిగుబడి పెరుగుదల: నానో యూరియాను ఆకులపై పిచికారీ చేయడం వల్ల, మొక్కలు పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహిస్తాయి. దీనివల్ల పంట దిగుబడి 8!! వరకు పెరుగుతుందని అంచనా. ఎరువుల వినియోగ సామర్థం, సాంప్రదాయ యూరియాలో దాదాపు 30 50!! నత్రజని నేలలోంచి ఆవిరైపోతుంది లేదా లీచ్ అవుతుంది,నానో యూరియాలో ఈ నష్టం చాలా తక్కువగా ఉంటుంది, ఎందుకంటే ఇది నేరుగా మొక్కల ఆకుల ద్వారా శోషించబడుతుంది. దీంతో, తక్కువ యూరియాతోనేఎక్కువ ప్రయోజనం పొందవచ్చు.పర్యావరణానికి మేలు: తక్కువ మొత్తంలో యూరియా వాడటం వల్ల భూగర్భ జలాల్లోకి నత్రజని చేరడం తగ్గుతుంది. ఇది పర్యావరణ కాలుష్యాన్ని నివారిస్తుంది,ఖర్చు ఆదా



నానో యూరియా తక్కువ పరిమాణంలో అవసరం కాబట్టి, రవాణా, నిల్వ ఖర్చులు తగ్గుతాయి. అలాగే, తక్కువ ఎరువును వాడటం వల్ల రైతులకు డబ్బు ఆదా అవుతుంది.మెరుగైన పంట నాణ్యత: నానో యూరియా వాడకం వల్ల పంటల నాణ్యత కూడా మెరుగుపడుతుంది సాంప్రదాయ యూరియా బస్తా ధర రూ.266 కాగా, నానో యూరియా అరలీటర్ డబ్బా రూ.225 మాత్రమేనని, ఇది ఒక ఎకరానికి సరిపోతుందని వివరించారు.తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు అందించే నానో యూరియా, పర్యావరణానికి కూడా మేలు చేస్తుందని వ్యవసాయ అధికారి పురుషోత్తం వివరించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఏఈఓ బాలరాజు, రైతులు పాల్గొన్నారు.




# ఫోటోలు చరిత్రకు సాక్ష్యాలు“

డా.బెల్లి యాదయ్య ప్రధాన చార్యులు



**నకిరేకల్ ప్రభాతవార్త ఆగస్టు 19** నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం రోజు కళాశాల క్రియేటివ్ ఆర్ట్ సెల్ నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడిన డాక్టర్. బెల్లి. యాదప్రకృతి అందచందాలనేకాదు, మానవాళి స్వభావాలనూ ఫోటోల్లో చూడవచ్చునని,ఫోటోలు వర్తమానానికేకాదు, చరిత్రకూ సాక్ష్యాలుగా నిలిచేకళాఖండా లు . వృత్తి ఏదైనా అనేకమంది ఫోటోగ్రఫీని ప్రవృత్తిగా జీవిస్తున్నారని, డిజిటల్ విప్లవం ఫోటోగ్రఫీలో పెనుమార్పులు తెచ్చిందని, దృశ్యం ఏదైనా కెమెరా కన్నుతో విలక్షణంగాఫోటోను అందించడం ద్వారా ఫోటోగ్రఫీ ఉపాధిగా మాత్రమే కాకుండా డబ్బుతోపాటు పేరు ప్రఖ్యాతులు సంపాదించగలిగే రంగం ఫోటోగ్రఫీ అని డా.బెల్లియాదయ్య సందేశం ఇచ్చారు. వైస్ ప్రిన్సిపాల్ నాగు,సీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,హరిత సృజనాత్మక ఫోటోగ్రఫీ గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానికి క్రియేటివ్ ఆర్ట్ సెల్ కన్వీనర్ శ్రీనివాసాచారి సంధానకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, శంకర్ నర్సింహాచారి, శివశంకర్, ఉపేందర్, రవీందర్, సుభాషిణి కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఛాయాచిత్ర ప్రదర్శనలో ఉత్తమ ఫోటోలను సేకరించి ప్రదర్శించిన పదిమందికి ప్రధానాచార్యులు నగదు బహుమతులను అందించారు కార్యక్రమంలో నకిరేకల్ కు చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ బత్తిని వెంకన్నను కళాశాల తరఫున ఘనంగా సన్మానించారు.

# జ్ఞాపకాలు పదిలం.. భావాలు సజీవం

***చిట్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :***

ఒక మాట విన్నా.. చదివినా కొన్నాళ్లకు మర్చిపోతాం.. కానీ ఒక చిత్రాన్ని చూస్తే అది మదిలో నిలిచిపోతుంది. వంద పదాల్లో వ్యక్త పరచలేని భావం.. ఒక చిత్రంతో తెలుస్తుంది. అందుకే ఫోటోగ్రఫీకి భాష లేదు.. ఏ ప్రాంతం వారైనా.. ఏ భాష వారితోనైనా చిత్రం మాట్లాడేస్తుంది. కవికందని భావాన్ని చిత్రం కళ్లముందు ఉంచుతుంది.. ఎంతో మంది భావకుల మెదళ్లను కదలిస్తుంది.. ప్రకృతి రమణీయతను కనుల విందు చేస్తూ ఆహ్లాదాన్ని పంచుతుంది. సమస్యను కళ్లకు కట్టి అధికారుల కళ్లు తెరిపిస్తుంది. చిత్రానికి ఉన్న బలమది. ఎన్నో దృశ్యాలను మన చెంతకు చేరుస్తుంది.. నేటి ఆధునిక యుగంలో ఫోటోగ్రఫీ ఒక అంతర్భాగమైంది.. లక్ష అక్షరాలకు సమానం.. ఒక చిత్రం అంటారు. ఫోటోలు తీయని వారంటూ ఉండరు. ఫేస్ బుక్, వాట్సప్ లో విరివిగా ఫోటోలు అప్లోడ్ చేస్తుంటారు. కొన్ని చిత్రాలు అక్కడి పరిస్థితులను కళ్లకు కడుతూ ఉంటే.. మరికొన్ని సమస్యల పరిష్కారానికి వారధిగా నిలుస్తున్నాయి. అందుకే చిత్రం చరిత్రపుటల్లో చెక్కు చెదరకుండా నిలిచిపోతుంది, ఫోటో అంటే చిత్రం.. గ్రఫీ అంటే గీయడం.. ఈ రెండు గ్రీకు పదాల కలయికనే ఫోటోగ్రఫీ. అంటే కాంతితో చిత్రాన్ని గీయడం. 18వ శతాబ్దంలో నలుపు తెలుపులతో ప్రారంభమైన ఫోటోగ్రఫీ కాలక్రమంతో వన్నెలద్దుకుంటోంది. మొదటిసారిగా ఛాయా చిత్రాన్ని నేసెఫోర్ నీప్సే అనే ఫ్రెంచ్ పరిశోధకుడు ఓ కాగితంపై సిల్వర్ క్లోరైడ్ కోటింగ్ ద్వారా ఫోటో తీశారు. కానీ నల్లగా వచ్చింది. తర్వాత పరిశోధనలు చేసి పెట్రోలియం ఉపఉత్పత్తి అయిన బిటుమెన్ ఆఫ్ జూడియా అనే రసాయనాల మిశ్రమాన్ని పెవటెర్ అనే మెరుగు పెట్టిన పల్లెం మీద పూసి ఛాయాచిత్రాన్ని తీశారు. ఆయన మరణానంతరం దీనిని లూయిస్ డ్యాగురే ఆప్రక్రియను కొనసాగించి 1839 ఆగస్టు 19న ఫ్రెంచ్ ఆకాడమీ ఆఫ్ సైన్స్ సమావేశంలో ప్రదర్శించారు. అప్పటి నుంచి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహిస్తున్నారు. నేడు ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం సందర్భంగా చిత్రమాలిక ఇలా..

# తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఇచ్చే కొత్త ఎరువులు

***నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 19***

తక్కువ ఖర్చుతో ఎక్కుల లాభం ఇచ్చే కొత్త తరహా ద్రవ ఎరువు నానో యూరియాను ప్రతి ఒక్కరూ సద్వినియోపరుచుకోవాలని మండల వ్యవసాయ అధికారి గౌతమ్ అన్నారు.మంగళవారం నానో యేరియా యొక్క ప్రయోజనాలను వివరిస్తూ ఘన రూపంలో ఉన్న యూరియాకి ప్రత్యామ్నా యంగా నానో యూరియాను వాడడం వలన ఎన్నో ఉపయోగాలున్నాయని అన్నారు.నానో యూరియా అనేది ద్రవ రూపంలో ఉండే యురియా అని ఇది ఆకుల ద్వారా మొక్కలకు త్వరగా అందుతుందని వివరించారు.నానో యూరియా ముఖ్య లక్షణాలు ద్రవరూపంలో ఉంటుంది మరియు సూక్ష్మ రూపంలో ఉండటం వలన తక్కువ మోతాదులో వాడినా ఎక్కువ ప్రభావం చూపుతుందని,దీని వినియోగ సామర్థ్యం 80-90శాతం వరకు ఉండటమే కాకుండా,పర్యావరణ సహితంగా ఉంటూ నేల నీటి మరియు వాయు కాలుష్యం కాకుండా ఉంటుందని వివరించారు.నానో యూరియా ఒక్క



బాటిల్ 500 ఎంఎల్ 45 కేజీల బస్తా యూరియాతో సమానంగా నత్రజనిని అందిస్తుందని, ఒక్క యూరియా బస్తా ధర 266.50/ కాగా అర లీటర్ నానో యూరియా ధర కేవలం 225 రూపాయలు మాత్రమే అని తెలిపారు.దీనిని ఉపయోగించే విధానం ఒక లీటర్ నీటికి 2 నుంచి 4 మిల్లీలీటర్ల నానో యూరియా ను కలిపి పంట పెరుగుదల దశలో 1-2 సార్లు వాడితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. కాబట్టి అన్ని ఫర్టిలైజర్ డీలర్ షాపులలో లభ్యం అవుతున్న నానోయూరియాని వాడాలని మండల వ్యవసాయ అధికారి కె.గౌతమ్ అన్నారు.

# ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు

***చిట్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :***



చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను గోర్తి ఈశ్వర ట్రస్ట్ నిజామాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ తిరుపతి రెడ్డి ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానంలో నిలిచిన ఉప్పల అజయ్‌కు రూ.5 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వలిగొండ గాయత్రికి రూ.3 వేలు నగదు బహుమతితో పాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి, మెమెంటోలు ప్రధానం చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మా ఆకాంక్ష అని, ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది పిల్లలు ఉత్తేజం పొందుతారు అని ట్రస్ట్ చైర్మన్ తిరుపతి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సబిహా, సభ్యులు వెంకటేష్ గౌడ్, సాయన్న, పరమేశ్ గౌడ్, నాజర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గుమ్మి కృష్ణారెడ్డి, పాలెం సత్తయ్య, మాజీ సర్పంచ్ తాటి సరోజన రవీందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వలిగొండ పద్మ, మాజీ చైర్మన్ వలిగొండ సునీత, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రారెడ్డి, వహీద్, నర్సయ్య, లీలావతి, వాలంటీర్ చందన, స్వీపర్ నర్సింహా, ఎండీఎం వర్కర్ పద్మ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ నిర్వాహకులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి



**కట్టంగూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త,** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కట్టంగూరు మండల పరిధిలోని గణేష్ ఉత్స వాల నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని కట్టంగూరు ఎస్ఐ మునుగోటి రవీందర్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలో విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయుటకు ముందస్తుగా సమాచారం తీసుకుంటే మానిటరింగ్ చేయడం చాలా సులభరం అవుతున్నందున ప్రతి మండపాల నిర్వాహకులు పోర్టల్లో తమ వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలు ఖచ్చితంగా ఆన్లైన్లో ఉండాలన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏలాంటి డీజేలకు అనుమతులు లేనందున నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# డిండి ప్రాజెక్టుకు జలకళ

పెరిగిన సందర్శకుల తాకిడి



**డిండి, ఆగస్టు 19, ప్రభాతవార్త,**నల్గొండ జిల్లాలోని డిండి ప్రాజెక్టు జలకళ సంత రించుకుంది. సుందరమైన జలదృశ్యాలు చూపరులను ఆకట్టు కుంటున్నాయి. 36 ఫీట్ల ఎత్తు ఉన్న డిండి ప్రాజెక్టు 2.45 టీఎంసీల నీటి సామర్థం కలిగి ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడంతో ప్రాజెక్టు నుంచి నీరు అలుగుపారుతోంది. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రాజెక్టుల్లోకి వరద నీరు భారీగా చేరుకుంది. దీంతో ప్రాజెక్టులు పూర్తిస్థాయి నీటి మట్టానికి చేరుకుంటున్నాయి. ఈ సందర్భంగా డిండి ప్రాజెక్టు ఇరిగేషన్ ఎఈ పరమేష్ మాట్లాడుతూ ప్రాజెక్టుకి ఇన్ఫ్లో 13100 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 13250 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుందని తెలిపారు. ప్రాజెక్టు అలుగు పోస్తుండటంతో చూసేందుకు పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివస్తున్నారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

### జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్
### ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి




**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త ఆగస్టు 19** జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని,పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీ క్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధ వంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతీ రోజు గ్రామానికి సందర్శించి ప్రజలతో మమేకం అవుతూ నేర నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజల కు అవగాహన కల్పించాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కల్పించా లని అన్నారు. అనంతరం విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినా జిల్లా పోలీసు అధికారులు ఆడిషనల్ ఎస్పీ జి. రమేష్ ఉత్తమ సేవ,శిశీ। అశోక్ మహోన్నత సేవా పథకం, యస్.ఐ ఖాలీలుల్ల ఖాన్, ఏ.ఎస్.ఐలు వెంకట్ రెడ్డి, రవి ప్రసాద్, ఏ.ఆర్.యస్.ఐలు యాదగిరి రెడ్డి,రవి కుమార్ హెడ్ కానిస్టేబుల్ మోహన్ రావు, గోవర్ధన్ రెడ్డిలకు సేవా పతకాలు అంద జేయడం జరిగింది. ఈ సమా వేశంలో ఏఎస్పీ మోనిక ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, డి.సి.ఆర్.బి డీఎస్పీ రవి కుమార్,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, ఏ. ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ లు మరియు యస్.ఐ లు పాల్గొన్నారు.

# యూరియాను ఇతర అవసరాలకు వాడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

### అవసరమున్న చోటనే యూరియాని ఇవ్వాలి ..
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఆగస్టు 19:** అవసరమున్నచోటనే యూరియాను ఇవ్వాలని, అనవసరమైన చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంపు చేయవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అధికారులను ఆదే శించారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని, గోదామును ఆకస్మిఖంగా తనిఖీ చేశారు .ఇప్పటివరకు అమ్మిన యూరియా, ఇతర ఎరువుల వివరాలను, స్టాక్ రిజిస్టర్ ,ఆన్లైన్ లో పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరం ఉన్నంత మేరకే యూరియాను ఇవ్వాలని ,ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ అధికారులు తహసిల్దారు కలిసి పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాతనే యూరియాను కేటాయించాలని, అవసరం లేని చోట ఎట్టి పరిస్థితులలో యూరియాను డంప్ చేయవద్దని చెప్పారు.ఎవరైనా వ్యవసాయానికి కాకుండా ఇతర అవసరాలకు యూరియా వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే యూరియాను అమ్మాలని చెప్పారు.యూరియా, ఇతర ఎరువుల సక్రమ సరఫరాకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందాలు ఎప్పటికప్పుడు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ తనిఖీలు చేయాలని ,అలాగే వ్యవసాయ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి యూరియా దుర్వినియోగం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర యూరియా వాడే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలి

### జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 19 :** మానవాళికి మేలు చేసే మొక్కలను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ ఆవరణలో సామాజిక కార్యకర్త సురేష్ గుప్తాతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మొక్కలను నాటకపోవడం, అడవులను నాశనం చేయడం తదితర కారణాల వల్ల వాతావరణ అసమతుల్యం ఏర్పడుతుందని, ఇది భవిష్యత్తులో వాతావరణ సమతుల్యానికి అడ్డంకిగా మారుతుందని, ఈ విషయాన్ని అందరూ గుర్తించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆర్ డి ఓ కార్యాలయంలో మొక్కలు నాటడం, ప్రత్యేకించి కార్యాలయ ఆవరణ మొత్తం మొక్కలు నాటేందుకు పూనుకోవడం పట్ల ఆయన ఆర్ డి ఓ అశోక్ రెడ్డిని అభినందించారు. ప్రభుత్వ కార్యాలయాలలో ఇలాగే అందరు మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించేందుకు కృషి చేయాలని అన్నారు. ఆర్డిఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ తమ కార్యాలయంలో మొక్కల పెంపకం తో పాటు, వాన నీటి సంరక్షణకు నీటి నిలువ కట్టడాలను ప్రోత్సహిస్తున్నామని, ఇందులో భాగంగా సోక్ ఫిట్ ను తవ్వడం జరిగిందని, దీనివల్ల వాననీరు భూమిలో ఇంకిపోయి భూగర్భ జలాలు పెరిగేందుకు ఆస్కారం ఉందన్నారు. కార్యాలయ ఆవరణ మొత్తం పూలు, పండ్లను ఇచ్చే మొక్కలని నాటేందుకు నిశ్చయించడం జరిగిందని, దీని వలన చుట్టుపక్కల వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని తెలిపారు. సామాజిక కార్యకర్త సురేష్ గుప్త, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# స్టేట్ ఫస్ట్ అవార్డు గెలుపొందిన సిహెచ్ నరేందర్

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 19:**స్టేట్ ఫస్ట్ ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డును నల్లగొండ పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ చిలుముల నరేందర్ అందుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్ లో అవార్డు కార్యక్రమం ఏర్పాటు చేశారు. అవార్డును స్టేట్ ఫస్ట్ గెలుపొందిన చిలుముల నరేందర్ కు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, మీడియా అకాడమిక్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఐ ఎండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, చేతుల మీదుగా మెమొంటో శాలువా రూ. 20,000చెక్కు ఇచ్చి ఘనంగా సన్మానించారు.




# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త ఆగస్టు 19** మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరుగకుండా చూదాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మండపాల నిర్వాహకులు ముందే విగ్రహాల కొలతలతో సహా పోలీస్ కు సమాచారం ఇవ్వాలని, ప్రతి శాఖ రోడ్ మ్యాప్ తయారు చేసుకోవాలని, పర్యావరణహిత మట్టి విగ్రహాలు వాడే విధంగా చూడాలని, ఉత్సవాల నిర్వహణ విషయమై ఆర్డీవోలు డిఎస్పీలతో స్థానికంగాసమావేశాలు నిర్వహించాలని, వినాయక విగ్రహాలను నిమర్జనం చేసే చెరువులలో పూడిక తీసి ముందే చెరువుల్లో నీరు ఉండేలా చూసుకోవాలని, పారిశుధ్యం, తాగునీరు తదితర విషయాలను మున్సిపల్ లో కమిషనర్లు, పంచాయతీ అధికారి చూడాలని, బ్లీచింగ్ పౌడర్ ఏర్పాటు, రహదారులకు చిన్నచిన్న గుంతలు పూడ్చడం వంటివాటిపై దృష్టి సారించాలని, శాంతియుత వాతావరణంలో వినాయక ఉత్సవాలు నిర్వహించేలా చూడాల్సిందిగా కోరారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రతి విగ్రహాన్ని పోలీసుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,మండపాల వద్ద రాత్రి సమయంలో ఒకరు తప్పనిసరిగా ఉండాల్సిన ఉండేలా చూడాలని, పోలీస్ తరఫున గట్టి బందోబస్తుతో పాటు ,పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అంతకుముందు శాంతి కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, ఏ ఏ ఖాన్, నేతిరఘుపతి, సలీం ,నాగం వర్షిత్ రెడ్డి, షౌరయ్య, లక్ష్మయ్య తదితరులు మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించరేందుకు తమ వంతు సహకారం అందిస్తామని, ఇందుకుగాను నిమజ్జనం చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు చేయాలని, మున్సిపాలిటీ ద్వారా శానిటేషన్ కార్యక్రమాలు, చెరువుల వద్ద విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, జనరేటర్, రోడ్లపై గుంతలు పూడ్చాలని , విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్ మాట్లాడారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఏసిపి మోనిక, ఆర్డీవో లు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, ట్రాన్స్పోర్ట్ డిప్యూటీ కమిషనర్, మున్సిపల్ కమిషనర్ ,ఇతర అధికారులు ,శాంతి కమిటీ సభ్యులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఎల్లమ్మ తల్లి పండుగలో పాల్గొన్న పాశం రాం రెడ్డి



**నల్గొండ రూరల్ ఆగస్టు 19, ప్రభాతవార్త:** నల్గొండ మండలం పరిధిలోని పెద్ద సూరారం గ్రామంలో మాజీ వైస్ యం.పి.పి పెండెం అరుణ రామకష్ణ తమ నివాసంలో వెలసిన అమ్మవారు ఎల్లమ్మ తల్లి పండగ పూజ కార్యక్రమానికి తిప్పర్తి మాజీ శ్త్రిగిది పాశం రాంరెడ్డి హజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటి చైర్మన్ జూకూరి రమేష్, దీదిదితీ డైరక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రే సీనియర్ నాయకులు చింతకుంట్ల రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్యాంసుందర్, మాజీ సర్పంచ్లు మోషా, మోయిజ్, సతీష్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, మాజీ లీశిగిది కిన్నెర అంజి, కాంగ్రేసు నాయకులు వనపర్తి శ్రీరాములు, నలపరాజు శ్రీను, రాగి మురళి, జంజరాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రత ప్రమాణాలను పకడ్బందీగా పాటించాలి

**భువనగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త**



జిల్లాలో ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్లో ప్రభుత్వ అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ఔషధ పరిశ్రమల్లో ఇటీవల చోటు చేసుకున్న ఘోర ప్రమాదాలు మానవ ప్రాణ నష్టం కలిగించాయని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమీక్షి ంచారు. మొదటి దశలో పరిశ్రమల తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం భద్రత విషయంలో రాజీ పడదని అన్నారు. ఫ్యాక్టరీలలో డ్రైర్లు, రియాక్టర్లు, పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత వాల్వ్యా లు వంటివి కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కార్మికులకు నిరంతరం భద్రతా శిక్షణా కార్యక్రమాలు మరియు మాక్ డ్రిల్స్ నిర్వహించాలని,. కార్మికుల ప్రాణ ,భద్రత ప్రభ్నుత్వ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీదేవి, అగ్ని మాపక అధికారి మధుసూదన్ రావు,పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఎ.న్సి.సి లో చేరి దేశ సేవలో పాల్గొనాలి

**రామన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త**



విద్యార్థులు ఎ.న్సి.సిలో చేరి శిక్షణ పొంది ఉత్తమ పౌరులుగా తయారై దేశ సేవలో భాగస్వాములు కావాలని 31 (గి) బెటాలియన్ ఎన్సిసి నల్లగొండ కలనల్ టి. లక్ష్మారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రహత్ ఖానం లు సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్సీసీలో ప్రవేశాలకు మంగళవారం ఎంపిక నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు శారీరిక దారుఢ్య పరీక్షలు, లిఖిత పరీక్షలు చేపట్టి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్సిసి లో చేరడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి క్రమశిక్షణ సత్ప్రవర్తన సేవాభావం అలవాటు పడతాయని తెలిపారు. అనంతరం కళాశాల ఎన్సిసి అధికారి డాక్టర్ రాచమల్ల శ్రీను మాట్లాడుతూ ఎన్సిసిలో శిక్షణ పొందిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకోవడానికి, పలు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగాలు పొందడానికి రిజర్వేషన్లు ఉంటాయని, ముఖ్యంగా ఆర్మీ ,పోలీస్ ఉద్యోగాలలో వీరికి ప్రత్యేక రిజర్వేషన్లు వయో పరిమితి సడలింపులు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ మాధవరావు, సుబేదార్ కొమ్ము మల్లయ్య, హవాల్దార్ సురేష్, హవల్దార్ అజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## గొలుసుకట్టు చెరువులను నిరక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

**బీబీనగర్ ఆగస్టు 19 ప్రభాతవార్త**



:ప్రభుత్వాలు గొలుసుకట్టు చెరువులను, దానికి సంబంధించినటువంటి కాలువల మరమ్మత్తులను పూర్తిగా నిరక్ష ్యం చేస్తున్నాయని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల అశోక్ ముదిరాజ్ అన్నారు. వడపర్తి కత్వ నుండి బీబీనగర్ కు వచ్చే రాచకాలువ ను మంగళవారం మత్స్యకారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచకాలువలో కంప చెట్లు, తుంగ విపరీతంగా ఉండడం వల్ల నీటి ప్రవాహం అడ్డుకుంటుందని అన్నారు. గత వర్షాకాలంలో కాలువకు పడిన గండ్లు పూడ్చకపోవడం తో నీరు బీబీనగర్ చేరుకోవడం లేదని ఆయన అన్నారు. బీబీనగర్ పెద్ద చెరువుకు ఎలాంటి ప్రమాదం ఏర్పడిన ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. చెరువు అలుగు కింద గతంలో ఏర్పడిన బుంగ నేటి వరకు మరమ్మతులకు నోచుకోలేదని, కట్టపై అనేక ప్రమాదకరమైన గుంతలు ఏర్పడ్డాయని వర్షాలు ఎక్కువైతే కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని అన్నారు.వర్షాకాలంలో అత్యవసర మరమ్మతులకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ గాని, కలెక్టర్ గాని,ఎమ్మెల్యే గాని, నిధులు ఇవ్వకపోవడం గొలుసుకట్టు చెరువులను ప్రభుత్వాలు నిరక్ష ్యం చేస్తున్నాయని అనడానికి నిదర్శనమని ఆయన అన్నారు. వర్షాకాలంలో కాలువల, చెరువుల అత్యవసర మరమ్మతుల కోసం ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించాలని, ఇరిగేషన్ అధికారులను అప్రమత్తత చేయాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుషాంగల శంకర్, బోయిన కృష్ణ, గంగాదేవి కృష్ణ, పిట్టల సంతోష్, గుండెగాల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా, డీఏపీ వినియోగం రైతులకు అవగాహన



**బీబీనగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాయరావుపేట గ్రామంలో నానో యూరియా, డీఏపి వాడకంపై వ్యవసాయ అధికారి సిహెచ్. పద్మ రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు నానో యూరియా నానో డిఏపి పంట దిగుబడి పెంచడంతోపాటు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తాయని అన్నారు. అంతేకాకుండా రైతులకు ఖర్చు తగ్గడంతో పాటు పద్దదిగుబడి ఎక్కువగా వస్తుందని తెలిపారు. రైతులందరూ పర్యావరణం పర్యావరణ క్షేమం కోసం వారి ఆర్థిక ఉన్నతికి నానో యూరియా, నానో డిఏపి వాడాల్సిందిగా కోరారు. రైతులు అధిక మొత్తంలో యూరియా వాడేస్తున్నారని దానికి బదులు ప్రభుత్వం తక్కువ ధరలో నానో యూరియా ను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. నానో యూరియా, డిఏపి రైతులు ఇప్పుడు వాడుతున్న యూరియా కంటే తక్కువ ధరతో అధిక దిగుబడిని రైతుల పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి ఉదయ్ కిరణ్ రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలి

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 19 ప్రభాతవార్త:**



గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా గ్రామాలలో ముందస్తుగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సమర్థవంతమైన పర్యవేక్షణ, నియమిత వైద్య సేవలు, ప్రభల జ్వరాల నివారణకు నిబద్ధతతో బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన పెంచేందుకు క్యాంపులు నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మర్రిపల్లి మల్లయ్య, బండ బీరయ్య, శ్రీరామోజు మల్లాచారి, శ్రీను, వెంకట్ రెడ్డి, మారుపాక యాదయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి తదిపరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 19 ప్రభాతవార్త:**

మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన కట్టెకోల ప్రభాకర్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వారి కుటుంబాన్ని గ్రామశాఖ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో రూ.5000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఎలిమినేటి గోపాల్, సీనియర్ నాయకులు జోగు స్వామి, కుమ్మరి కుంట్ల యాదయ్య, కోల నరేష్, బొంత విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 19 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల అధ్యక్షుడు యాస సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఫోటోగ్రఫీని కనిపెట్టిన లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు యాస సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యంతో కొన్ని గంటలు శ్రమిస్తేనే అద్భుతమైన ఫోటో చేతికి వస్తుందని అన్నారు. తరాలు మారిన నేటి జ్ఞాపకాలను ఫోటోలో చూసుకోవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి ఎలాగందుల మహేష్, జిల్లా సలహాదారులు గజరాజు కాశినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్టెకోల రమేష్, మండల గౌరవ అధ్యక్షులు ఉగ్గే నరేష్, కార్యవర్గ సభ్యులు రంగ పరుశరాములు, వంగరి మహా ఋషి, కొండపల్లి సాంబా, నాగుల నరేష్, నాగరాజు, చిత్తర్ల అనిల్ గౌడ్, ఎస్.కె ముస్తఫా, వేముల నవీన్, చెరుకు శివాజీ, కోల సాయి అఖిల్, కట్టెకోల ప్రవీణ్, ఎలిమినేటి శ్రీకాంత్, ఒకే ప్రమోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ విగ్రహానికి బ్రాస్ కవచలు అందజేసిన శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి

**బీబీనగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొండమడుగు గ్రామంలో గల పెద్దమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహానికి బ్రాస్ కవచాలను గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వాకిటి శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి తన సొంత నిధులు లక్ష 15 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన కవచాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీలత చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అరిగే వెంకటేష్ ముదిరాజ్, పెంట బోయిన రాము ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు ఆరుముల్ల జహంగీర్, ఆరుముళ్ళ యాదగిరి తదితరులు ఉన్నారు.



## పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కారం అయ్యేలా చూడాలి

**రామన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త**

పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కారమయ్యేలా అన్ని విభాగాల అధికారులు న్యాయవాదులు సంబంధిత సిబ్బంది సమన్వయతో పని చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. సబిత సూచించారు. మంగళవారం లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించిన సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ లోకాదాలత్ ను విజయవంతం చేయడానికి ప్రజలకు అవగాహన కల్పించి, కేసులు సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. ఈ సమావేశంలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ,మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ,రామన్నపేట వలిగొండ అడ్డ గూడూరు పోలీస్స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, యుగేందర్, వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు

## షీ టీం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ. ఆగస్టు 19 ప్రభాతవార్త

అత్యవసర సహాయం కోసం మహిళలు యువతులు విద్యార్థినిలు షీ టీం పోలీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్ఐ నందిపాటి ప్రభాకర్ కోరారు. మంగళవారం పట్టణం లోని అభ్యాస్ పాఠశాల విద్యార్థుల కు షీ టీం సేవల గురించి అవగాహన కల్పించారు. మహిళలు విద్యార్థులు యువతులు ఇంటా బయటా ఆకతాయిల నుంచి వేధింపులు సామాజిక మధ్యమాల్లో బెదిరింపులు ఎదుర్కొన్నట్లైయేతే తక్షణమే 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అదే విదంగా ఆన్లైన్ ప్రాడ్స్ గేమ్స్ కి విద్యార్థులు యువత దూరంగా ఉండాలని కోరారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే



పడే శిక్షలతో పాటు డ్రగ్స్ మద్యం సేవించడం వల్ల కలిగే అనర్దాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు నిరంజన్ రెడ్డి. ఉపాధ్యాయులు. బీసీ జేఏసీ నాయకులు చేగొండి మురళి యాదవ్. హెచ్ జి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలి



మిర్యాలగూడ. ఆగస్టు 19 ప్రభాతవార్త

దేశంలో ఉన్న సంపద కొలగొట్టేందుకు కార్పొరేట్లు, ఓట్లను పాలకులు దోచుకుంటున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వీరికి ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయని దీని వల్ల విద్యా వైద్యం రాజకీయం కార్పొరేటీకరణ అయిపోయిందని ధ్వజమెత్తారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆయా రాష్ట్రాలలో అధికారం కోసం తప్పుడు మార్గాలలో అధికారాలను చేజిక్కించుకుంటుందని.అందులో భాగంగా బీహార్లో తమకు ఓటు వేయని 65 లక్షల ఓటర్ను తొలగించారని తెలిపారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ సమస్యలు ప్రభుత్వానికి కీలుబొమ్మగా మారిపోయాయని ఆరోపించారు. తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని. రాష్ట్రం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్షతను విడాలని కోరారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీరు ఉందని ఎడమ కాల్వ కు పూర్తి స్థాయిలో నీరు అందించాలనీ కోరారు. ఎడమ కాలువ ఆయకట్టులో రైతులు సాగునీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా ఎత్తిపోతలకు నీరు అందకపోవడంతో చివరి భూములకు సాగునీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల శాఖ మంత్రిగా జిల్లాకు చెందిన ఉత్తంకుమార్ రెడ్డి మంత్రిగా ఉన్నప్పటికీ చివరి భూములకు నీరందడం లేదని చెప్పారు. చివరి భూములకు నీరు అందే విధంగా ఎడమకాలకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్. నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్ చంద్ర, డా.మల్లు గౌతమ్ రెడ్డి, రవి నాయక్, శశిధర్ రెడ్డి, రేమిడల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, నాయకులు కరీం, నాగేశ్వర రావు నాయక్, రామారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ. ఆగస్టు 19 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మిర్యాలగూడ డిపో పరిధిలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులెదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని యస్సి, యస్టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ జోనల్ ప్రెసిడెంట్ అన్నిమళ్ళ నరసింహ కోరారు. ఈ మేరకు మంగళవారం మిర్యాలగూడ డిపో మేనేజర్ రామమోహన్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించి మాట్లాడారు. సర్కులర్ నెం. పీ3/167(7)/2024పీఓ(ఐ ఆర్) ప్రకారం యస్సీ,యస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారము కోసం గ్రీవెన్స్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి కడి యం రమేష్, డిపో అధ్యక్షులు దైద బాల, డిపో కార్యదర్శి డి.భాగ్యరాజు, సహాయ కార్యదర్శులు ఆర్.జాయ్ మెర్సి, బాలు నాయక్.తివారి కె.పి.సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం

త్రిపురారం. ప్రభాతవార్త



: మండలంలోని లోక్యతండ గ్రామానికి చెందిన నేణా వత్ వెంకటేశ్వర్లు మృతి పట్ల ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి మంగళవారం సంతాపం ప్రకటించారు.లోక్యా తండా తాజా మాజీ సర్పంచ్ ధనావత్ హనుమంతు నాయక్ బామ్మర్ది అయిన మృతుడు వెంకటేశ్వర్లు మిర్యాలగూడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా ట్రైకార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్ వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం ప్రకటించారు. వారి వెంట డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జ యరాం నాయక్, తాజా మాజీ సర్పంచ్ ధనావత్ సుశీల్ నాయక్, బారాస మండల యువజన విభాగం అధ్యక్షులు కాంతారావు, స్వామి నాయక్ తదితరులున్నారు.

## గణేష్ విగ్రహాలు తరలించే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

సూర్యాపేట, ఆగస్టు19, ప్రభాతవార్త:

ఎత్తైన గణేష్ విగ్రహం పెడుతున్నాము, ఉత్సాహం విషాదం కావొద్ద, అశ్రద్ధగా ఉండొద్దు, ఎత్తైన గణేష్ విగ్రహాలను వాహనాలలో తరలించే సమయంలో కరెంటు తీగలు గమనిస్తూ వెళ్ళాలి అని తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహ , ఒక ప్రకటనలో తెలిపారు. ఎత్తయిన గణేష్ విగ్రహాలను తరలించే సమయంలో కరెంటు తీగలు తగిలి ప్రమాదాలు సంభవించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. ఎవ్వరూ ప్రమాదాల బారిన పడవద్దు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవం సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఎత్తైన విగ్రహాలు తరలించే విషయాన్ని స్థానిక పోలీసులకు, ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియజేయాలని తద్వారా ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా యువత సమన్వయంగా ఉండాలని అతి విషయాలకు వెళ్లొద్దు అని గొడవలు పెట్టుకోవద్దు అని కోరారు.

## పాఠశాలలో తాగి పడేసిన మద్యం సీసాలు

మాడుగులపల్లి, ఆగస్టు 19ప్రభాతవార్త

రాత్రి సమయం లో, విద్యా బుద్ధులు నేర్చుకునే పాఠశాల ఆవరణంలో మద్యం సేవించి సీసాలను పాఠశాల ఆవరణం లోనే పడేస్తున్న ఘటన మండలంలోని గురప్ప గూడెం గ్రామంలో జరిగింది. పాఠశాల ఉపాధ్యాయుడు కేసాని శ్రీనివాస్ రావు తెలిపిన వివారాల ప్రకారం, గ్రామంలోని కొందరు వ్యక్తులే ఇలాంటి ఘటనలకు పాల్పడు తున్నట్లు తెలిపారు.పాఠశాల ముగిశాక గేటుకు తాళం వేసినా, గోడలు దూకి పాఠశాల ఆవరణంలో మద్యం సేవిస్తున్నట్లు, మూత్ర విసర్జన చేస్తున్నట్లు,విద్యార్థులు చదువుకునే పాఠశాలలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని, మరలా పునరావృతం కాకుండా చూడాలని,గ్రామ



పెద్దల దృష్టికి ,పంచాయతీ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినట్లు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## తక్షణమే కల్వర్ట్ నిర్మించి ప్రమాదాలు అరికట్టాలి

మిర్యాలగూడ ఆగస్టు 19 ప్రభాతవార్త

మిర్యాలగూడ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా మంగళవారం మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి, తక్కెళ్ళపాడు, తడకమళ్ళ, గ్రామాలలో సమస్యల అధ్యయన యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేస్తూ తడకమళ్ళ కు వెళ్లే దారిలో ముల్కలకాల్వ మేజర్ పై ఉన్న కల్వర్ట్ కూలిపోయి ప్రమాదకరంగా ఉందని గుర్తించామన్నారు. అధికారులు స్పందించి యుద్ద ప్రాతిపదికనా కల్వర్ట్ నిర్మించి సమస్యను పరిష్కరించాలని అధికారులను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రవినాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు చౌగాని వెంకన్న, నాగ్ హుస్సేన్, శాఖ కార్యదర్శి గుండు నాగయ్య, శంకర్,రాము, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

.మోతె, ఆగస్టు 20 ప్రభాత వార్త.



.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్స వ వేడుకలు మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఫోటోగ్రఫీ అభివృద్ధికి చేసిన సేవలను స్మరించారు.ఈ సందర్భంలో మండల అధ్యక్షుడు వేముల కృష్ణ మాట్లాడుతూ -"ఒక క్షణాన్ని మధురమైన జ్ఞాపకంగా నిలిపే శక్తి ఫోటోగ్రఫీ అని,ఎన్నో భావాలను ఒకే చిత్రంలో ప్రతిబింబించగలగడం ఫోటోగ్రఫీ గొప్పతనం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కాంపాటి మురళీధర్, ఉపాధ్యక్షుడు అర్వపల్లి శేఖర్, గౌరవ సలహాదారులు హనుమంతరావు, ఎలమంచి, ప్రసాద్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా శ్రీ మహాలక్ష్మి హోమము

నేరేడుచర్ల ఆగస్టు19 ప్రభాతవార్త నేరేడుచర్ల లోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ కోదండ రామాలయంలో శ్రావణమాసం సందర్భంగా మంగళవారం శ్రీ మహాలక్ష్మి ్మ హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాసిద్ధంగా వేదమంత్రాలతో వైభవంగా నిర్వహించారు. ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో మొదట ఆలయం ఆవరణలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం చేసి పూలమాలలతో తమలపాకులతో అలంకరించారు. అనంతరం ఆలయ మంటపం లో నవగ్రహ హోమము శ్రీ మహాలక్ష్మి ్మ హోమము శ్రీ మాన్య సూక్త హోమము మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అన్నప్రసాధ వితరణ చేశారు. అత్యధిక సంఖ్యలో భక్తులు హోమంలో పాల్గొని ఆలయంలోని మూల విరాట్ లను దర్శించుకున్నారుఈ పూజా కార్యక్రమాల్లో



ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, ఉప్పల కృపాకర్, యడవల్లి వెంకటరెడ్డి, పొనుగోటి జంగారావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, జెట్టి వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్ వెంకట్ రెడ్డి, కొణతం చిన్న లచ్చిరెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, దేవేందర్, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, కొణతం చిన్న సీతారాంరెడ్డి, పేర బోయిన వీరయ్య, తాటికొండ నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి,



కృష్ణారెడ్డి, భరత్, గేల్లీ లక్ష్మీ ్మనారాయణ, కందిబండ శ్రీనివాసరావు, కాంపెల్లినారాయణరెడ్డి, పులిజాల రంగనాయకమ్మ, కొణతం విజయలక్ష్మి ్మ, తడకమల్ల అరుణ, తాటికొండ పులమ్మ, పొనుగోటి శోభ, నిమ్మగడ్డ అన్నపూర్ణ, వేమూరి నాగవేణి, నాగులపాటి వనజ, మాశెట్టి విశాలక్ష్మి ్మ, చిత్తనూరి కళ్యాణి, తాటికొండ అనసూర్య, నక్క రమాదేవి తదితరులు పాల్గొన్నారు




# ఎరువుల దుకాణాల తనిఖీ

హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త : హుజూర్నగర్ పట్టణంలోని ఎరువుల దుకాణాలను మంగళవారం రెవె న్యూ, వ్యవసాయ పోలీస్ అధికారులు తనిఖీ చేశారు. పట్టణంలోని రామకృ ష్ణ ఆగ్రో ట్రేడర్స్, విజయ శ్రీనివాస ఫర్టి లైజర్స్, శ్రీ లక్ష్మి ్మ ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాలను డిప్యూటీ తహసిల్దార్ నాగేందర్, వ్యవ సాయ విస్తరణ అధి కారి ముస్తఫా, ఎస్సై బండి మోహన్ బాబు లు తనిఖీలు నిర్వహించి బి ఓ ఎస్ మిషన్ ద్వారా యూరియా నిల్వ లను పరిశీలించారు. అన్ని దుకాణా ల్లో ఎరువులు, యూరియాను ఎమ్మా ర్పీ ధరలకే విక్రయించాలని, యూరియా, ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే చర్యలు ఉంటాయని షాపుల యజమాను లకు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ శ్రీనివాస్ ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలి.

.... మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి నేరేడుచర్ల ఆగస్టు 19 ప్రభాతవార్త తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా వేయాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యాడ వెల్లి అశోక్ రెడ్డి కోరారు. ఆయన మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక లో భాగంగా 79 వ రోజు మంగళవారం 5వ వార్డులోని నేతాజీ నగర్, ఎన్ టి ఆర్ నగర్ నందు తడి చెత్త పొడి చెత్త మీద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, గృహంలో కంపోస్ట్



ఎరువు తయారు చేసుకోవడం గురించిడెంగ్యూ మలేరియాపై ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించాలనిప్రజలకు అవగాహన కల్పించారు. రహదారి వెంట వున్న పిచ్చి మొక్కలుతొలగించారు .నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు ఏర్పాటు చేయుటకు వీధి వ్యాపారు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్పీలు సర్వే నిర్వహించారు. నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు,ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

# ప్రసన్నాంజనేయునికి పంచామృత అభిషేకం

*హుజూర్‌నగర్ రూరల్,ఆగస్టు 19,ప్రభాతవార్త:*



బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవస్థానం లో మంగళవారం క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, ఆకుపూజ ఘనంగా నిర్వహించారు. అర్చకులు స్వామివారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం జరిపారు.ఈ కార్యక్రమన్ని బేతవోలు గ్రామానికి చెందిన మంత్రిప్రగడ లీలావతి పుట్టినరోజు సందర్భంగా మంత్రి ప్రగడ రమేష్, లీలావతి దంపతులు చేయించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్ కుమార్,కోల కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య,వేముల నరసింహారావు, పెనుబెల్లి హనుమంత రావు, మెరిగ కవిత,ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాస చార్యులు, రఘుమోహనా చార్యులు, సలిగంటి శివ, భవాని , యరగాని వీరస్వామి ,లక్ష్మి,యరగాని రామస్వామి గౌడ్ ,యరగాని గోపాలం,కొత్త ప్రవీణ్ కుమార్,సురభి సైదులు,వీరయ్య, చంద్రయ్య, చంద్రారెడ్డి, అనసూర్యమ్మ,కళావతి,మంగమ్మ, అనిత, సావిత్రమ్మ, అంజలి, పార్వతమ్మ,లక్ష్మి,, దుర్గమ్మ, ప్రవళిక, పాల్గొన్నారు.

# తండ్రి స్వీపర్...... కొడుకు డాక్టరేట్...

*గరిడేపల్లి, ఆగస్ట్ 19, ప్రభాతవార్త :*



మండలం కల్మలచెరువు గ్రామానికి చెందిన అమరారపు ప్రమోద్ కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది. హైద రాబా దులోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కల్మలచెరువు గ్రామానికి చెందిన అమరారపు ప్రమోద్ కుమార్ కు డాక్టరేట్ ను ప్రధానం చేశారు. గ్రామపంచాయతీ లో స్వీపర్ గా పని చేస్తున్న సైదులు తన కొడుకు ప్రమోద్ కుమార్ ను ఎంతో కష్టపడి ఉన్నత చదువులను చదివించారు. తండ్రి స్వీపర్ గా పనిచేస్తుండగా నేడు కుమారుడు ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పొందారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా డాక్టరేట్ దక్కిందని పలువురు ప్రమోద్ కుమార్ ను ప్రశంసించారు. ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్ గా పని చేస్తూ భార్య ముగ్గురు పిల్లలను సాదుకుంటూ రాత్రి సమయం, సెలవు రోజుల్లో కష్టపడి చదివి ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పొందిన అమరారపు ప్రమోద్ కుమార్ నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తారని గ్రామస్తులు పేర్కొన్నారు.

# తొలగించిన స్వీపర్ ఉద్యోగం ఇప్పించాలని కలెక్టర్ కు వినతి

*నేరేడుచర్ల ఆగస్టు 19 ప్రభాతవార్త*

నేరేడుచర్లమున్సిపాలిటీలో స్వీపర్ గాపని చేస్తున్న నన్ను సమాచారం లేకుండా తొలగించారని నా ఉద్యోగం నాకు ఇప్పించాలని మాచర్ల నాగమణి మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ కు వినతి పత్రం అందజేసింది. స్థానిక మున్సిపాలిటీలో తుమ్మలపల్లి సులోచన స్వీపర్ గా విదులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతిచెందగా ఆ ఉద్యోగాన్ని ఆమె పెద్ద కూతరు అయిన నాగమణికి ఇవ్వగా మూడు సంవత్సరాలు విదులు నిర్వహించింది. కుటుంబ పరిస్థితుల కారణంగా నాగమణి 4 మే2024న ఉద్యోగానికి సెలవు పెట్టి తిరిగి 4 నెలలు తరువాత మున్సిపల్ కార్యాలయానికి రాగ నిన్ను ఉద్యోగం నుంచి తొలగించామని, కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని మున్సిపల్ అదికారులు తెలిపారు. నాకు తెలియకుండా నా ఉద్యోగంను తొలగించారని ఈ విషయంపై తగు విచారణ జరిపించి నాకు ఉద్యోగాన్ని ఇప్పించాలని వినతి పత్రంలో కోరింది. మున్సిపల్ కమిషనర్ వివరణ....ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డిని వివరణ కోరగా నాగమణి గత ఆరు నెలలుగా విధులకు హాజరుకాలేదని, విధులకు హాజరుకాక పోవడంతో ఉద్యోగం నుండి తొలగించినట్లు తెలిపారు. సక్రమంగా విధులకు హాజరు కాకపోతే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులనుతొలగించవచ్చని తెలిపారు

# యూరియా కుత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

*హుజూర్‌నగర్ క్రైమ్,ఆగష్టు19,ప్రభాతవార్త:*



మండలంలో ని ఫర్టిలైజర్ డీలర్లు యూరియా కుత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకొనున్నట్లు ఎస్ఐ మోహన్‌బాబు హెచ్చరించారు. కలెక్టర్ ఆదేశాలతో మంగళవారం పోలీసు, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అదికారులు సంయుక్తంగా ఏరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పివోఎస్ మిషన్ లో యూరియా నిలువలు తనిఖీచేశారు.శ్రీ లక్ష్మీఫర్టీలైజర్స్, రామకృష్ణ ఫర్టీలైజర్స్, విజయ శ్రీనివాస ఫర్టీలైజర్స్ దుకాణాలు గోదాముల్లో తనిఖీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా బ్లాక్ చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డీలర్లు ఎరువులను ఎక్కువధరకు విక్రయించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ తనిఖీల్లో డిప్యూటీ తహసిల్దార్ నాగేందర్,ఆర్ఐ శ్రీనివాస్ ,అగ్రికల్చర్ ఎఈవోముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలి

*గరిడేపల్లి, ఆగస్ట్ 19, ప్రభాతవార్త :*

ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మండల సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళను మండలానికి ఒక గ్రామం కాకుండా అన్ని గ్రామాలకు ఇవ్వాలని ఆయన కోరారు. అర్హులైన అందరికీ ఇంటి స్థలముతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గరిడేపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ కు వారు ఈ విషయాన్ని తెలిపారు. ఇంటి స్థలం లేని నిరుపేదలు మండలంలో అనేకమంది ఉన్నారని, వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకునే అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలందరికీ ప్రభుత్వం వెంటనే నివాస స్థలాలను కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి వారికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం తహసిల్దార్ బండ కవితకు వారు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, కార్యవర్గ సభ్యులు పోకల ఆంజనేయులు, షేక్ నబీ సాహెబ్, పీర్ సాహెబ్, హిమాంబి, పీరాంబి తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురుకులంలో భోజనం పరిశీలన

**రాజాపేట,ఆగస్టు 19, ప్రభాతవార్త:**

రాజపేట మండల కేంద్రం లోని గురుకుల పాఠశాల, కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా యువ జన కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. గురు కుల పాఠశాలలోని భోజనాలు, వారి వసతి సదు పాయాల గురించి యువజన కాంగ్రెస్ నాయ కులు కళాశాల ప్రిన్సిపాల్ ని, అధ్యాపక బృందా న్ని అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠ శాలలో ఆరోగ్యవంతమైన సురక్షిత భోజనా న్ని అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలను సందర్శించు సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన సురక్షిత మైన భోజన సదుపాయాన్ని, సౌకర్యాలను పూర్తిస్థాయిలో కల్పించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జి ల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, ఆలేరు నియోజకవర్గ అధ్యక్షులు మంగకిరణ్, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్, రాజపేట మండల అధ్యక్షుడు బల్ల మహేష్, రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్ గౌడ్, కిసాన్సల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, రాజపేట మండలం నాయకులు ఎన్ఎస్ఐ మండల పార్టీ అధ్యక్షులు శ్రీను, రవీందర్ నాయక్, గణేష్, కిరణ్, లక్ష్మణ్, రాజపేట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచముఖి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్సవం

**తుర్కపల్లి,ఆగస్టు 19, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ రామాలయం పక్కన పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనోత్స వం నిర్వహిస్తున్న ట్లు విగ్రహ దాత కోల సుగుణమ్మ ఆంజనేయులు తెలిపా రు.బుధవారం వరుణనయానం,కలశస్థాపన ,అఖండదీపారాధన, గణపతి పూజ, పుణ్యా హవాచనం, రుత్విక్ వరణము, సర్వతోభద్ర మండలం,వాస్తు మండలం, మాతృకో మండ ల స్థావనం, అగ్ని ప్రతిష్ట, జలాధివాసం, షోడషా వచార పూజ, హారతి, ఆంజనేయ స్వామి విగ్రహం గ్రామం లో ఊరేగింపు సాయంకాల పూజ ఆవనం, షయ్యాదివాసం ,గురువారం రోజున సాపిత దేవత హవనం ,మూల మంత్ర జపం ,కుంభాభిషేకం, గర్త సంస్కారం , యంత్ర ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ, శ్రీ పాండురంగ ఆశ్రమ నిర్వాహకులు పాల్గొంటు న్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# రైతులు నానో ద్రవరూప యూరియా ను ఉపయోగించాలి

**మోటకొండూర్ ,ఆగస్టు 19 ,ప్రభాతవార్త:**



నానో ద్రవరూప యూరియా, డి ఏ పి వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు రైతులు సాధించ వచ్చని మండలం పరిధిలోని మాటూరు గ్రామంలో యాదగిరి గుట్ట వ్యవసాయ సంచాలకులు శాంతి నిర్మల, మండ ల వ్యవసాయ అధికారిని రమాదేవి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నానో యూరియా మొక్కలలో పచ్చదనం, చురుకైన పెరుగుదల, పంట అభివృద్ధికి దోహదపడుతుందని తెలియ జేశారు. యూరియా బస్తా ధర 266 50, ఉండగా నానో యూరియా 500 మిల్లి మీటర్ల బాటిల్ 225 రూపాయలకు లభిస్తుంది, డి ఏ పి బస్తా 1400 రూపాయలు ఉంటే నానో లీటర్ బాటిల్ 600 రూపాయలకు లభిస్తుందని తెలిపారు ఇలా అన్ని రకాల మిశ్రమ నానో ఎరువులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు ఎరువులను నేలపై చల్లితే 30 శాతం వరకు మొక్కలకు తీసుకుంటాయని 70శాతం వృధాగా పోతుందని అదే నానో ఎరువులను పిచికారి చేస్తే 90 శాతం వరకు పైరు తీసుకుం టుందని రైతులకు అవగాహన కల్పించారు , దీనిలో రైతులకు ఖర్చు తగ్గడమే గాక పంటలకు సరియైన పోషకాలు అందుతాయని అన్నారు క్షేత్రస్థాయిలో నానో యూరియా వాడటం వల్ల నేల భూసారం కాలుష్యం కాకుండా ఉంటుంది వాతావరణ కాలుష్యం కాకుండా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ లు సంధ్య, శివాని, సురేష్, వెంకటేష్ ,రైతులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి మల్లారెడ్డి, పేరబోయిన సిద్ధులు, పేరబోయిన ఐలయ్య, జల్తారు రాజు, వాకిటి మాధవరెడ్డి, వాకిటి సిద్ధిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**ఆలేరు ఆగస్టు 19 ప్రభాతవార్త:**



సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పి ఆర్ టీ యు ఆలేరు మండల అధ్యక్షులు మాధవి జోసఫ్ అన్నారు. మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం ఉన్నత పాఠశాల లో సీపీస్ విధానాన్ని రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినాన్ని పాటిస్తూ హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద మహాధర్నాకు విజయవంతం చేయాలని కోరుతూ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సెప్టెంబర్ 1న తలపెట్టిన మహాధర్నాను వేలాదిగా ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ప్రధానకార్యదర్శి గడసంతల మధుసూదన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి నా రెడ్డి దేశమంతా రెడ్డి, చామల శ్రీధర్, సత్యవతి, లక్ష్మణ్, రవీందర్, నాగేశ్వరరావు, సుకన్య, పారిజాత, శ్వేత బిందు, గంగమ్మ, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29 నుండి మండల స్థాయి క్రీడోత్సవాలు

ఎంఈఓ చందా రమేష్

**రాజాపేట ,ఆగస్టు 19, ప్రభాతవార్త:**



ఈనెల 29వ తేదీ నుండి మూడు రోజులపాటు 69వ, పాఠశాల క్రీడా సమాఖ్య రాజాపేట మండల స్థాయి క్రీడా పోటీలు జరుగుతాయని ఎంఈఓ చందా రమేష్ తెలిపారు.మంగళవారం రాజాపేట ఎంఆర్సి భవనంలో రాజాపేట మండల విద్యాశాఖాధికారి చందా రమేష్ అధ్యక్షతన మండల వ్యాయామ విద్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణ, బాధ్యతలు షెడ్యూల్‌ను ఖరారు చేసి వెల్లడించారు. ఆగస్టు 29న అండర్-14,అండర్-17 బాలికల కబడ్డి,ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీలు, ఆగస్టు 30 తేదీ అండర్-14 , అండర్-17 బాలుర కబడ్డి, ఖో ఖో, వాలీ బాల్ ఆటల పోటీలు, సెప్టెంబర్ 1న, అండర్-14 , అండర్-17 బాల,బాలికల అథ్లెటిక్స్ పోటీలు జరుగుతాయని వివరించారు. అండర్-14 విద్యార్థులు 1 జనవరి 2012 తర్వాత జన్మించిన వారు ఉండాలని, అండర్-17 వారు 1 జనవరి 2009 తర్వాత జన్మించిన వారుండాలన్నారు. రాజపేట గురుకుల పాఠశాల మైదానంలో క్రీడలు జరుగుతాయని, సంబంధిత మండల పాఠశాలల వ్యాయామవిద్య ఉపాధ్యాయులు, యాక్టివ్ టీచర్లు ఆగస్టు 27వ, తేదీ సాయంత్రం 5:00 లోపు పార్టిసిపేషన్ వివరాలు మండల ఇన్‌ఛార్జి పిడి మధుకి 9848584735 పంపించాలని ఎంఈఓ చందా రమేష్ కోరారు. ఆగస్టు 28న డ్రా తీయబడతుందని, క్రీడల్లో పాల్గొనే ప్రతి విద్యార్థి దగ్గర ప్రధానోపాధ్యాయులు సర్టిపై చేసిన బోనఫైడ్ సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాయామ ఉపాధ్యాయులు నాతి కృష్ణమూర్తి, సంపత్, వరలక్ష్మి, ప్రభ, వెంకటేశ్వర్లు, ఆశా బేగం, శిరీష, శృతి తదితరులు పాల్గొన్నారు.




# ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు అందుకున్న బామండ్ల రాజు

**రాజాపేట ,ఆగస్టు 19, ప్రభాతవార్త:**



ఉస్మానియా యూనివర్సిటీ 84వ, స్నాతకోత్స వంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ జి.నారాయణన్ చేతుల మీదుగా మంగళవారం రాజాపేట గురుకు ల అధ్యాపకుడు బామండ్ల రాజు అవార్డు అందుకున్నారు. ప్రతిభకు పేదరి కం అడ్డు కాదని, కృషి,పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధి. రోహించవచ్చుని రాజు నిరూపించాడు. అధ్యాపకులు బామండ్ల రాజుకు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ రావడంతో తల్లిదండ్రులు, బంధుమిత్రులు, సహోపాధ్యాయులు, రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. బామండ్ల రాజు అవార్డు ఆదర్శనీయమన్నారు.

# లబ్ధిదారులందరూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

**తుర్కపల్లి ,ఆగస్టు 19 ప్రభాతవార్త:**



లబ్ధిదారులందరూ ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని హౌసింగ్ పీడీ విజయ్ సింగ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 141 మంది లబ్ధిదారులకు 90 మంది ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించినట్లు తెలిపారు. మిగతా 51 మంది లబ్ధిదారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ శ్రీరాములు, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్,వాసాలమర్రి పంచాయతీ కార్యదర్శి ఒగ్గు మధు, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, బాలరాజు, కొండయ్య, జ్యోతి, పద్మజా, అల్తాఫ్, కరోబార్ పలుగుల ప్రశాంతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సేంద్రియ వ్యవసాయ రైతు పొలాన్ని సందర్శించిన వ్యవసాయ అధికారులు

**రాజాపేట,ఆగస్టు 19, ప్రభాతవార్త:**

రాజాపేటకు చెందిన సేంద్రియ రైతు ఠాకూర్ స్వరన్ పాల్ సింగ్ యొక్క ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారిణి పద్మజ బృందం సందర్శించారు. పూర్తి సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న వివిధ రకాల పంటల చూసి, రైతు ద్వారా వివరాలు అడిగి తెలుసుకొని ,సంతోషం వ్యక్తం చేశారు. ఏవో వెంట మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినీత ,భవ్యత తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులనుకఠినంగా శిక్షించాలి

*తుంగతుర్తి. ఆగస్టు 19. ప్రభాతవా*

పట్టణ కేంద్రం లో భారత స్వాతంత్రోద్యమ రథ సారథి.. జాతిపిత. అహింసావాది.. మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షి ంచాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రం లోని గాంధీ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం లో బండారు దయాకర్. తల్లాడ కేదారి. ఒరుగంటి శ్రీనివాస్. ఒరుగంటి అశోక్. గుండా శ్రీనివాస్. గుమ్మడివెల్లి



శ్రీనివాస్. మాశెట్టి వెంకన్న. బుద్ధా వీరయ్య. ఒరుగంటి సుభాష్. తోట సత్యనారాయణ. తల్లాడ బిక్షం. తల్లాడ శ్రీహరి. తల్లాడ శ్రీనివాస్. తాళ్లపల్లి సోమన్న గోపారపు సత్యనారాయణ.. ఐరుకుల్ల రాజు. తల్లాడ నారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ గుండగాని రాములు గౌడ్ పాల్గొని సంఘీభావం తెలియ చేశారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ

*.పెన్ పహాడ్, ఆగస్ట్ 19( ప్రభాత వార్త )*

పోలీస్ స్టేషన్ తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పి నరసింహ పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడం జరిగినది. పోలీసు స్టేషన్ నందు ముందుగా సిబ్బంది కవాతు, సిబ్బందిలో సమన్వయం ను పరిశీలించారు, స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఎస్పి నరసింహ,డీస్పీ ప్రసన్న కుమార్, సీఐ రాజశేఖర్, స్టేషన్ ఎస్సై గోపికృష్ణ, స్టేషన్ సిబ్బంది స్వాగతం తెలిపినారు. సిబ్బంది పరికరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు, క్రమశిక్షణతో పని చేయాలి స్నేహపూర్వక గా పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల అభిమానం పొందాలి అని సూచించారు. అనంతరం స్టేషన్ రికార్డ్స్, పరిసరాలు పరిశీలించి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ మ్యాప్ ను, గ్రామాల హద్దులను, కేసు రికార్డ్స్ ను, కోర్టు వ్యవహారాలు, రిసెప్షన్, కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు పరిశీలించారు. ఎన్ఫోర్స్మెంట్ గురించి సమీక్షి ంచారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని పని చేయాలి రౌడి షీటర్స్, సస్పెక్ట్ పై, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచాలి అన్నారు. స్టేషన్ పరిధిలో గ్రామాలు, కాలనీలు, పట్టణాల్లో పెట్రోలింగ్, తనిఖీలు నిరంతరంగా చేయాలని ఆదేశించారు. పెండింగ్ ఉండకుండా



ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలి, మహిళా కేసుల్లో ప్రణాళిక ప్రకారం పని చేయాలి. ప్రతి విషయమును రికార్డ్ లో నమోదు పరచాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మర్యాద పూర్వకముగా చూసి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు క్షుణ్ణంగా చేయాలి, కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలి అన్నారు. సామాజిక కార్యక్రమాలు, అక్రమరవాణా, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల నివారణ, బాలకార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఏర్పాటు మొదలగు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐరాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, శ్రీ. గోపి కృష్ణ, పిసిఆర్బి ఎస్సై యాకూబ్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, ఎస్బి సీసీ సందీప్ ఉన్నారు.

## గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు అత్యవసర నిధులను కేటాయించాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:*

గ్రామపంచాయతీలకు మున్సిపాలిటీలకు అత్యవసర నిధులు కేటాయించాలని ఈ నెల 21న జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ వద్ద విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన, ఎక్కడికక్కడ మురుగునీరు పేరుకొని పోయి, చెత్తాచెదారం చేరి, దుర్గంధపు వాసనలు వస్తున్నాయని, వీటి వలన దోమలు ఈగలు విస్తారంగా వ్యాపించి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. గ్రామ పంచాయతీలలో మునిసిపాలిటీలలో తగినన్ని నిధులు లేనందువలన వారు డ్రైనేజీ కార్యక్రమాలను చేపట్టలేక పోతున్నారని, అందువలన ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. గ్రామాలలో మునిసిపాలిటీలలో డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయటానికి అత్యవసర నిధులు కేటాయించి అత్యవసరంగా పునర్నిర్మాణ చర్యలు చేపట్టాలని, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ దోమల మందులు స్ప్రే చేయాలని, అన్ని ప్రదేశాలలో పేరుకుపోయిన





చెత్తాచెదారాలను వెంటనే తొలగించుటకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. వీటి అమలు కోసం ఈనెల 21వ తేదీన అన్ని మండల కేంద్రాలలో ఎంపిడిఓ కార్యాలయాల ముందు, మున్సిపాలిటీ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని ప్రజలకు,ప్రజాస్వామిక వాదులకు, అన్ని వర్గాల ప్రజలకు సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ నుండి విజ్ఞప్తి చేసినారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న,పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నరసయ్య, పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్.కె గులాంబాయ్, సూరం రేణుక, పుప్పాల అంజయ్య, ఉత్తరాది మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి మండలంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

*.తిరుమలగిరి ఆగస్టు 19 ప్రభాతవార్త*

186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలో పూలే చౌరస్తా వద్ద కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఫోటో వీడియో అసోసియేషన్ ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి మాట్లాడుతూ ఫోటో అంటే కేవలం బొమ్మ కాదని వంద మాటల భావాలను ఒక ఫోటో వ్యక్తపరుస్తుందని గతించిన చరిత్రకు ఆధారమని ఫోటో యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ను ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులందరూ శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలం లోని ఫోటో గ్రాఫర్ లని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ మండల అధ్యక్షుడు సుంకరి సుధీర్,ప్రధాన కార్యదర్శిదామెర రమేష్,కోశాధికారి సాయి,వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము భాస్కర్,సీనియర్ ఫోటోగ్రాఫర్లు కిష్టు నాయక్,శంకర్,కళాశ్రీ ప్రవీణ్, శ్రీను,గంగాధర్, పరుశురాం,వెంకట్, అర్జున్, సురేష్,సందీప్, నరేష్, జియా, రమేష్,మహేష్, ఉదయ్,లయిన్స్ క్లబ్ అధ్యక్షుడు డా గుండాల ము రళీధర్,వ్ ద్మారెడ్డి,శ్రీ నివాస్,వ ఖరళి,వెంకటేశ్వర్లు,రమేష్,సుందర్,గిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.







## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త*



:సూర్యాపేట: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రహ్మాండ్లపల్లి కళ్యాణ మండపంలో మంగళవారం టి యు జేఏసీ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో కేసులకు, పోలీసు తూటాలకు భయపడకుండా రాష్ట్రం ఏర్పాటు సాధన ధ్యేయంగా ఉద్యమంలో పాల్గొన్నామని గుర్తు చేశారు.టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రన్న ప్రసాద్, క్రిస్టఫర్, బి, లావణ్య, వైస్ ప్రెసిడెంట్ లు అంజలి కుమారి, హరి ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ తుల్జా రెడ్డి, సలహాదారులు శంకర్ రావు, తెలంగాణ సినిమా వేదిక రాష్ట్ర అధ్యక్షులు లారా, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యూసుఫ్, రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కపాక కృష్ణ,రాష్ట్ర కార్యదర్శి జటంగి సౌనయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి మేడబోయిన గంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిగుజ్జు రామచంద్రయ్య, టియు జేఏసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గోనె విజయ, ఖమ్మం పాటి లక్ష్మమ్మ, తెలంగాణ ఉద్యమకారుల మహిళా వేదిక జిల్లా అధ్యక్షురాలు తండు దేవిక, జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల ఉమా, పట్టణ అధ్యక్షురాలు బంటు ఎల్లమ్మ, ప్రధాన కార్యదర్శి సుజాత, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె సయ్యద్, చిత్తలూరి లింగయ్య, దుబ్బ రమేష్, 1969 తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ, తన్నీరు వాసుదేవ్, బుద్ధ సత్యనారాయణ, చామకూరి నరసయ్య, అబ్దుల్ కరీం, మాదా శ్రీనివాసరావు, ఓగిరాల సుజి, రాములన్న, జి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ మంగళ గౌరీ దేవి వ్రతం

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రావణమాసం చివరి మంగళవారం సందర్భంగా మంగళ గౌరీ దేవి వ్రతం ను దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ గౌరీదేవి చిత్రపటమును ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి మంగళ వారం కావడం తో మహిళలు పెద్ద ఎత్తున మంగళ గౌరీ దేవి వ్రతాన్ని వీక్షి ంచారు. తదుపరి ఒకరికి నొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, దేవాలయ అర్చకులు అశోక్ మిశ్రా, కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ భక్తులు పులిగిల్ల మంగ, యామ ఉమారాణి, ఒరుగంటి కనక రత్నం, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

## ఉస్మానియా డాక్టరేట్ సాధించిన మల్కాపురం ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భావన

*చౌటుప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేసునతన్న అనలూరి భావన ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మంగళవారం నిర్వహించిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో శాస్త్రవేత్త డా॥వి.నారాయణ, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ ప్రొ॥ఎం.కుమార్‌ల చేతుల మీదుగా భావన డాక్టరేట్ పట్టాను స్వీకరించారు. భావన హైద్రాబాద్‌లోని ప్రభుత్వ కళాశాలలో బీపీఈడి, ఉస్మానియాలో ఎంపీఈడి పూర్తి చేసి 2000సం.రంలో వ్యాయమ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగంలో చేరారు. ఉద్యోగ జీవితంలో ఇప్పటి వరకు 50 మందికి పైగా ఉన్నత పాఠశాల విద్యార్థులను జాతీయ స్థాయి, మరో వంద మంది విద్యార్థులను రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దారు. భానవ సైతం జాతీయ, అంతర్జాతీయ స్థాయి సెమినార్‌లో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. దండుల్కాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తూనే విద్యార్థులపై ఆటలు ఎలాంటి ప్రభావాన్ని చూపిస్తాయి అనే



అంశంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్ లక్ష్మీకాంత్ రాథోడ్ మార్గదర్శకత్వంలో పరిశోధన పనరతం సమర్పించి డాక్టరేట్ సాధించారు. కాగా గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ క్రీడాకారిణీగా పురస్కారాన్ని అందుకున్నారు. పిహెచ్‌డి సాధించినందుకు సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. తాను చిన్నతనం నుంచి క్రీడల్లో ఆసక్తి చూపించేదానని, వేల మంది విద్యార్థులకు క్రీడల్లో శిక్షణను ఇచ్చామన్నారు. విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. తన భర్త నారాయణ సహకారం, ప్రోత్సాహంతో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మత్తు పదార్థాల రహిత సమాజంగా తీర్చిదిద్దుదాం

*చౌటుప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లాను మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందామని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ విష్ణుమూర్తి పిలుపునిచ్చారు. మండలంలోని దివీస్ ల్యాబోరేటరీస్‌లో మంగళవారం మత్తు పదార్థాల వినియోగం, అనర్థాలపై పరిశ్రమ ఉద్యోగులు, సిబ్బందికి మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మదక ద్రవ్యాలు, గ్రడ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. వీటిని వాడిన కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయన్నారు. మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల అనేక




అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ ఈ సందర్భంగా సామూహికంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో దివీస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్‌రావు, లైజన్ ఆఫీసర్ బి.కిషోర్‌కుమార్, కె.శివప్రసాద్, ఎక్సైజ్ సిఐ బాలాజీ నాయక్, ఎస్ఐ శంకర్, దివీస్ ప్రతినిధులు బి.గోపి, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## పరిశ్రమల్లో సబ్సీడి యూరియాను అక్రమంగా నిల్వ చేస్తే కఠిన చర్యలు

*చౌటుప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త*

వ్యవసాయ సాగుకు ఉపయోగించే సబ్సీడి యూరియాను పరిశ్రమల్లో నిబంధనలకు విరుద్ధంగా వాడితే కఠిన చర్యలు తప్పవని జాయింట్ యాక్షన్ టీం ప్రతినిధులు హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవసాయ శాఖ, పోలీసు, పరిశ్రమల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మా అగ్రిసైన్స్, భారత్ పెస్టకెమ్, ఎస్.అగ్రికేర్ పురుగుల మందులు, ఎరువుల తయారీ పరిశ్రమల్లో, పటిదార్ ఇండస్ట్రీస్‌లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. యూరియా నిల్వలపై ఆరా తీశారు. ఎక్కడైనా అక్రమంగా నిల్వ చేశారా అన్న కోణంలో తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా యూరియాను నిల్వ చేస్తే లైసెన్సులను రద్దు



చేస్తామని హెచ్చరించారు. వ్యవసాయానికి ఉపయోగించే సడ్సీడి యూరియా అవసరాల మేరకు అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ టీం ప్రతినిధులు ఎస్ఐ బి.అజయ్‌భార్గవ్, వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, జిల్లా వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారి రాజేష్ చైతన్య, పరిశ్రమల అధికారి చంద్రకాంత్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గులాబి రంగు పురుల నివారణపై అవగాహన




*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో పత్తి రైతులకు గులాబి రంగు పురుగుల నివారణపై మంగళవారం ఎల్‌డిసి, కెవైఆర్‌డి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్‌డిసి ప్రతినిధి అఖిలేష్, కల్పిష్, ఎడిఎ వెంకటేశ్వర్లు, ఎఓ వర్షితరెడ్డి, కెవికె ప్రొగ్రాం కో-ఆర్డినేటర్ అనిల్‌కుమార్‌లు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుజ్జ సింగిల్‌విండో చైర్మన్ దోడ యాదిరెడ్డి, మాదవరెడ్డి, ఎఈఓలు కె.రవితేజ, బి.శివకుమార్, ఎస్.నవ్య, సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేష్‌కు ఫోటోగ్రఫీ స్థాయి కాంపిటేషన్ అవార్డు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త*




ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైద్రాబాద్‌లో నిర్వహించిన 186వ ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ వేడుకల సందర్భంగా సంస్థాన్‌నారాయణపురంకు చెందిన మాదగోనఇ వెంకటేష్‌గౌడ్(తేజ) ఉత్తమ అవార్డును స్వీకరించారు. గ్రీన్‌పార్కు హోటల్‌లో నిర్వహించిన వేడుకల్లో 2025 ఫోటోగ్రఫీ రాష్ట్ర స్థాయి కాంపిటేషన్‌లో 744 ఫోటోలు పోటీ పడ్డాయి. చేయూత పెన్షన్ పథకం కేటగిరిలో తీసిన ఫోటో ఎంపికైంది. దీని కోసం రూ.5000 క్యాష్ అవార్డును ను మాదగోని వెంకటేష్‌గౌడ్(తేజ) రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఐ అండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ ప్రియాంకల చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు.




## ఘనంగా ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆద్వర్యంలో మంగళవారం 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళ అర్పించారు. కేక్ కట్ చేసి పట్టణంలో ర్యాలీ తీశారు. వేడుకల్లో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఫోటో గ్రాఫర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి గంగాపురం కాటం రాజు, మండల అధ్యక్షులు తూర్పునూరి సాయిలు, ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి, ప్రతినిధులు రోషనగారి రాఘవేంద్ర, చింతల గణేష్, మెట్టు రామచంద్రారెడ్డి, భరత మధు, కందగట్ల కృష్ణ, బీమనపల్లి బలరాం, నల్లంకి మహేష్, ఎస్ఆర్ రవి, కత్తుల రవి, వరికుప్పల మహేష్, దోర్నాల వాసుదేవ్, వనం రాజేష్, పగిళ్ల మహేష్, నాని, నవీన్, శివచారి, కృష్ణ, బొడిగె ప్రభాకర్, సంతోష్, నిఖిల్‌చారి తదితరులున్నారు.

## లింగాకర్షక బుట్టల వినియోగంపై రైతులకు అవగాహణ

*చౌటుప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామ క్లస్టర్‌లోని కుంట్లగూడెం రైతు వేధికలో ఎల్‌డిసి, కెవైఆర్‌డి సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం లింగాకర్షక బుట్టలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగాకర్షక బుట్టల పనితీరును రైతుకలు వివరించారు. గులాబి రంగు మగ రెక్కల పురుగులను ఆకర్శించడానికి ఈ బుట్టలను వాడతారని, ఈ బుట్టలను ఎకరానికి వాడతారని, నివారణ కోసం 10 బుట్టలను వాడతారన్నారు. వరుసగా మూడు రోజుల పాటు రోజుకు 7 పురుగుల కంటే ఎక్కువ మగ రెక్కల పురుగులు పడినట్లైతే పురుగుల ఉత్పత్తి ఎక్కువగా ఉన్నాయని, తక్కువ పడితే ఎలాంటి పిచికారీలు వాడనవసం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ బి.వెంకటేశ్వర్‌రావు, ఏరువాక శాస్త్రవేత్త కె.అనిల్, మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, ఎల్‌డిసి సంస్థ ప్రతినిధి అఖిలేష్, కెవైఆర్‌డి ప్రతినిధి మధుసూదన్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎఎంసి డైరెక్టర్ చప్పిడి సంజీవరెడ్డి, ఎఈఓలు శంకరయ్య, సౌమ్యశ్రీ, సోని, క్లస్టర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విరివిగా మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని అరికట్టాలి

*చౌటుప్పల్, ఆగస్టు 19 ప్రభాతవార్త*

వాతావరణ కాలుష్యాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం స్థానిక 12,13,14,15వ వార్డుల్లో ఇంటికి వెళ్లి ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మొక్కలను నాటడంతో పాటు దాన్ని సంరక్షించాల్సిన బాధ్యత సైతం తీసుకున్నపునపడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ వార్డు కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్, మేనేజర్ అంజయ్య, వార్డు ఆఫీసర్లు ధనమ్మ, పవన్‌కుమార్, ఎన్.కుమార్, బిల్ కలెక్టర్ హరీష్, మల్లికార్జున్, టిఎంసి కవిత, పర్యావరణ ఇంజనీర్ రేణుకుమార్, ఆర్‌పిలు, జవాన్లు నర్సింహా, అంజయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా మదూరి బ్రహ్మాచారికి మొదటి బహుమతి

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఫోటో గ్రాఫర్ గా సూర్యాపేట ఆంధ్రప్రభ ఫోటో గ్రాఫర్ మదూరి బ్రహ్మచారి రాష్టంలో మొదటి బహుమతి అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పౌర సంబంధాల శాఖ హైద్రాబాద్ వారు ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన నాల్గవ కేటగిరీ రాజీవ్ యువ వికాసం విభాగంలో రాష్టంలో మొదటి బహుమతిని సాధించటంతో మంగళవారం హైద్రాబాద్ గ్రీన్ పార్కు హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంకల చేతుల మీదుగా నగదు



పురస్కారంతో పాటు శాలువ, షీల్డ్, ప్రసంసా పత్రంతో ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా ఆయనకు జర్నలిస్టులు ఫోటోగ్రాఫర్లు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

*.మోతె ఆగస్టు 20 ప్రభాత వార్త..*



.బహుజన చక్రవర్తి, బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు బొడ్డు సాలయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కంఠమహేశ్వర స్వామి కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలలో భాగంగా చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులు అర్పించారు. పాపన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని బహుజనులు పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండు విజయ రామారావు గౌడ్, ఐతబోయిన వెంకన్న, వేలుగు వీరన్న,బొడ్డు రామచంద్రు, బి. వీరారెడ్డి , బి. లింగారెడ్డి, పూర్ణాచారి, గోవిందయ్య, అంజి, సతీష్, బి. వెంకటరెడ్డి ,లింగయ్య, పాపయ్య తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

*. తిరుమలగిరి ఆగస్టు 19 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండల పరిధిలో తొండ గ్రామం లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అంగన్వాడి భవనంలోకి వర్షపునీరు ఇళ్లల్లోకి రావడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని తొండ గ్రామంలో వరద బాధిత కుటుంబ సభ్యులతో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పరామర్శించి బాధిత కుటుంబాలతో మాట్లాడారు అనంతరం సంబందింత అధికారులతో మాట్లాడి బాధితులకు అండగా నిలబడి వారి ఇబ్బందులను తొలగించాలని త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు

## జాన్పహాడ్,గ్రామపంచాయతీ కార్యదర్శి విధుల నుండి సస్పెండ్

**. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .**

*సూర్యాపేట, ఆగస్టు 19,*

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసినందుకుగాను ,పాలకీడు మండలం, జాన్ పహాడ్ గ్రేడ్ 4 గ్రామపంచాయతీ కార్యదర్శి ఇ. వెంకయ్యను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేస్తూ ,జాన్ పహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇ. వెంకయ్య గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని , రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేసి విధులపట్ల నిరక్ష ్యల్లి వహించినందుకుగాను,జాన్ పహాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇ. వెంకయ్యను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. క్రమశిక్షణ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు వెంకయ్య సస్పెన్షన్ లో కొనసాగుతారని, సస్పెన్షన్ సమయంలో ఎట్టి పరిస్థితులలో జాన్ పహాడ్ ను వదిలి వెళ్ళకూడదని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. కాగా జాన్ పహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఇ. అంజయ్య మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి లంచం డిమాండ్ చేస్తున్నట్లు వివిధ దినపత్రికలలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి రాగా, ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారి ద్వారా సమగ్ర విచారణ కు కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరు డబ్బులు డిమాండ్ చేసినా, లంచం తీసుకున్నా, నిరక్ష ్యల్లి వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అలాంటి వారిని విధుల నుండి సస్పెండ్ చేయడమే కాకుండా, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## గ్రోమోర్ ఎరువుల గోదాము ను తనిఖీ చేసిన తాసిల్దార్

*తిరుమలగిరి ఆగస్టు 19 ప్రభాతవార్త*



సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి పట్టణం లోని మన గ్రోమోర్ ఎరువుల గోదాము ను ఎంపీడీఓ లాజర్, ఏ ఇ ఓ వెంకటరెడ్డి, గిరదావర్ జార్జ్ రెడ్డి ల తో కలిసి తహసీల్దార్ భాశెట్టి హరిప్రసాద్ తనిఖీ చేశారు, ఇట్టి గోదాములో ప్రస్తుతం 348 బస్తాలు యూరియా అందుబాటులో వుంది, బ్లాక్ మార్కెట్ గాని ఎక్కువ ధరకు అమ్మిన లేదా గుళికలు కొంటె ఇస్తాము అని రైతు లను ఇబ్బంది పెట్టినచో కఠిన చర్యలు తీసుబడు నని ఆయన హెచ్చరించారు.

## 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంజండా ఆవిష్కరణ

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



పట్టణంలోని శ్రీ లక్ష్మీ ్మ దుర్గ ఫోటో స్టూడియో వద్ద జరిగిన 186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా సూర్యాపేట పట్టణ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ హాజరై ఫోటోగ్రఫీ జండా ఆవిష్కరణ చేశారు వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లందరూ ఐక్యమత్యంగా ఉండాలని అసోసియేషన్ సంఘటితంగా ముందుకు పోవాలని ఫోటోగ్రాఫర్లకు ఎలాంటి సమస్య వచ్చినా సంఘం ద్వారా పరిష్కరించుకోవాలని 1000 మాటల కన్నా ఒక ఫోటో మిన్న చరిత్రను చూపించేది ఫోటో, కాలగర్భంలో కలిసిపోతున్న చరిత్రను చూపించే సజీవ సాక్ష ్యము ఫోటో, ఇలాంటి ఫోటోగ్రఫీ రాను రాను ఈ సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత చాలా వృత్తిలో రాణించలేకపోతున్నారు ఫోటోగ్రఫీ రంగంలో ఉన్నవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అర్హులైన ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీ లోన్స్ అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని రాత్రనకా పగలనకా ఫోటోగ్రఫీ కార్యక్రమంలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లకు స్పెషల్ డ్రైవ్ గా ఫోటో గ్రాఫర్ల కుటుంబాలకి ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం అందించాలని ఫోటోగ్రఫీ భవనం కట్టించాలని ఆయన అన్నారు, అనంతరం కాసర బాధ రోడ్డులో అపూర్వ బాదిరుల స్కూల్లో పిల్లలకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొక్కుల శేఖర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కూకుట్ల శంకర్, కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదనాచారి, సీనియర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ మల్లికార్జున్, సిద్ది శ్రీకాంత్, సాయి రెడ్డి, కొచ్చర్ల రవి,నజీర్ పాషా, దాసరి దుర్గారావు, ఆర్ఆర్ ల్యాబ్ శేఖర్, రాము, పాషా మిక్సింగ్, జానీ, వెలుగు శ్రీనివాస్, ఓంకార్ రెడ్డి, రెడ్డి మిక్సింగ్ , మధు మీడియా, గంగరాజు, ఉపేందర్, నాగార్జున, సురేష్, భరత్, మధు, ప్రభు, మోహన్ ,సంపత్,అశోక్, నరేష్ , రాము, రాజు ,వీరబాబు రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థినికి ఆర్ బి ఎస్ కే డాక్టర్ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలి

*సూర్యాపేట, ఆగస్టు19, ప్రభాతవార్త:*

కలెక్టరేట్ సమావేశ మందిరంలో బేటి బచావో బేటి పడావో పథకం లో భాగంగా బాలిక చైతన్యం కార్యక్రమం ద్వారా కిశోర బాలికలకు విద్య,మానసిక స్థితి,ఆరోగ్యం,పోషణ పై కేజీబీవీ,ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్,వెల్ఫేర్ హాస్టల్స్ లకి సంబంధించిన టీచర్లకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలిక చైతన్యం కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలో ప్రతివారం ఒకరోజు ఒక శాఖ అధికారులచే అవగాహన కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.పోలీస్ వారిచే భద్రతా,సైబర్ సెక్యూరిటీ వైద్య ఆరోగ్యశాఖ వారి చే,వ్యక్తిగతపరిశుభ్రత,విద్యాశాఖ వారిచే కెరియర్ గైడేన్స్,మహిళా శిశు సంక్షేమ శాఖ వారిచే పిల్లలకి చట్టాలపై,పథకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో గర్ల్, చైల్డ్ ఎంపవర్మెంట్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, అలాగే ప్రతి పాఠశాలలో బాలిక చైతన్యం కార్యక్రమానికి ఒక టీచర్ ని నోడల్ అధికారిగా నియమిస్తూ బాలికలకు కుటుంబ సభ్యుల లాగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆత్మవిశ్వాసం పెంపొందించి మనోధైర్యాన్ని కల్పించాలని సూచించారు.ఇంటర్ తర్వాత నీట్,ఐఐటి, ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు విద్యార్థినిలను సిద్ధం చేయాలని వాటి కొరకు ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాలా లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదుపరి సైకాలజిస్ట్ డాక్టర్ రిషికేష్ గిరి ప్రసాద్, యూనిసెఫ్ సీనియర్ మేనేజర్ డేవిడ్ రాజ్ టీచర్లకు పిపిటి ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జి సి డి ఒ పూలమ్మ,సిడిపిఓ కిరణ్మయి, మహిళా శిశు సంక్షేమ అధికారులు రవి, చైతన్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం కు ఏసీ బహుకరణ

*సూర్యాపేట టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త:*



జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం కు సూర్యాపేట కు చెందిన నిర్వాన్ ఇండస్ట్రీ సబ్బుల కంపెనీ నిర్వాహకులు వై.ఎల్. ఎన్.గౌడ్ మంగళవారం ఏ.సి. బహుకరించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన ఏసీ ని ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు ఎంతో పురాతనమైన ఆంజనేయస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా నిలుస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరు తాము సంపాదించిన వాటిలో కొంతమేర దానధర్మాలు చేయాలని తెలిపారు. ఏసీ బహుకరించిన వై ఎల్ ఎన్ గౌడ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మందిరం రక్షకులు దరూరి రామానుజ చార్యులు, ధరూరి శ్రీధరాచార్యులు మాజీ కౌన్సిలర్లు కక్కిరేనిశ్రీనివాస్, గండు రమేష్, బాలుగౌడ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# వ్యక్తిగత పరిశుభ్రతతో వ్యాధులను అరికట్టవచ్చు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త ఆగస్టు 19:



వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతా ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ఏ ఆర్ నగర్ లో పర్యటించారు .గత సంవత్సరం ఇక్కడి నుండి ఎక్కువ డెంగ్యూ కేసులు నమోదైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం పరిస్థితులను పరిశీలించేందుకు ఆమె ఏ ఆర్ నగర్ లో పర్యటించారు.అయితే ఈ సంవత్సరం ఏ ఆర్ నగర్ నుండి ఇలాంటి డెంగ్యూ కేసులు నమోదు కాలేదు. వార్డు లో పరిసరాలతో పాటు, మురికి కాలువలు, ఇండ్లను జిల్లా కలెక్టర్ తిరిగి పరిశీలించారు.ప్రజలు పాటిస్తున్న వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రతను గమనించారు.వార్డు లో ఓపెన్ డ్రైనేజ్ సిస్టం ఉండడం, పరిశుభ్రత లోపించడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే ఓపెన్ డ్రైనేజీ సిస్టం మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వాటికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. మనుషులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడు ఎలాంటి వ్యాధులు రావని చెప్పారు. వార్డులో నిర్వహిస్తున్న జ్వర సర్వే సందర్భంగా మలేరియా సిబ్బందితో మాట్లాడారు.ఇప్పటివరకు నమోదైన జ్వర కేసులు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు వచ్చారా? రక్తం నమూనాలు తీసుకున్నారా? అని ఇంటి యజమానుల ద్వారా అడిగి తెలుసుకున్నారు . వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధులు, అంటువ్యాధుల వంటివి రాకుండా తాగునీటిని కాచి చల్లార్చి వడపోసి తాగాలని, తాజా ఆహారాన్ని తినాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ఆమె వార్డు ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ అందుబాటులో ఉన్న మందులు, నమోదైన హై రిస్క్ కేసులు, ప్రసవ కేసుల నమోదు, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీ స్త్రీల ఈ డి డి కేసులు, క్యాలెండర్ ప్రకారం చికిత్స అందిస్తున్నది లేనిది పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. లైన్ వాడ వార్డులో జనాభా ఎక్కువగా ఉన్నందున ఇక్కడ మరో పట్టణ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం అవసరం ఉంటుందని, అందువల్ల ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ,లైన్ వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఇంతియాజ్, మలేరియా సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## భద్రత ప్రమాణాలను పకడ్బందీగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు

భువనగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త

జిల్లాలో ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మిని మీటింగ్ హాల్లో ప్రభుత్వ అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ఔషధ పరిశ్రమల్లో ఇటీవల చోటు చేసుకున్న ఘోర ప్రమాదాలు మానవ ప్రాణ నష్టం కలిగించాయని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమీక్షి ంచారు. మొదటి దశలో పరిశ్రమల తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం భద్రత విషయంలో రాజీ పడదని అన్నారు. ఫ్యాక్టరీలలో డ్రైర్లు, రియాక్టర్లు, పేలుడు ఉపశమన పానెల్ లు భద్రత వాల్వ్ లు వంటివి కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. కార్మికులకు నిరంతరం భద్రతా శిక్షణా కార్యక్రమాలు మరియు మాక్ డ్రిల్స్ నిర్వహించాలని,. కార్మికుల ప్రాణ ,భద్రత ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీదేవి, అగ్ని మాపక అధికారి మధుసూదన్ రావు,పరిశ్రమల ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఐసిడిఎస్ కేంద్రాల్లో హాజరు శాతం పెంపొందించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ .భాస్కరరావు

భువనగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త:

ఐసిడిఎస్ కేంద్రాల్లో హాజరు శాతం పెరిగేలా ప్రత్యేక తర్వాత చూపాలని స్థానిక సంస్థల జిల్లా ఆదనపు కలెక్టర్ ఏ .భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మహిళ శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లాలోని సిడీపీఓలు, సూపర్ వైజర్లకు అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం తన ఛాంబర్ లో అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం , గర్భిణీ బాలింతల హాజరు శాతం పెంచే విధంగా పనిచేయాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్యలక్ష్మీ ్మ భోజనం మెనూ ప్రకారం పెట్టాలన్నారు.అంగన్వాడి కేంద్రంలో నమోదయిన లబ్ధిదారులకు ఇకెవైసి చేయించాలని. ఆధార్ అప్డేషన్ లేని లబ్ధిదారులు. వివరాలు సేకరించి.ఆధార్ క్యాంపులు నిర్వహించాలని.క్షేత్ర స్థాయిలో సీడీపీఓలు. సూపర్ వైజర్లు ప్రతి రోజు అంగన్వాడి సెంటర్ సందర్శించి టూర్ డైరీ లు సమర్పించాలని. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు. సిడిపిఓలు జ్యోష్న. స్వరాజ్యం. శైలజ. సమీరా. యామిని . జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## బుద్ధవనం తరహాలో ఉత్తరప్రదేశ్‌లో నిర్మాణం



### బుద్ధవనం సందర్శించిన ఉత్తరప్రదేశ్ టూరిజం ప్రతినిధులు

నాగర్జునసాగర్: ప్రభాతవార్త ఆగస్టు 19

నాగార్జునసాగర్ లో తెలంగాణ టూరిజం అత్యంత ప్రతిష్టాత్మకంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన బుద్ధవనాన్ని ఉత్తరప్రదేశ్ పర్యాటక రంగానికి చెందిన ప్రతినిధులు మంగళవారం సందర్శించి పరిశీలించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో కౌశాంబి జిల్లాలో ఉత్తరప్రదేశ్ టూరిజం నాగార్జునసాగర్ లోని బుద్ధవనం తరహాలో సుమారు 10 ఎకరాలలో బుద్ధుని జీవితాన్ని తెలిపే బుద్ధ థీమ్ పార్క్ పార్కును నిర్మించడానికి ప్రక్రియ ప్రారంభించనున్నది. దీనికై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం టూరిజం ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ ప్రాజెక్టుల కార్పోరేషన్ లిమిటెడ్ కంపెనీకి ఈ బాధ్యతలను అప్పజెప్పింది. ఈ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలేంద్ర సింగ్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం బుద్ధవనం సందర్శించి బుద్ధ వనములోని వివిధ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. దీనిలో భాగంగా బుద్ధ వనంలో బుద్ధ చరిత వనము జాతకవనం ధ్యానవనం,స్థూపవనం మహా స్థూపం,ధ్యాన మందిరము,ఎంట్రన్స్ ప్లాజా మొదలగు విభాగాలను పరిశీలించి వాటి నిర్మాణ శైలిని తెలుసుకున్నారు. అంతకుముందు బుద్ధ వనం చేరుకున్న ఈ నిపుణుల బృందానికి బుధవారం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు స్వాగతం పలికి బుద్ధవనం శాలువాలతో సత్కరించి మహా స్థూపం లోని బుద్ధ దాతువుల వద్ద బుద్ధ జ్యోతిని వెలిగింప చేశారు. ఈ సందర్భంగా ఉత్తర ప్రదేశ్ టూరిజం తరపున బుద్ధవనం విచ్చేసిన ఉత్తరప్రదేశ్ ప్రాజెక్టుల కార్పొరేషన్ కోఆర్డినేటర్ శైలేందర్ సింగ్ మాట్లాడుతూ సిద్ధార్థుడు మూడు సంవత్సరాల పాటు ఉత్తరప్రదేశ్లోని యమునా నది తీరాన కౌశాంబి ప్రాంతంలో జ్ఞానసిద్ధికై తపస్సు చేశారని, అంత ప్రసిద్ధమైన ప్రదేశంలో బుద్ధిష్ట థీమ్ పార్క్ పది ఎకరాల వైశాల్యంలో మొదటగా ప్రారంభించినట్లుగా తెలిపారు. దీనిలో తెలంగాణ రాష్ట్రంలో నాగార్జునసాగర్ లో ఉన్న బుద్ధమనం ప్రాజెక్టును మోడల్ గా తీసుకొని బుద్ధ చరిత వనం, జాతకవనం, స్థూప వనం,ధ్యానవనం,మహాస్థూపాన్ని, ఎంట్రన్స్ ప్లాజా ను ఆకర్షణీయంగా నిర్మించనున్నట్లుగా తెలిపారు. మొదటగా 80 కోట్ల రూపాయల వ్యయంతో ఈ ప్రాజెక్టును ప్రారంభించి వచ్చే సంవత్సరం ఏప్రిల్ నెల వరకు పూర్తి చేసి బుద్ధ పూర్ణిమ నాటికి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. తనతోపాటు ఆర్కిటెక్చర్ రాహుల్, ఇంజనీర్ కళ్యాణ్ చంద్ర, స్థపతి గిరీష్ తివారిలు బుద్ధవనం పరిశీలనకు వచ్చామన్నారు. వీరితోపాటు స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కారం అయ్యేలా చూడాలి

రామన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త



పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కారమయ్యేలా అన్ని విభాగాల అధికారులు న్యాయవాదులు సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. సబిత సూచించారు. మంగళవారం లోక్ అదాలత్ నిర్వహణకు సంబంధించిన సమన్వయ సమావేశంలో వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 13న నిర్వహించే జాతీయ లోకాదాలత్ ను విజయవంతం చేయడానికి ప్రజలకు అవగాహన కల్పించి, కేసులు సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. ఈ సమావేశంలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు ,మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ,రామన్నపేట వలిగొండ అడ్డ గూడూరు పోలీస్స్టేషన్ల సబ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, యుగేందర్, వెంకట్ రెడ్డి లు పాల్గొన్నారు

## ఆత్మకూరు(ఎం) వాసులకు డాక్టరేట్

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 19 ప్రభాతవార్త:




ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవానికి కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) కేంద్రానికి చెందిన మజ్జిగ.లక్ష్మణ్ ప్రభుత్వ పాలనా శాస్త్రం(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), జెట్ట రవీందర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల్లో పిహెచ్‌డి పట్టాను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ వి.నారాయణన్ చైర్మన్ ల చేతుల మీదుగా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. వాళ్లకు డాక్టరేట్ లభించడం పట్ల ఆత్మకూరు(ఎం) గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుమ్మర్లు రాజకీయంగా చైతన్యం కావాలి

*బొమ్మలరామారం ఆగష్టు 19 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్రంలో 14 లక్షల జనాభా ఉన్న కుమ్మర్లకు నేటికీ చట్టసభలలో ప్రాతినిధ్యం లేకపోవడం కుమ్మర్లు ఆర్థికంగా రాజకీయంగా చైతన్యం లేకపోవడమే కారణమని బొమ్మలరామారం మండల కుమ్మరి సంఘం అధ్యక్షులు బేతాళ శ్రీనివాసులు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని పోచమ్మ దేవాలయ ప్రాంగణంలో జరిగిన కుమ్మర్ల విస్తృత మండల స్థాయి సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడిగా బేతాళ శ్రీనివాసులు ను ప్రధాన కార్యదర్శిగా బేతాళ బాలరాజు తోపాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బొమ్మలరామారం మండలంలోని అన్ని గ్రామాల నుంచి హాజరైన కుమ్మరి సోదరులు భవిష్యత్తులో కుమ్మరులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి చట్టసభలలో అవకాశం కల్పించే పార్టీకే కుమ్మరులంతా ఐక్యంగా నిలవాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు అనంతరం జరిగిన సమావేశంలో బేతాళ శ్రీనివాసులు మాట్లాడుతూ కుమ్మరి సోదరుల సహకారంతో మండల కేంద్రంలో కుమ్మరి సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు రామాయణాన్ని తెలుగులో అనువదించిన కుమ్మర్ల ఆడపడుచు కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను అధికారికంగా ప్రభుత్వమే నిర్వహించాలని 14 లక్షల జనాభా ఉన్న కుమ్మరలకు ఎమ్మెల్సీ అవకాశాన్ని కల్పించాలని ఈ



సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కుమ్మరి సంఘం రాష్ట్ర ఆదేశాల మేరకు జరిగిన ఈ ఎన్నిక కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ జిల్లా కార్యవర్గ సభ్యులు తాడూరి ఆంజనేయులు చిన్నగారి బలరాం దొమ్మాట మల్లేష్ తాడూరి లక్ష్మణ్ తో పాటు బొమ్మలరామారం మండల గౌరవ సభ్యులు బోనంకుర మల్లేశం బేతాళ బాలనరసింహ బేతాళ బాలరాజ్ బేతాళ లక్ష్మణ్ దొమ్మాట శంకర్ నెల్లుట్ల రవీందర్ బేతాళ పాండు బేతాళ కుమార్ అన్నారం గణేష్ మండల శాఖ ఉపాధ్యక్షులు అన్నారం చంద్రశేఖర్ బేతాళ జనార్ధన్ సహాయ కార్యదర్శి నెల్లుట్ల శివకుమార్ కోరైపల్లి రామ్ మల్లేష్ కోశాధికారి బేతాళ రాములు ప్రచార కార్యదర్శి నెల్లుట్ల వెంకటేష్ బేతాళ చంద్రమోళి పాల్గొన్నారు

## కేంద్రీయ విద్యాలయంలో నేషనల్ యోగ స్పోర్ట్స్ మీట్

*భువనగిరి రూరల్ ఆగష్టు 19 ప్రభాతవార్త*

:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించిన 54వ కేవీఎస్ నేషనల్ యోగా స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్, విద్యాలయ చైర్మన్ ఎం. హనుమంత రావు హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్. చంద్రమోళి మాట్లాడుతూ, "54వ కేవీఎస్ నేషనల్ యోగా స్పోర్ట్స్ మీట్ 2025 పోటీలు ఆగస్టు 19 నుండి 23 వరకు 5 రోజుల పాటు జరుగుతాయని, ఈ క్రీడల్లో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్రియ విద్యాలయ సంఘటన్ యొక్క 25 రీజియన్ల నుండి 350 మంది విద్యార్థులు, 50 మంది ఎస్కార్ట్ ఉపాధ్యాయులు, 10 మంది జడ్జీలు హాజరవుతున్నట్లు తెలిపారు.కేవీఎస్ రీజినల్ కార్యాలయం హైదరాబాద్ నుండి వచ్చిన అధికారుల బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

## యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు

*వలిగొండ ఆగష్టు 19 ప్రభాతవార్త*

: యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అన్ని ఎరువులను, యూరియాను అందుబాటులో ఉంచాయని, యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు గత సంవత్సరం మాదిరిగానే 17వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతుల కోసం సరఫరా చేయడం జరిగిందని, రైతులు మాత్రం కావలసిన అంత మేరకే యూరియాని తీసుకెళ్లాలి తప్ప నిల్వ ఉంచుకోవద్దని, నిల్వ ఉంచుకున్నట్లయితే తోటి రైతులకు ఇబ్బంది కలిగి పంట నష్టపోతారని, కావలసిన మేరకే యూరియాను తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా రైతులు తమ తమ పంటలను రక్షి ంచుకోవాలని అన్నారు షాపు యజమానులు రైతులు కావలసిన ఎరువులు, మందులు మాత్రమే అందించాలి, తప్ప వేరే సాకుతో ఏదో అంట పెట్టి రైతులు నష్టపరచవద్దని, అలా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు తప్పవని చెరించారు

## ఇందిరమ్మ ఇళ్లను వేగవంతంగా పూర్తి చేసుకోవాలి.

*గుండాల ,ఆగష్టు 20 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.మంగళవారం గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు.గ్రామంలో మొత్తం ఎన్ని ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు జరిగిన నిర్మాణ పనులకు డబ్బులు లబ్ధిదారుల అకౌంట్ లలో పడ్డాయా, ఏమైనా పెండింగ్ ఉన్నాయా అని ఎంపీడీఓని, ఏ ఈ హౌసింగ్ ని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి ప్రతి సోమవారం రూ.లక్ష అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు.లబ్ధిదారులు అందరూ కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎండిఓ దేవేందర్ రావు తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సాయి సంతోష హై స్కూల్ లో కూచిపూడి శిక్ష శిక్షణ

*బీబీనగర్, ఆగష్టు 19 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని శ్రీ సాయి సంతోష హై స్కూల్ లో కూచిపూడి రిథమ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కూచిపూడి నృత్యం శిక్షణా తరగతులను మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ ఈసారపు అచ్చయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమ మంగళ వారాలలో సాయంత్రం ఐదు నుండి 7 గంటల వరకు శిక్షకులు శివప్రసాద్ నేతృత్వంలో కూచిపూడి రెగ్యులర్ కోర్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు పాఠశాల కరస్పెండెంట్ సంప్రదించవలసిందిగా తెలిపారు. ఆసక్తిగల మహిళలు, విద్యార్థినిలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## డెంగ్యూతో యువకుడు మృతి

*వలిగొండ ఆగష్టు 19 ప్రభాతవార్త :*

మండలంలోని నాగారం గ్రామం లో డెంగ్యూతో యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు నాగారం గ్రామానికి చెందిన మంగ మహేష్ (31) తీవ్ర జ్వరంతో అస్వస్థతకు గురిగాగా మండల కేంద్రంలో ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స అనంతరం ఉస్మానియా ఆస్పత్రికి మెరుగైన వైద్యం కోసం వెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. నాగారం గ్రామంలో డెంగుతో మృతి చెందగా ప్రజలంతా భయాందోళనలకు గురి అవుతున్నారు. నాగారం గ్రామాన్ని జిల్లా వైద్య అధికారి మనోహర్, ఎన్ సి డి డాక్టర్ సుమన్ కళ్యాణ్, జిల్లా ప్రోగ్రాం అధికారిని సాయి శోభ, డాక్టర్లు జ్యోతి, కాజా, అశ్విన్ లు నాగారం గ్రామంలో పర్యటించి ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురి కావద్దని సూచించారు. గ్రామంలో ఎలాంటి డెంగ్యూకు సంబంధించిన కేసులు నమోదు కాలేదు కానీ, మంగ మహేష్ అనారోగ్య కారణంగా రక్త కణాలు పడిపోవడంతో ఆరోగ్యం క్షీ ణించి మృతి చెందినట్లు ఉస్మానియా ఆసుపత్రి రిపోర్టులో ఉందని గ్రామ ప్రజలు ఎవరు భయభ్రాంతులకు గురికా వద్దని సూచించారు. గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి, పారిశుద్ధ్య సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందని, గ్రామ ప్రజలంతా ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల బెడద లేకుండా గ్రామపంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా పట్టా అందుకున్న నాగరాజు

*రామన్నపేట, ఆగష్టు 19 ప్రభాతవార్త*

హిందీ విభాగం హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ మాయాదేవి పర్యవేక్షణలో హిందీ దళిత్ కహానియో మే చిత్రత్ దళితు జీవన్ కా యదార్థ్(19802010) అనే అంశంపై రీసెర్చ్ చేసి సమర్పించిగా మండలానికి చెందిన నకిరేకంటి నాగరాజు డాక్టరేట్ పట్టా సాధించాడు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన వేడుకల్లో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి నారాయణన్ చేతుల మీదుగా నాగరాజు పట్టాను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ విష్ణు దేవ్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై నాగరాజును అభినందించారు.

## కాలగర్భంలో కలిసిన జ్ఞాపకాలను సజీవంగా నిలిపేది ఫోటో

*భువనగిరి రూరల్ ఆగష్టు 19 ప్రభాతవార్త*



:ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంత రావు కలెక్టరేట్ మీని మీటింగ్ హాల్ లో కేక్ కట్ చేసి,ఫోటోగ్రాఫర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ – కాలగర్భంలో కలిసిన చరిత్రను సజీవంగా నిలిపేది ఫోటో మాత్రమే అని ఖిఖిఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక కళ మాత్రమే కాకుండా భావోద్వేగాలను, అనుభూతులను, జీవితంలోని అద్భుత క్షణాలను సజీవంగా నిలిపే సాధనమని అన్నారు. ప్రతి ఫోటో వెనుక ఒక కష్టపడే ఫోటోగ్రాఫర్ శ్రమ, ప్రతిభ దాగి ఉంటుందని, సమాజాన్ని స్ఫూర్తిదాయకంగా ఆవిష్కరించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర అపారమైనదని అన్నారు.అనంతరంఫోటో గ్రాఫర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ భాస్కరరావు,డిపిఆర్ ఓ అరుంధతి, ఫోటోగ్రాఫర్లు కే ఫణిందర్, వై అప్పల్ రెడ్డి, వి సతీష్, ఎండి అఫ్జల్, జి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

*బీబీనగర్, ఆగష్టు 19 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ పతకాన్ని మండల అధ్యక్షుడు పబ్బాల బాలరాజు ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్స్ యాస నర్సింహ రెడ్డి,ఎలిమినేటి శ్రీకాంత్ రెడ్డి,నెల్లుట్ల బాలకృష్ణ,మొరిగాడి శ్రీనివాస్,తెలీజురి సురేష్,పొట్ట మనోహర్,నోముల నవీన్,పబ్బాల కృష్ణ,మన్నే లింగ స్వామి,పాలకూర రాజేష్,పొట్ట రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ లో మండల స్థాయి టిఎల్ఎం మేళా

బీబీనగర్, ఆగస్టు 19 ప్రభాతవార్త:మండల కేంద్రంలో మండల స్థాయి టిఎల్ఎం మేళ నిర్వహించారు. ఈ మేళాను జిల్లా విద్యాధికారి కే. సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. సందర్భంగా జిల్లా విద్యాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన అభ్యాస సామాగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతంగా బోధన అందుతుందని, విద్యా వ్యవస్థలో జిల్లాను ముందంజలో ఉండేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన పాఠశాలలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గార్లపాటి సురేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు చంద్రారెడ్డి, దివాకర్ యాదవ్, ఉమాదేవి, ఇందిరా ప్రేమ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలి

*భువనగిరి, ఆగస్టు 20 ప్రభాతవా*

ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన భోధన అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.మంగళవారం యాదాద్రి భువనగిరి మున్సిపల్ పరిధిలోని రాయగిరి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.కలెక్టర్ మాట్లడుతూ భారీగా వర్షాలు పడుతున్నందున విద్యార్థులు జాగ్రతగా ఉండాలని సూచించారు. విద్యార్థులు కరెంట్ స్తంభాల వద్దకు వెళ్లవద్దన్నారు.మీ గ్రామంలో శిధిలావస్థలో ఉన్న ఇండ్లు ఉంటే విద్యార్థులు టీచర్లకు తెలియజేయాలని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉంచకుండా గ్రామాల్లో ఉన్న గ్రామపంచాయతీ లోకి పంపాలన్నారు. విద్యార్థులను మీ గ్రామంలో అతి పేదవారు, ఇల్లు లేని వాళ్ళు ఉన్నట్లయితే మీయొక్క టీచర్స్ కి తెలియజేయలన్నారు. అలాంటి వారికి ఇందిరమ్మ ఇళ్ళను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి హెచ్ఎం హరినాథ్ రెడ్డి, ప్రభాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కేంద్రాల్లో హాజరు శాతం పెంపొందించాలి

*భువనగిరి ఆగస్టు 20 ప్రభాతవార్త:*

ఐసిడిఎస్ కేంద్రాల్లో హాజరు శాతం పెరిగేలా ప్రత్యేక తర్వాత చూపాలని స్థానిక సంస్థల జిల్లా ఆదనపు కలెక్టర్ ఏ .భాస్కరరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మహిళ శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి జిల్లాలోని సీడీపీఓలు, సూపర్ వైజర్లకు అడిషనల్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం తన ఛాంబర్ లో అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ పిల్లల హాజరు శాతం , గర్భిణీ బాలింతల హాజరు శాతం పెంచే విధంగా పనిచేయాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత,ఆరోగ్యలక్ష్మీ ్ర భోజనం మెనూ ప్రకారం పెట్టాలన్నారు.అంగన్వాడి కేద్రంలో నమోదయిన లబ్ధిదారులకు ఇకెవైసి చేయించాలని. ఆధార్ అప్డేషన్ లేని లబ్ధిదారులు. వివరాలు సేకరించి.ఆధార్ క్యాంపులు నిర్వహించాలని.క్షేత్ర స్థాయిలో సీడీపీఓలు. సూపర్ వైజర్లు ప్రతి రోజు అంగన్వాడి సెంటర్ సందర్శించి టూర్ డైరీ లు సమర్పించాలని. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు. సిడిపిఓలు జ్యోష్ణ. స్వరాజ్యం. శైలజ. సమీరా. యామిని . జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## కల్తీ ఎరువులను అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

*గుండాల,,ఆగస్టు 20 ప్రభాతవార్త :*



కల్తీ ఎరువులను ఎవరైనా అమ్మినట్లు నిర్ధారణ జరిగితే బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు హెచ్చరించారు .మంగళవారం గుండాల మండల కేంద్రంలోని ఎరువుల దుకాణంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల పంపిణీ ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలన్నారు. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ఫెర్టిలైజర్ , సీడ్స్ షాప్ ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఫెర్టిలైజర్ షాప్ లైసెన్స్ ఉందా లేదా అని చెక్ చేయడంతో పాటు షాప్ లో అమ్ముతున్న ఎరువులు, విత్తనాల కంపెనీ రకాలను చెక్ చేశారు.రైతులకి కల్తీ, నాసిరకం విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తప్పని సరిగా రైతులకు విడిగా రశీదులను ఇవ్వాలని అన్నారు. షాప్ లో అమ్ముతున్న సర్టిఫైడ్, నాన్ సర్టిఫైడ్ విత్తనాలను కలెక్టర్ తనిఖీ చేశారు.రైతులకు ఏమైన సందేహాలు ఉంటే అగ్రికల్చర్ ఆఫీసర్ ని అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగాసర్టిఫైడ్ చేసిన విత్తనాలు తనిఖీ చేశారు నాన్ సర్టిఫైడ్ విత్తనాలు వాడకూడదని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ సిఇంటర్ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు:

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 19 ప్రభాతవార్త:*

మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు(ఎం) నందు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కలదని ఓపెన్ స్కూల్ కో ఆర్డి నేటర్ కే.మహాదేవ రెడ్డి తెలిపారు. మంగళవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ బడి మధ్యలో మానేసిన యువతీ యువకులు నేరుగా పదవ తరగతి, ఇంటర్, పూర్తి చేసేందుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటి ఈ అవకాశాన్ని కల్పిస్తుందని వివరించారు. ఇందులో బాగంగా ఆత్మకూరు (ఎం) మండల పరిధి లోని పీఎం ఎస్ హెచ్ఆర్ఐ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్(ఎం) పాఠశాలలోని స్టడీ సెంటర్ లో పది, ఇంటర్ పూర్తి చేయుటకు ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు, అర్హత గల ఉత్సాహ వంతులు ఇట్టి అవకశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు జనన ధ్రువికరణ, ఆదార్ జీరాక్స్, రెండు పాస్ ఫోటోలు అవసరమని స్టడీ సెంటర్ కో ఆర్డి నేటర్ కే.మహాదేవ రెడ్డి, అసిస్టెంట్ కో ఆర్డి నేటర్ జి.భాస్కర్ తెలిపారు. వివరాల కోసం సెల్: 9849474693, 98482 90705 లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆత్మకూరు(ఎం) వాసులకు డాక్టరేట్

*ఆత్మకూరు(ఎం), ఆగస్టు 19 ప్రభాతవార్త*




: ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవానికి కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) కేంద్రానికి చెందిన మజ్జిగ.లక్ష్మణ్ ప్రభుత్వ పాలనా శాస్త్రం(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్), జెట్ట రవీందర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాల్లో పిహెచ్‌డి పట్టాను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ వి.నారాయణన్ చైర్మన్ ల చేతుల మీదుగా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. వాళ్లకు డాక్టరేట్ లభించడం పట్ల ఆత్మకూరు(ఎం) గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*ఆత్మకూరు(ఎం), ఆగస్ట్ 19 ప్రభాతవార్త:*

మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గజ్జల్లి హరిబాబు అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రేహశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కొత్తపల్లి గోవర్ధన్ 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు.

## ఘనంగా ఫోటోగ్రాఫర్ అంతర్జాతీయ దినోత్సవం

*బొమ్మలరామారం ఆగస్టు 19 ప్రభాతవార్త*

: ఫోటోగ్రాఫర్ అంతర్జాతీయ దినోత్సవం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు దాసరి సాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంతర్జాతీయ ఫోటో జెండాను ఆవిష్కరించి మండల ఫోటోగ్రాఫర్స్ తొలి ప్రపంచ ఫోటోగ్రాఫర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన



నివాళులర్పించారు... ఈ కార్యక్రమంలో:ప్రధాన కార్యదర్శి పర్రె సాయి ప్రసాద్ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిలువేరు ప్రవీణ్, షాగంటి సాగర్, పత్యా నాయక్, బైరబోయిన మల్లేష్, పండుగ నాగేష్, బండి ఆంజనేయులు బండి ఆంజనేయులు, కర్ణ కంటి రవి లు తదితరులు పాల్గొన్నారు

## నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన.

*మిర్యాలగూడ. ఆగస్టు 19 ప్రభాతవార్త:*

ద్రవ రూపంలో ఉండే నానో యూరియా వినియోగం వల్ల భూసారం పెరగటంతో పాటు ఉన్న నత్రజని వినియోగశాతం పెరిగి మొక్కజొన్న సులభంగా తీసుకున్న ఆరోగ్యంగా చీడపీడలు తట్టుకునే స్వభావంతో ఉంటుందని మిర్యాలగూడ ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు దీ రావత్ సైదా నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను ఆయన సందర్శించి రైతులు యూరియా కొరతను అక్కడి నుంచి తక్కువ ఖర్చుతో యూరియా సమస్య తినడంతో పాటు అధిక పిలకలు వచ్చి పైరు ఆరోగ్యంగా దూరంగా పెరిగే నానో యూ రియా ఇతర పురుగు మందులతో కలిపి పిచి కారి చేసుకుంటే అధిక లాభం ఉంటుందన్నారు. నా నో వీడియో తో పాటు నానో డీఎపి వాడితే తక్కువ ఖర్చుతోపాటు అధిక ప్రయోజనం ఉంటుందన్నారు.ఆయన వెంట ఏ ఈ ఓ లు గోపి, షఫీ, రమేష్, ఆఫ్రిన్, బిందు తదితరులున్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

*మిర్యాలగూడ ఆగస్టు 19 ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని. ఉన్నత విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ మదన్ మోహన్ రేపాల అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల బాలికల పాఠశాలలో లయన్స్ క్లబ్ మిర్యాలగూడ, వనిత డైమండ్ క్లబ్ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన యువవికాస్ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ కె . ఉమాదేవి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి పిల్లలు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థినిలు విద్యతోపాటు క్రీడలు సాంస్కృతిక రంగాలలో రాణించాలని కోరారు. విద్యార్థినీ లకు పెన్నులు.బిస్కెట్లను లయన్ లీడర్ మంగతాయి దాతృత్వం వహించి అందజేశారు. అనంతరం పాఠశాల పరిసరాలలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రతి ఇంట్లో మొక్కలు నాటడంతో పాటు దానిని పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మిర్యాల పట్టణంలోని హనుమాన్ పేట బైపాస్ సమీపంలో గల ఎస్సీ గురుకుల బాలుర పాఠశాలలో, మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, సంతోష్ నగర్ లోని అభ్యాస్ టెక్నో హైస్కూల్లో యువ వికాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్ సి ఐ ఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రమేష్, ప్రోగ్రాం చైర్మన్ మా శెట్టి శ్రీనివాస్ (డైమండ్).జోన్ చైర్మన్ యనగండ్ల లింగయ్య, లైన్స్ క్లబ్ అధ్యక్షులు బి. ఎం. నాయుడు, కార్యదర్శి కూటాల రాంబాబు, వనిత డైమండ్ అధ్యక్షురాలు స్వప్న, మంగతాయి సుజాత, పాఠశాల పిడి ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ రక్షణ పొందేందుకు శిక్షణ

*మిర్యాలగూడ. ఆగస్టు 19 ప్రభాతవార్త*




మహిళా పోలీసులు స్వీయ రక్షణ పొందేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం దేవరకొండ ఏసీబీ సూచన మేరకు మిర్యాలగూడ డివిజన్లోని 14 పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న మహిళా పోలీస్ అధికారులకు స్థానిక ఎన్ ఎస్పీ క్యాంప్ లో మూడు రోజులపాటు ఇచ్చే సెల్ఫ్ డిఫెన్స్ కోర్సు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా పోలీసులు ఆత్మ రక్షణ పొందడంతో పాటు అత్యవసర పరిస్థితిలో ఎదురయ్యే విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే విధంగా మహిళా పోలీసులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శారీరిక దారుఢ్యం పెంపొందించే విధంగా ఈ శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో షి టీం సీఐ కరుణాకర్, సిఐలు మోతీరాం. సోమ నరసయ్య, పిఎన్డి ప్రసాద్, ఎస్ఐలు రాంబాబు, హరిష్ రెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## నానో యూరియాని వాడడం వలన భూసారం పెరుగుతుంది

*నూతనకల్... ఆగష్టు 19 ప్రభాత వార్త.*

.. రైతులు యూరియాను తగ్గించి నానో యూరియాను వాడాలని దీనివలన భూసారం దెబ్బతినకుండా అధిక దిగుబడి సాధించవచ్చని పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు రైతులు యూరియాను అధికంగా చల్లడంతో భూసారం తగ్గి దిగుబడులు తక్కువ అవుతాయని నానో యూరియాని వాడవల భూసారం పెరిగి అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు ఎస్సై నాగరాజు ఏవో మురళి బాబు సీఈవో సమ్మెట వెంకన్న రజిత గణేష్ నాయకులు కృష్ణానాయక్ రైతులు తదితరులు పాల్గొన్నారు ్ర



## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

మద్దిరాల /ఆగస్టు 19:ప్రభాత వార్త

:186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను మండలకేంద్రం లో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్దిరాల మండల ఫోటో, వీడియోగ్రావర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూఫోటోగ్రాఫర్లందరూ ఐక్యమత్యంగా ఉండాలని అసోసియేషన్ సంఘటితంగా ముందుకు పోవాలని ఫోటోగ్రాఫర్లకు ఎలాంటి సమస్య వచ్చినా సంఘం ద్వారా పరిష్కరించుకోవాలని 1000 మాటల కన్నా ఒక ఫోటో మిన్న చరిత్రను చూపించేది ఫోటో, కాలగర్భంలో కలిసిపోతున్న చరిత్రను చూపించే సజీవ సాక్ష్యము ఫోటో, ఇలాంటి ఫోటోగ్రఫీ రాను రాను ఈ సెల్ ఫోన్లు వచ్చిన తర్వాత చాలా వృత్తిలో



రాణించలేకపోతున్నారు ఫోటోగ్రఫీ రంగంలో ఉన్నవారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి అర్హులైన ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీ లోన్స్ అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని రాత్రనకా పగలనకా ఫోటోగ్రఫీ కార్యక్రమంలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లకు స్పెషల్ డ్రైవ్ గా ఫోటోగ్రఫీ కుటుంబాలకి ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం అందించాలని ఫోటోగ్రఫీ భవనం కట్టించాలని ప్రభుత్వం ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సభ్యులు సంతోష్, నారాయణ, నరేష్, వెంకన్న, లోకేష్, శేఖర్, ఆనంద్, రవి, , ప్రభాకర్, శివకృష్ణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ

తుంగతుర్తి. ఆగష్టు :ప్రభాత వార్త

దుకాణదారులు యూరియాను ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని యూరియాను వ్యవసాయ పనులకు మాత్రమే ఉపయోగించాలని సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవ్ అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అనంతరం మాట్లాడారు యూరియాను అధిక ధరలకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్పీ రేటుకు మించి అమ్మ రాదని అన్నారు. అలాగే యూరియాకు ఇతర ఎరువులేవి కూడా లింకు పెట్టరాదని అన్నారు. రైతులు దుకాణదారుల నుండి విధిగా బిల్లులు తీసుకోవాలని అన్నారు దుకాణా దారులు కచ్చితంగా యూరియా స్టాక్ ను చూపించాలని యూరియా స్టాకులను ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్లు నమోదు



చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో వెంట తుంగతుర్తి తాసిల్దార్ దయానందం తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ విప్ ను కలిసిన సింగిల్ విండో పాలకవర్గం

ప్రభాతవార్త కొనరావుపేట:



కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్యా తో పాటు సింగిల్ విండో పాలకవర్గం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసులు మంగళవారం కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసులు సన్మానించారు. సందర్భంగా సింగల్ విండో చైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ సింగిల్ విండో పాలకవర్గాన్ని ఆరు నెలల పాటు కొనసాగాలని ప్రభుత్వం పొడిగించిన దానికి సంతోష వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాసను సన్మానించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా సింగిల్ విండో అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరినట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా సింగిల్విండో వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి డైరెక్టర్లు రమేష్ రెడ్డి కిషన్ రెడ్డి పారెల్లి రాజు డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.

## ప్రధాన రహదారిపై ప్రమాదకరమైన గుంతలు

పెన్ పహాడ్, ఆగష్టు 19 ( ప్రభాత వార్త)

దురాజ్పల్లి గరిడేపల్లి ప్రధాన రహదారిలోని మాచారం గ్రామ చౌరస్తా వద్ద రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతలు వాహనదారులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి మధ్యలో గుంతలు ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులు భయంభయంగా వెళ్ళే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో అయితే తమ కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని, ఈ గుంతతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళనలో ప్రజలు ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డు పై ఇబ్బందికరంగా మారిన గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు. గుంతలో నీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు చేరి వ్యాధులు తమకు ప్రబలే అవకాశం ఉందని, గుంతలు పడిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు.

## తుంగతుర్తి లోని సాయి బాలాజీ ప్రైవేట్ ఆస్పత్రిని తనిఖీ చేసిన డ్రగ్ ఇన్స్పెక్టర్

తుంగతుర్తి. ఆగష్టు 19. (ప్రభాత వార్త)

మండల కేంద్రంలోని సాయి బాలాజీ ప్రైవేట్ ఆస్పత్రిలో ఇటీవల గర్భిణీ మహిళ మృతి చెందిన సంఘటన జరిగిన విషయం తెలిసిందే. . మంగళవారం డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్ పోలీసులతో కలసి ఆసుపత్రిలోని మెడికల్ షాపును పరిశీలించారు. మహిళ మృతికి కారణమైన మందులు ఏమిటని ఏ మందులు ఉపయోగించారు తెలుసుకోవడానికి తనకి చేసినట్లు తెలుస్తోంది .ఈ సందర్భంగా వారి వెంట తుంగతుర్తి సీఐ నరసింహారావు ఎస్సై క్రాంతి కుమార్ ఉన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులతో అవగాహన సమావేశం

మద్దిరాల /ఆగస్టు 19:ప్రభాత వార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గణేష్ మండప నిర్వాకులతో సమావేశం నిరవ్వహించి వారికి నవరాత్రులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తుంగతుర్తి సిఐ నరసింహారావు అవగాహన కల్పించరూ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండపం నిర్వాకులుకచ్చితంగా పోలీసు వారి పర్మిషన్ ఎలక్ట్రిసిటీ వారి పర్మిషన్ తీసుకోవాలని డీజే లకు అనుమతి లేదనితెలిపారు. నిమజ్జనం సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించడం జరిగింది మండలం లోని నిర్వాకులు అందరూ పోలీస్ వారి సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వీరన్న ఎలక్ట్రిసిటీ ఏ ఈ రమేష్ పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

# అక్రమ సొసైటీలకు ఝలక్

**ఆరోపణలు ఎదుర్కొంటున్న చైర్మన్లకు తప్పని పదవీ గండం**

**ప్రభుత్వ నిర్ణయంతో అక్రమాలకు చెక్**

**యూ టర్న్ తీసుకున్న ప్రభుత్వం**

**అక్రమాలపై విచారణ జరుగకుండా అడ్డు పుల్లలు**

**పూర్తి స్థాయి విచారణ జరిపించాలని కలెక్టర్‌కు ఫిర్యాదులు**

**క్షేత్ర స్థాయి నివేధికలను తెప్పించుకుంటున్న జిల్లా సహకార శాఖ**

**పర్సన్ ఇంచార్జీల పదవీ కాలం పొడిగింపు మరింత జాప్యమే**

భువనగిరి, ఆగష్టు 19 ప్రభాతవార్త

అధికారంను అడ్డం పెట్టుకుని సహకార సంఘానికి తూట్లు పొడుస్తూ అడ్డగోలు అక్రమాలకు పాల్పడిన వ్యవసాయ సహకార సంఘాల( పాలకవర్గాలకు) ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. సొసైటీల లక్ష్యాలను పక్కదారి పట్టించి అక్రమాలకు నిలయంగా మారిన పాలకవర్గాలకు ప్రభుత్వం పదవీ కాలం పొడిగించడానికి మోకాళ్ల అడ్డు తరహాలో ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. గత ఏడాది ఫిబ్రవరి -2న ముగిసిన సహకార సంఘాల పదవిని పొడిగిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నెం. 34ను సవరణలు చేస్తూ ప్రత్యేక ఉత్తర్వులను జారీ చేసింది. ఎన్నికలను నిర్వహించే వాతావరణం లేకపోవడంతో మరో ఆరు మాసాల పాటు పర్సన్ ఇంచార్జీగా కొనసాగుతున్న పాలకవర్గ సభ్యులనే మరో సారి పొడిగిస్తూ ఈ నెల 14న జారీ చేసిన జిఓలో పేర్కొంది. అక్రమాలకు ఆజ్యం పోస్తామనుకున్న పాలకవర్గాలకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గొంతులో పచ్చి ఎలక్కాయ పడిన చందనంగా తయారైంది. ఇదిలా ఉంటే దీంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న చైర్మన్లకు పదవీ గండం వేటాడుతున్నట్లు కన్పిస్తుంది. అక్రమాలపై విచారణ జరిపించి దారి మల్లించిన నిధులను వెనక్కు తీసుకరావాలని కోరుతూ జిల్లాలో కొంత మంది నేరుగా జిల్లా కలెక్టర్, డిసిఓలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు వెళ్లుతున్నాయి. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల సొసైటీకి పర్సన్ ఇంచార్జీ కమిటీని పొడిగించొద్దు అంటూ బిజెపి మండల అధ్యక్షులు చీరిక సురేష్‌రెడ్డి సారథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా సహకార శాఖ అధికారికి వేర్వేరుగా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇప్పటికే సహకార చట్టం నిబంధనలను విస్మరించి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న సొసైటీలపై క్షేత్ర స్థాయి వాస్తవ నివేధికలను తెప్పించుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా ఉంటూ కాంట్రాక్టు పనులను తమ పేర్ల మీద అగ్రిమెంట్లు చేసుకుని లావాదేవీలు నడుపుతున్నారని ఇటీవల కొన్ని సొసైటీలపై ఫిర్యాదులు వెల్లగా, వాటిపై లోతైన విచారణ జరుపుతున్నారు. నిధుల దుర్వినియోగం ఆరోపణలు ఎదుర్కొంటున్న సహకార సంఘాల పాలకవర్గాలకు మరోసారి పర్సన్ ఇంచార్జీ కమీటీల పొడిగింపుకు కొంత అడ్డంకిగా మారే అవకాశాలు లేకపోలేదు. రైతు ప్రయోజనాలకు ఉపయోగం లేని పనులు చేపట్టి నిధులను దారి మల్లించిన పాలకవర్గాలకు ఝలక్ ఇచ్చేలా ఈ నెల 14న ప్రభుత్వం జారీ చేసిన ప్రత్యేక ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొనడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో మరోసారి పర్సన్ ఇంచార్జీల పదవీ పొడిగింపుకు ఉత్తర్వులు ఇవ్వడానికి జిల్లా సహకార శాఖ అధికారులు ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు కన్పిస్తుంది. సహకార చట్టం నిబంధనలకు లోబడి విధులు నిర్వహించిన పాలకవర్గ సభ్యులకు పర్సన్ ఇంచార్జీలుగా కొనసాగఇంచేందుకు నేడో.. రేపో ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు కల్పిస్తున్నాయి. ఇదిలా ఉండగా నిధుల దుర్వినియోగం జరిగాయని, సొసైటీ నిబంధనలను విస్మరించారని ఆరోపణలు వచ్చిన సొసైటీల వివరాలను పూర్తి స్థాయి నివేధికలను ఏరియా ఫీల్డ్ ఆఫీసర్ల నుంచి జిల్లా సహకార శాఖ అధికారులు కోరారు. ఎక్కడా తప్పుడు నివేధికలు పొందు పర్చినా తమ అస్సలు ఉద్యోగాలకే ఎసరు వస్తోందోనన్న భయాందోళనలో ఆ శాఖా కింది స్థాయి సిబ్బంది కొట్టుమిట్టాడుతున్నారు. పర్సన్ ఇంచార్జీలుగా మరోమారు పదవీ కాలాన్ని పొడిగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులు కొన్ని సొసైటీ పాలకవర్గాలకు మింగుడు పడటం లేదు.



# గంధ మల్ల చెరువుకు పూజలు చేసిన ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, ఆగస్టు 19 ,ప్రభాతవార్త:** తుర్కపల్లి మండలం గంధ మల్ల చెరువు నిండి అలుగు పోయడంతో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మంగళవారం పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గంగమ్మకు చీర, కుంకుమ, పసుపు, సమర్పించి హారతులు ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులం దరూ సుఖ సంతోషాలతో ఉండాలని వర్షాలు లేని సమయంలో సగము చెరువులను నింపడంతో పాటు మిగతా చెరువులు నింపడం జరుగుతున్న సమయంలో వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా పడి చెరువులని నిండి అలుగులు పార డం జరిగిందని అన్నారు. రైతులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ చేయమని అన్నారు. రైతుల అవసరా లకు ఎరువులను అన్ని అందుబాటులో ఉంచినట్లు



రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీట వేసి, అనుక్షణం కృషి చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. రేషన్ కార్డు లేని ప్రతి ఇంటికి రేషన్ కార్డులను అందిస్తున్నట్లు, ఇందిర మ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. మహి ళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మ న్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్



కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెం ట్ చాడ భాస్కర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్య క్షులు బొత్త రాములు, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్, జిల్లా ఓబీసీ కన్వీనర్ దేవరుప్పల ఐలయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకెని వెంకటేష్ గౌడ్, బీసీ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, యూత్ అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ , తాసిల్దార్ దేశనాయక్,అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## 'మల్లేపల్లి'లో సమస్యలను పరిష్కరించండి..

కూసుమంచి, ఆగస్టు 18 (ప్రభాతవార్త) : కూసుమంచి మండలంలోని మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో రామచంద్రరావు, గ్రామంలో పంచాయతీ కార్యదర్శికి సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామంలో సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని, గ్రామంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని, దోమల నివారణకు చర్యలు తీసుకోవడం లేదని, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో సైడ్ కాలవలు మురుగు నీరంతా రోడ్లపైకి రావటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధిలైట్లు కూడా సరిగ్గా వెలగటం లేదని, విద్యుత్ సమస్య గ్రామంలో తీవ్రంగా ఉందని, దీంతో ఇండ్లలోని ఎలక్ట్రికల్ వస్తువులు కాలుపోవడం జరుగుతుందని, గ్రామంలో ఇండ్లలోని చెత్తను సేకరించడంలో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో రోడ్లపై చెత్తను పెంటదిబ్బలుగా పోస్తున్నారని, దీంతో గ్రామంలో రోడ్ల వెంబడి విపరీతంగా చెత్త పేరుకుపోయిందని, శుభ్రం చేయడం లేదని, గ్రామంలో చెత్త ట్రాక్టర్ కూడా తిరగడం



లేదన్నారు. గ్రామంలో ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలకు ఆట స్థలాలను శుభ్రపరచడం లేదని వెంటనే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆట స్థలంలో శుభ్రపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ కార్యదర్శి బీర్ల రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ తాళ్లూరి రవి, మాజీ ఉప సర్పంచ్ మాదాల చిన్న వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పై నిరంతరం పోరాడేది కమ్యూనిస్ట్ లే

*నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:* ప్రజా సమస్యలు పై నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీయే నని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ వెల్లడించారు. మంగళవారం చెరువుమాధరం గ్రామానికి చెందిన కట్టేబోయిన కాశయ్య ఇంటి వద్ద పార్టీ నాయకులు పాలకుర్తి తిరపతిరావు అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి బానుప్రసాద్, మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 15 మంది సీపీఐ పార్టీ లో చేరారు. సీపీఐ పార్టీ లో చేరిన వారందరికీ పార్టీ కండువాలు ఆయన కప్పి సిపిఐ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్నాటి భానుప్రసాద్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ బలోపేతం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం సీపీఐ సహాయ కార్యదర్శి మాలోతు ఆయోధ్య, సిపిఐ సీనియర్ నాయకులు భాగం నరసింహారావు, కార్యవర్గ సభ్యులు రాయల మాధవ రావు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి చిన వెంకటరెడ్డి
## తల్లంపాడులోని నరసింహపురంలో పంటల పరిశీలన

ఏదులాపురం మున్సిపాలిటీ ప్రభాత వార్త వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిడకంటి చిన వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులోని నర్సింహాపురం గ్రామంలో నీట మునిగిన రైతుల పంట పొలాలను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఖమ్మం రూరల్ మండలం వ్యాప్తంగా తుఫానుతో నల్లరేగడి నేలలు పూట పెట్టినట్లుగా తెలిపారు. రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్నా, పత్తి , మిరప పంటలకు నష్టం వాటిల్లిందన్నారు . ఎకరానికి 50 వేలు పెట్టుబడి పెట్టి తుఫానుకు నష్టపోయిన



రైతులకు పంటల భీమా పథకం లేకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వాలు పంటల బీమా పథకాన్ని ఏర్పాటుచేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు . ఈ సంవత్సరం అధిక వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు పంటలు పండించిన చేతికి వచ్చే పరిస్థితి లు కనపడట్లేదని వారు ఆవేదన చేశారు వ్యవసాయ రంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాలకు సూచించారు. తుఫానుకు నష్టపోయిన అన్ని పంటలను ప్రభుత్వం సర్వే చేసి పంట నష్టపోయిన రైతులు పరిహారం అందించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఏలూరు భాస్కరరావు, నాయకులు బానోతు రాంకోటి, పాల్గియా శ్రీను, సిద్ధంశెట్టి ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నానో యూరియా ను పిచికారి చేయాలి

**మునగాల ,ఆగస్టు 19, ప్రభాతవార్త :**



రైతులు యూరియా కొరతను అధిగమించేందుకు నానో యూరియా వాడ కాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని మునగాల ఏవో బి. రాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆకుపాముల,మునగాల సహకార సంఘం లో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ వరిపంటల రైతులు యూరియా కోసం పడిగాపులు కాయకుండా నానో యూరియాను వాడుకోవాలన్నారు. పంట పొలాలకు నానో యూరియా కూడా పనిచేస్తుందన్నారు. ఎకరాకు నానో ఏరియా 500 యం.యల్ బాటిల్ 225 రూపాయలకు లభిస్తుందన్నారు. మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలలో, సహకార సంఘాలలో అందు బాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో సహకార సంఘాల సీఈవోలు శ్రీనివాసరావు ,రాజుల. బసవయ్య, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకాదశి సందర్భంగా మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో నగర సంకీర్తనలు

**రాజపేట,ఆగస్టు 19,ప్రభాతవార్త:**



రాజాపేట మండలంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం పలు గ్రామాలలో నగర సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. మర్కుక్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట, రఘునాథపురం, కాల్వపల్లి, చల్లూరు గ్రామాలలో నగర సంకీర్తన జరిగింది. ఈ సందర్భంగా వేకువ జామున ప్రధాన వీధుల గుండా శ్రీ రామనామ సంకీర్తన చేస్తూ" హరే రామ హరే రామ రామ రామ హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే" అనే ఏక నామంతో సంకీర్తన సాగింది. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు స్వామి వారి దర్శనం చేసుకు న్నారు. సాంప్రదాయ దుస్తులతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా నాయకుడు బీర్ల ఐలన్న

**ఆలేరు ,ఆగస్టు 19 ,ప్రభాతవార్త:**



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రజల సమస్యలను పరిష్కరించే ప్రజా నాయకుడు అని కాంగ్రెస్ పార్టీ 6 వ వార్డు అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామం మార్నింగ్ వాక్ ఇందిరమ్మ ఇండ్ల పరిశీల న నేపథ్యంలో 6 వ వార్డు బహదూర్ పేట లో కిష్టా రెడ్డి నగర్ గణేష్ మండపం, బతుకమ్మ ఘాట్ వద్ద ఇటీవల వర్షాలకు నీరు చేరి బురదమయం కావడంతో స్థలాన్ని పరిశీలించి అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం ఉదయం నుండే జెసిపి, మొరం, దోజర్ సహాయంతో చక చక పనులు నిర్వహించి, సీసీ పోయించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు, వట్టిపల్లి రాజు, సిద్దిమల్లి, యూత్ అధ్యక్షులు పర్రి నరేష్, ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు ఉత పవన్, వినయ్, మధు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ భూములను రక్షించాలని కలెక్టర్‌కు వినతి

*చిట్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :*

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయానికి చెందిన భూములను రక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ మంగళవారం వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ 201, 201/ప, 201ప1/1, 201/ప/1/2లో సుమారు 102 ఎకరాల దేవాలయ భూమి ఉన్నదని, అయితే వాటి మీదుగా రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెంలో ఏర్పాటు కానున్న ఓ పరిశ్రమ, వెంచర్ లకు వెళ్లేందుకు జాతీయ రహదారి–65 వరకు 100 ఫీట్ల వెడల్పుతో సుమారు 5 కిలోమీటర్ల మేర తారు రహదారి నిర్మాణ పనులను అక్రమంగా చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా చర్యలు లేవన్నారు. గ్రామస్థులు పనులను అడ్డుకున్నా కుడా పనులు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా సర్వే నంబర్లు 199, 200లో



దేవాలయ భూమిని ఆక్రమించి ఓహోటల్ నిర్మాణం జరుగుతోందని వినతిపత్రంలో పేర్కొన్నారు. దేవాలయ భూములను రక్షించి, కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని, అలాగే అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి బాధ్యులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఏర్పుల రాకేష్, ఏర్పుల దామోదర్ ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవం

*చిట్యాల, ఆగస్టు 19, ప్రభాతవార్త*



ప్రపంచ ఫోటోగ్రాఫర్ దినోత్సవాన్ని చిట్యాల మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కనక దుర్గమ్మ దేవాలయం వద్ద లూయిస్ డాగురె చిత్రపటానికి పూల మాలవేసి, అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న, రాష్ట్ర మహిళ సహాయ కార్యదర్శిరాలు ఏళ్ల మాధవి, జిల్లా ప్రచార కార్యదర్శి ముప్పా సుఖేందర్ రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల ఆనంద్, మండల అధ్యక్షుడు దేవన బోయిన సైదులు యాదవ్, ప్రధాన కార్యదర్శి కూరాకుల సుధీర్, కోశాధికారి చొప్పరి లింగస్వామి, కుటుంబ భరోసా ఇంచార్జ్ సిలువేరు కృష్ణ, గాలి యాదగిరి, ఎద్దు శేఖర్, ఏనుగు రవీందర్ రెడ్డి, గంజి వేణు, జటంగి శేఖర్, మునగాల శ్రీకాంత్, అవిశెట్టి మల్లేష్, బంగారం పంగరెక్క ప్రణయ్, చిరబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాదయ్యకు నివాళులు అర్పించిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 19*



అమ్మనబోలు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ శాఖ నాయకుని తండ్రి సుంకిశాల యాదయ్య మంగళవారం అకాల మరణం చెందారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య యాదయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ కొంపెల్లి సైదులు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావటి పరశురాములు, మండల శాఖ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాపోలు వెంకటేశం, యూత్ గౌరవ అధ్యక్షులు సతీష్, యూత్ అధ్యక్షులు గొంగిడి లవ కుమార్, బోడ నరసింహ, సురుగు కుమార్, ఎస్కే యూనూస్, సాకి శేఖర్, హోటల్ లింగయ్య, మిడిదొడ్డి రాజు, ఎడమ యాదిరెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నీటి కాలువలో పూడిక తీయించిన మాజి ఎంపిటిసి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 19*



మండలంలోని బ్రాహ్మణ వెల్లంలలో ఉదేసముద్రం ప్రాజెక్టు నుంచి నార్కెట్పల్లి పట్టణ పెద్ద చెరువులోకి నీరు వచ్చే కాలువలో పూడికలో ఉన్న మట్టిని మిషన్ల సహాయంతో తొలగించి నార్కెట్పల్లి చెరువులోకి అధిక మొత్తంలో నీరు రావడానికి కృషి చేశారు ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి. చెరువు నిండి గ్రామంలో ఎక్కువ మొత్తంలో నీరు చేరేలా తన వంతు కృషి చేసిన ఆయనకు స్థానిక నాయకులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, బూర్గు జనార్దన్ రెడ్డి, పాటి వెంకట్ రెడ్డి, నర్రా సందీప్ రెడ్డి, పిచ్చయ్య ముప్పిడి సైదులు తదితరులు పాల్గొని గ్రామస్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో రుద్రాభిషేకము

## నేడు రామలింగేశ్వరుని కళ్యాణోత్సవం



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 19** మండలంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానములో మంగళవారంఆరుద్ర నక్షత్రంను పురస్కరించుకొని శివాలయంలో కొలువుదీరిన శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామికి మహాన్యాసక పూర్వక ఏకాదశ మహా రుద్రాభిషేకమును అర్చకులు శాస్త్రోక్తముగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారికి భక్తిశ్రద్ధలతో ఆగమశాస్త్ర ప్రకారం నిర్వహించగా భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆలయ అధికారి మాట్లాడుతూ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలోఎలాగైతే ప్రతి మాసము రోహిణి నక్షత్రం రోజున సుదర్శన నరసింహ హవనం, ప్రతి పౌర్ణమికి వేణుగోపాలస్వామి కళ్యాణము జరుపుకుంటున్నామో అలాగే ఈ శ్రావణమాసం నుండి ప్రతి మాసము శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కూడా ప్రతి ఆరుద్ర నక్షత్రం రోజున మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, ప్రతి మాస శివరాత్రి రోజున రామలింగేశ్వర స్వామి కళ్యాణము నిర్వహించనున్నాము కావున భక్తులు గమనించి అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ప్రతి మాస శివరాత్రికి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామికి కళ్యాణోత్సవంలో భాగంగా ఈ నెల మాస శివరాత్రి ఆగస్టు 21ననిర్వహించబడునని ఆలయవ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి, కార్యనిర్వాహక అధికారి చిట్టెడి వెంకటరెడ్డి తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం స్ఫూర్తిదాయకం

*చిట్యాల రూరల్, ఆగస్టు 19, ప్రభాతవార్త :*



మొఘల్ పాలకుల అరాచకాలను ఎదిరించి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అని గౌడ సంఘం ప్రతినిధులు అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 365వ జయంతిని సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవానికి, దీరత్వానికి పాపన్నగౌడ్ ప్రతీక అన్నారు. తెలుగు గడ్డపై తిరుగుబాటు చేసి 33 కోటలను జయించి స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేసి గోల్కొండ కోటను పాలించిన గొప్ప బహుజన వీరుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగుతూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపకరణాలతో బోధన సులభతరం ఎమ్మెల్యే వేముల....!!

*ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు19*



మంగళవారం నాడు కేతేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీఎల్ఎం, ఎఫ్ఎల్ఎం మేళా కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం, అనంతరం వారు మాట్లాడుతూ ఉపకర ణాలతో బోధన సులబాంతర మవుతుంద ఉన్నారు, మండలంలోని అన్ని పాఠశాలల నుంచితరగతిగదిలో బోధించడానికి ఉపయోగపడే బోధనో పకరణాలను ప్రదర్శన చేయగా ఎమ్మెల్యే, తిలకించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్క్ చెర్మన్ గుత్తా మంజుల మాధవ్ రెడ్డి, మండల విద్యాధి కారి ఏ. రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాస్, ఉపాధ్యాయల సిబ్బంది, నాయకులు బొజ్జ సుందర్, మండల పార్టీ అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్, మట్టిసల్మాన్, భయ్యా ముత్తయ్య, పరుశరాములు, మహిళా నాయకురాలు ఆవుల నిర్మల, తదితరులు ో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం

## ఎమ్మెల్యే వేముల వీరేశం ...!!



**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 19** మంగళవారం నాడు నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నందు నియెజకవర్గ పరిధిలోని నకిరేకల్, కట్టంగూర్, నార్కెట్‌పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన విద్యశాఖ అధికారులు, ఉపాధ్యాయులతో కలిసిసమీక్ష సమావేశం నిర్వహించారు, పలు పాఠశాలల్లో కల్పించాల్సిన మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, పాస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, విద్యాధికారి మేకల బాలయ్య, ఉపాధ్యాయుల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.